# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*





పాఠకులందరికీ సంక్రాంతి, నూతన సంవత్సర శుభాకాంక్షలు

HAPPY SANKRANTHI & NEW YEAR GREETINGS TO ALL OUR READERS

[redacted]





JANUARY 1993


Address Correction Requested

# తెలుగు జ్యోతి

*****************************

సంపుటి:10 జనవరి 1993 సంచిక: 1

*****************************

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

తెలుగు కళా సమితి



**Board of Trustees**
**1992 & 1993**

*President*
Dr. Murty P. Bhavaraju
1061 Vail Road
Parsippany, NJ 07054
P: (201) 334-4586
F: (201) 334-9086

*Vice President*
Mrs. Nirmala Kocherlakota
(908) 805-0674

*Secretary*
Dr. K. V. Rao
47-07, Burling St
Flushing, NY 11355
(718) 886-4647

*Treasurer*
Mr. Satyam Srikonda
P: (201) 423-4444
F: (201) 423-4459

**Committees**

*Annual Events*
Dr. Sanyasiraju Kalidindi
(908) 985-0577

*Membership Services*
Mr. Mahesh Ammanamanchi
(718) 461-5113

*Special Programs*
Dr. K. Srinivasa Rao
(212) 792-6210

*Community Affairs*

*Youth Activities*
Mrs. Kalpana Chamarti
(201) 473-0798

**Editor, Telugu Jyothi**
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
P: (908) 463-0876
F: (908) 463-1221


సంక్రాంతి సంబరం

చిత్రకారుడు:

తురగా చలం
Bombay, India

## మామాట

తెలుగు కళా సమితి, తెలుగుజ్యోతి ప్రారంభించి 10 సంవత్సరాలు పూర్తయ్యాయి. ఈనాడు తెలుగుజ్యోతి 11 వ పుట్టినరోజు. ఎన్నో ఒడిదుడుకులకు నిలద్రొక్కుకుని మన సంఘకార్యక్రమాలు, మన మాసపత్రిక నిర్వహణ నిర్విఘ్నంగా కొనసాగుతున్నది ఇంతవరకూ ఎంతోమంది దాతల ఉదారతతో. ఈ సంవత్సరంనుండి మనం ఆంధ్రజ్యోతి సహకారంతో నిర్వహిస్తున్న కథలపోటీ బహుమతి మొత్తాలు, ఎన్నికవుతున్న కథల సంఖ్యకూడా ఎక్కువయింది. అయితే ఆంధ్రప్రదేశ్‌లోని రాజా లక్ష్మి ఫౌండేషన్‌వారు ముందుకువచ్చి కొంతవరకు విరాళాలిస్తున్నారు. మీ అందరి తరఫున వారికి కృతజ్ఞతలను తెలుపుతున్నాం. ఇంతకుముందుకూడా ఈ కథలపోటీకి ఎందరో దాతలు విరాళాలిచ్చారు. ఆ విరాళాలవల్లనే ఈ పోటీ విజయవంతంగా నిర్వహింపబడుతున్నది. మీరందరూ కూడా ముందుకువచ్చి విరాళాలనందజేస్తే ఈ పోటీల నిర్వహణకు అంతరాయం కలుగదు. ఈ కర్తవ్యనిర్వర్తనకు మీ సహాయం కోరుతున్నాము. ఈ పోటీలవల్ల ఆంధ్రప్రదేశ్‌లోని రచయితలను ప్రోత్సహించడమేగాక, మన తెలుగుజ్యోతిలో ప్రచురణనిమిత్తం కథలు లభిస్తున్నవి. ఈ మధ్య అమెరికాలోని తెలుగువారు పెక్కుమంది రచనలను పంపిస్తున్నారు. ముందుగా తెలుగుజ్యోతిని నెలసరిగా ప్రచురిద్దామనుకున్నప్పుడు దీనివల్ల లాభం లేదని కొందరు వద్దేవద్దన్నారు. కానీ ఎందరో సాహితీమిత్రుల ప్రోత్సాహంతో ఇంతకాలం కొనసాగగలిగినది. పాఠకులే తమ అభిప్రాయాలద్వారా, సలహాలద్వారా ఈ చిన్ని ప్రచురణవల్ల ఎంతవరకు మానసోల్లాసం కలిగించిందో నిర్ణయించాలి. మీకు వీలున్నప్పుడు మీ అభిప్రాయాలను ఉత్తరాలద్వారా తెలియజేస్తే సమంజసంగా తృప్తిగా ఉంటుంది.

ఒక్కొక్కసారి కొందరి రచయితల అభిప్రాయాలు కొంచెం ఘాటుగా ఉండవచ్చును. మీరు వ్యక్తపరచగల అభిప్రాయాలవల్ల ఒకరినొకరు అర్థంచేసుకోగలగడానికి అవకాశం లభిస్తుంది. ఇదే ప్రజాస్వామ్యవ్యవస్థలోగల అపురూపమైన వరం. కాలం మారిపోతున్నప్పుడు అభిప్రాయాలు కూడా మారుతాయి. ఒక దశాబ్దంలోనున్న ఆకర్షణ మరో దశాబ్దంలో ఎబ్బెట్టుగా కన్పించవచ్చును. అయితే రెండింటినీ బేరీజువేసుకుని మరో ఉచితమార్గం కనుక్కోవడానికి వ్యక్తపరచిన అభిప్రాయాలు పనికివస్తాయి.

మరోసారి పాఠకులకు శుభాకాంక్షలనందజేస్తూ,

ఇట్లు,

తమ నేస్తం,

కిడాంబి రఘునాథ్

## విషయ సూచిక


1. మామాట ........................................ 2
2. నీళ్ళగోల....ఏడిద ప్రసన్నలక్ష్మి ........................ 3
3. ఉత్తరాలు ........................................ 4
4. From the President ........................................ 5
5. ప్రాచీనకవితావైభవం...ముదిగొండ శివప్రసాద్ .................. 5
6. సువర్ణమంత్రపుష్పం...గేయం...ముదిగొండ శివప్రసాద్ .......... 7
7. పరిచయ పరిమళం....దూసి ధర్మారావు .................. 7
8. మకరసంక్రాంతి........................................ 9
9. 20 Questions of the Month....K.V. Rao ............ 11
10. సమస్య–సాహిత్యం చదువవలెనా?..జి.సుబ్బిరెడ్డి.........12,13
11. వనితాసంక్రాంతి..పద్యకవితి...శేషం సుప్రసన్నాచార్యులు.......13
12. Brown....An Observation.....VLB .................. 13
13. హైదరాబాదు లేఖ......ముదిగొండ శివప్రసాద్ ............ 15
14. అరాచకం....గేయం...ధనికొండ వెంకటేశ్వరి .................. 17
15. ప్రశ్న – జవాబు...గేయం...శ్రీనివాసరావు కలశపూడి ...... 17
16. ఏల నన్ను ఏలవు?...పాట...మంత్రవాది శ్రీరామమూర్తి ..... 17
17. ప్రేమక్రికెట్...కథ...రెడ్డిగారి శేషారెడ్డి..........19,20.21,22
18. Question of the Month.....K.V. Rao .............. 22
19. This is what---....Essay...Rajita Bhavaraju ......... 23
20. Matrimonials ........................................ 25
21. "C" Your Way to Long Life....V.Vemuri .......... 27
22. నాగదేవుడు...కథ...కె.సరోజ......................28,29,31
23. అమెరికాలో....వ్యాసం....శ్రీనివాస్..................30,31
24. ఇదిగో ఉత్తరం...కథ....తెన్నేటి సుధ ..........33,34,35,36
25. హెల్ప్ వాంటెడ్...గేయం.....వేణుగోపాల్ ఈశ్వర.........36
26. Application Form ........................................ 37
27. Answers to 20 Questions of the Month........... 39



EDITORIAL COMMITEE: Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mr. Rama K. Chalikonda, Dr. K.V. R. Chary, Mr. Venkaiah Dama, Dr. Ben Gupta, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K. V. Rao, Mr. Srinivasa Rao, Dr. P. Venugopala Rao, Mr. Mahesh Saladi, Mr. Laxminarayana Tangirala.

We acknowledge with thanks Mr. Thotakura Raghu, Editor and the Management of Andhra Jyothi weekly and Mr. K.V. Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines.........
TFAS & TJ Committees.




'నీళ్ళు...నీళ్ళు...నీళ్ళు'!

ఊరంతా నీళ్ళయుద్ధమే.

రెండు రోజులుగా నాగా పెట్టిన నీళ్ళకారు వచ్చింది. దాని ముందు మైలున్నర దూరం క్యూ.

బిందెలను, బాల్చీలను పట్టుకుని తమ వంతు నీళ్ళ కోసం ఎదురుచూస్తున్నారు. కొందరైతే క్యూలో నుంచోకుండా అన్యాయంగా పక్కదోవనుంచి నీళ్ళు పట్టేసుకుంటున్నారు. ఓర్పులేని కొందరు వాళ్ళని ఎదురిస్తున్నారు. దానితో – కుమ్ములాట, గుద్దులాట, తిట్ల వర్షం! మహాజోరుగా సాగుతోంది నీళ్ల పంపకం.

ఆ నీళ్ళ బందలో ఓ బామ్మ కాలుజారి పడబోయి – ఓపిక లేక నిస్సత్తువుగా కూలబడిపోయింది.

"ఇంకెంతమ్మా! ఇంకో పదిమంది దాటితే మీ వంతు వచ్చేస్తుంది. ఇంతసేపూ నుంచున్న దానికి ఫలితమేమిటి? ఎలాగో ఓపిక తెచ్చుకోండి" ధైర్యం చెప్పాడు – ఓ దయాశీలి.

"లేదు నాయనా! ఇక ఈ నీళ్ళ బాధ నే పడలేను. ఈ ప్రాణమేదో గుటుక్కున పోతేనే బావుండుననిపిస్తుంది." – ఆయాసంగా చెప్పారు బామ్మగారు.

"అయ్యో! అవేం మాటలండీ... మనమెన్ని బాధలుపడినా ఈ రోజు ఒక్కరోజే కదా! రేపటి నుంచి ఈ పడిగాపులు పడక్కర్లేదు. మున్సిపల్ చైర్మన్‌గారొచ్చి ఓవర్ హెడ్‌టాంక్‌ను ప్రారంభోత్సవం చేస్తారు, రేపే! ఎవరి వీధి కుళాయిల్లో వాళ్ళకే కావలసినన్ని నీళ్ళు"

ఆ మాటలతో ఊరట కల్గిన – బామ్మగారి కళ్ళల్లో తళుక్కున మెరుపు. ప్రాణంపోతే బావుండుననుకున్న ఆవిడకే, నిండు నూరేళ్ళు బ్రతకాలన్న ఆశ – క్షణంలో ఉవ్వెత్తున లేచింది.

ఆ దయాశీలి చేయి ఆసరాతో – మళ్లీ తన వంతుకోసం నిలబడ్డారు – బామ్మ. నీళ్లా దొరికేయి – బామ్మగారికి.

మర్నాడు ఉదయం...

అందరూ తమ వీధిలో కుళాయిలవద్ద బిందెలను పెట్టి అమృతం కోసం ఎదురుచూసే అమరవీరుల్లా ఆశగా ఎదురు చూస్తున్నారు. నీళ్ళు వస్తాయనుకున్న సమయం దాటి గంటలు గంటలు దొర్లిపోతున్నాయి. ఒక చుక్క కూడా నీరుపడడంలేదు. అందరి ముఖాల్లోనూ ఆందోళన.

దారిన పోయే ఒకతను తీసుకొచ్చిన వార్తతో – ఉన్నట్టుండి వీధిలో కలకలంతో గుంపులు గుంపులుగా జనం పోగయ్యారు.

ఎవరి నోట విన్నా అదే చర్చ!

చైర్మన్‌గారు ఓవర్‌హెడ్ టాంక్ ప్రారంభోత్సవం చేసిన వెంటనే టాంక్ అడుగు భాగం కూలిపోయిందట.

ఆ వార్త విన్న అందరి ముఖాలు వెలవెలపోయాయి.

మళ్ళీ... నీళ్ళ టాంకర్!

దానిముట్టూ – ఆ రభస మామూలే!









## ఉత్తరాలు

డాక్టరు రఘునాథ్‌గారికి,

దాదాపు పదేళ్ళుగా నార్త్ అమెరికాలోనే ఉంటూన్నా ఇన్నాళ్ళకి తెలుగుజ్యోతి తెప్పించుకోవడం జరుగుతోంది గత మూడునెలలుగా. కారణం అడ్రసు తెలియకపోవడం. ఈ పత్రిక గురించిన వివరాలు అన్ని స్టేట్స్‌లోనూ దొరక్కపోవడం.. ఎవరెవరినో అడిగి చివరికి మెంబర్‌షిప్ అప్లికేషన్ ఫారమ్ సంపాదించుకోగలిగాను. అప్పుడే ప్రతినెలా తెలుగుజ్యోతికోసం ఎదురుచూడడం అలవాటుగా మారుతోంది.

ఎడిటర్‌గారు తెలుగులో 'మామాట' వ్రాయడం బాగుంది. ప్రెసిడెంటుగారూ అలాగే వ్రాస్తే బావుండేది. మొట్టమొదటిసంచిక చేతికి రాగానే విప్పిన మరుక్షణం ఇంగ్లీషులో ప్రెసిడెంటుగారు వ్రాసిన లేఖ ... చాలా నిరాశగా అన్పించింది. ఇండియావార్తలు ఇంగ్లీషులో చదువుకోవాలంటే India Abroad or India News చదువుకోవచ్చును కదా అనుకున్నాము ఇంట్లో. ఇకముందైనా తెలుగులో వ్రాయకూడదూ దయచేసి?

ఇకపోతే 'శృంగార భర్తృహరి' ఉన్నట్లే తెలియదు ఇంతకాలం. చిన్నప్పుడు చదువుకొన్న 'భర్తృహరి సుభాషితాలు' తప్ప. అలాగే పొన్నలూరి పార్వతిగారి వ్యాసాలు చక్కగా ఉన్నాయి. ఎన్నో సంవత్సరాల తర్వాత స్వచ్ఛమైన తెలుగులో మన సారస్వతయుగకర్తల గురించి, ఆధునిక కవులగురించి చక్కగా వివరిస్తున్న వ్యాసాల పరంపర నిజంగా చాలా ఆనందాన్నచ్చేయి. ముందు ముందు ఆమె వ్రాసే వ్యాసాల గురించి ఎదురుచూస్తూ ఉంటాను. క్రితం నెల కన్యాశుల్కం నాటకం చదివి హాయిగా నవ్వుకున్నాము. వేసినందుకు అభినందనలు.

అన్నిటికన్నా ముఖ్యంగా 'శ్రీనివాస్' గారి వ్యాసాలు నచ్చేయి. డాబులు, డంబాలు ప్రక్కనపెట్టి ఇక్కడి కష్టసుఖాలు, ఆలోచించవలసినవిషయాల గురించి మాట్లాడడం చాలా రిలీఫ్‌గా తోస్తోంది. ముఖ్యంగా అవసరం కూడా అనిపిస్తుంది. అందరికీ నచ్చుతున్నాయో లేదో నాకు తెలియదు. కానీ తరచూ ఇలాంటి వ్యాసాలు వ్రాస్తారని ఎదురుచూస్తూ ఉంటాను.

— డా. ప్రభా ఆత్రేయ
Lexington, KY

డా॥ కిడాంబి రఘునాథ్‌గారికి

నమస్సులతో

మీరు అమెరికానుండి నిర్వహిస్తున్న 'తెలుగుజ్యోతి' నవంబరు సంచిక, రాజా–లక్ష్మి ఫౌండేషన్‌కు శ్రీ రమణయ్యరాజాగారు తొలిపరిచయం చేశారు.

మహాకవి గురజాడ సంస్మరణ సంచికను ఆసాంతం చదివాక మీరు చేసిన కృషిని ప్రశంసించకుండా ఉండలేకపోయాను.

ఇందుతో రెండుపేజీల 'పరిచయ పరిమళం' జతచేస్తున్నాను. ప్రచురించప్రార్థన.

ఈ మధ్య నేను రచన చేస్తున్న కొన్ని లిరక్స్, ఆలిండియారేడియో, దూరదర్శన్‌లలో ప్రముఖ సంగీతదర్శకులచేత స్వరపరచబడి, లలిత సంగీత కార్యక్రమాలతో ప్రసారం చేయబడుతున్నవి.

పాటల రచన హాబీగా అలవాటు చేసుకున్నాను.

నేను రచించిన కొన్నిపాటలు జతచేసి మీ పరిశీలనార్థం సమర్పిస్తున్నాను. మీ తెలుగుజ్యోతిలో ఈ గేయాలు వెలుగు చూస్తే ధన్యుడిని.

ఇవి నా సొంతరచనలు.

కృతజ్ఞతలతో...

—దూసి ధర్మారావు (ధరా)
Lecturer, Govt. Junior College
Sringavarapukota, AP

Dear Murthy Bhavaraju garu,

We wish to express thanks for your hospitality and help extended, which made our tour a memorable one. We are happy to say that we enjoyed every moment of our stay with you.

Our children join us in wishing you and your family a merry christmas and a happy new year - 1993.

*D. Sripad Rao*
*Speaker of AP Legislative Assembly*

---

### తెలుగు కళా సమితి రాబోవు కార్యక్రమములు:

ఫిబ్రవరి *7, 1993* — శీతాకాలసంధ్యారాగం
న్యూయార్క్‌లో — వివరాలకు
కరపత్రానికై ఎదురుచూడండి

మార్చి *6, 1993* — సంగీత మూర్తిత్రయదినోత్సవం
న్యూజెర్సీలో — వివరాలకు
ప్రభ *(908) 463–0876,* మూర్తి *(201) 334–4586*

మార్చి *27, 1993* — శ్రీముఖ ఉగాది సంరంభం
న్యూజెర్సీలో — వివరాలకు
సన్యాసిరాజు *(908) 985–0577,* నిర్మల *(908) 805–0674*

---

### TFAS Future Programs:

February 7, 1993 — Winter Festival
In New York — For info:
Look for flyer by mail

March 6, 1993 — Trimurthy Day
In New Jersey — For Info:
Prabha (908) 463-0876, Murthy (201) 334-4586

March 27, 1993 — Srimukha Ugadi
in New Jersey — For Info:
Sanyasiraju (908) 985-0577, Nirmala (908) 805-0674

---

**సంతాపం:**

గత మాసములలో శ్రీమతి కలిదిండి సుబ్బాయమ్మగారు (మన సాంస్కృతిక ట్రస్టీ కలిదిండి సన్యాసిరాజుగారి మాతృశ్రీ), శ్రీ దశిక రామారావుగారు (మన యావజ్జీవసభ్యులు శ్రీ దశిక రామకృష్ణ, శ్రీ దశిక రాధాకృష్ణమూర్తి గార్ల పితృలు) , శ్రీమతి కే.వి. సుబ్బాయమ్మగారు (మన యావజ్జీవసభ్యులు శ్రీ కొండిశెట్టి నరహరి గారి మాతృశ్రీ) పరమపదించారు. తె.క.స. వారి ఆత్మలకు శాంతి చేకూరాలని కోరుతూ, వారి కుటుంబసభ్యులకు సంతాపం తెలియజేస్తున్నది.

---



**FROM THE PRESIDENT.....** January 1, 1993

Dear Members/Guests:

Let me start this note expressing my appreciation to Sanyasiraju Kalidindi, Manohar Rao and Kidambi Raghunath for help in hosting the Annamacharya party during their three day visit. When everybody is busy nowadays with various activities, these gentlemen (and, of course, their families) helped me taking care of the artists, showing New York, shopping, and giving ride from and to the airport. The artists thought very high of our hospitality and had many good things to say about TFAS.

The Shiva Ganga and Annamayya dance dramas on December 19 presented by Annamacharya Trust of Hyderabad were attended by 100 people at the Hindu Temple at Bridgewater. The attendance was low, but to be expected considering the busy holiday season. Many of the people attended made very positive comments about the program. A few thought that the music and the dances were not classical enough. This program was arranged jointly with the Hindu Temple & Cultural Society (HTCC).

I want to briefly review the TFAS events during 1992. We started the year with the elections of the officers and the chairpersons among the Trustees. On February 9, our New York members arranged a "Get-together" with food and entertainment, which was well-attended (see Mar 1992 issue for details). We repeated our tradition of celebrating the Sangeeta Murthy Traya Dinotsavam in the honor of Sarvasri Thyagaraja, Syama Sastry, and Muthuswamy Dikshitar) on March 14 at the newly inaugurated Bridgewater temple, with a record participation of children and adults (see April 1992 issue for details). The highlight of the year was the celebration of Angeerasa Ugadi day and 100th issue of Telugu Jyothi on April 4 and recognition of Kidambi Raghunath, the Editor of Telugu Jyothi (see May 1992 issue for details).

We had a long break in programs until August 8 when we had mythological mono-action and poem recitation by Achanta Venkataratnam Naidu and folk songs by M. Narasimha Murthy. On October 25, we celebrated Deepavali program which was well attended as usual (see Nov. 1992 issue for details). The next and the last 1992 program was the dance dramas on Dec. 19. We usually have more like ten events in a year, but some special programs we planned this year did not materialize. I again would like to thank many members who helped us for a successful 1992, and we hope to receive the same co-operation in 1993. In particular, TFAS greatly appreciates those who prepared food at the Sangeeta Murthy day, Ugadi, and Deepavali programs which helped us to keep our admission and expenses low, and save a few dollars to meet other expenses including those of Telugu Jyothi publication.

Please note our future programs--a "get-together" in New York on Feb. 7, Sangeeta Murthy Traya Dinotsavam on March 6, and Ugadi on March 27, and we look forward to seeing you there.

Some of you may be interested in an idea discussed in a recent Trustee meeting. The idea is to encourage members and advertisers to sponsor a page in Telugu Jyothi by donating the related expenses. An example is the page "Hyderabad Lekha" donated by Elizabeth Lamb each month. She donated an amount equivalent to the full page ad ($300 for the year) and wanted a small ad at the bottom of the page instead of a full page ad. You may wish to do something similar if you have a business, or donate a page in honor of, in memory of, etc. Hope we will get some responses to this new idea of meeting Telugu Jyothi expenses.

Lastly, I want to thank Prabha Atreya, who became a TFAS member recently from Lexington KY for her letter appreciating our efforts and Telugu Jyothi. She also pointed out that this "From the President" note disappointed her because it is not in Telugu. I understand her feelings, and want to mention to her that I thought about it and discussed the issue with others earlier. The purpose of my note is not to make a literary contribution, but simply to communicate TFAS related business and community and youth related issues. As you know, some of our members and advertisers are non-Telugus, and most of the children (and some adults who were brought up in the Northern India) cannot read Telugu, so I write in English to communicate with them also. Since I have been getting good response from members to what I write, I have continued the column in the same format. We will have enough Telugu articles and poems in Telugu Jyothi for people to enjoy the literature part, and I hope they won't mind a little English interruption in the magazine!

Murty P. Bhavaraju
President-TFAS

ప్రాచీనకవితా వైభవం గాథాసప్తశతి

## సత్పురుషులు

"ఫలభారంతో నతమస్తకమై
పండ్లులేకున్నా పెరిగే
చెట్టుకొమ్మలా వుంటుంది
సాధుజనుల మనస్సు"

గాథాసప్తశతి: 3-82 ప్రాకృతకవి: కువలయుడు
తెలుగు అనువాదం: ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్

చెట్టుకొమ్మకు పండ్లు పెరిగేకొద్దీ వంగుతుంది. సత్పురుషుడుకూడా అలాగే గొప్పవాడవుతున్నకొద్దీ నమ్రతనే ఆశ్రయిస్తాడు. పండ్లులేకున్నా చెట్టుకొమ్మ పెరుగుతూనేవుంటుంది. అలాగే సత్పురుషులు ఫలితాలు రాకపోయినా తన పెరుగుదలను ఆపుకోరు.

**Independent Travel Services**

**Prabha Maruvada**

1111 Independence Court
West Lawn, PA 19609
(215) 670-2668
Fax No: (215) 670-9115

**BURGDORFF**
**REALTORS**

**TRIVENI GURIKAR, CRS, GRI**
SALES ASSOCIATE
NJAR MILLION DOLLAR SALES CLUB 1990
EVENINGS: (201) 335-0118

176 ROUTE 46 ■ DENVILLE, NJ 07834
(201) 625-9300 Fax: (201) 625-8255

# Rajeshwer Rao Kokkirala D.D.S.,

## Cosmetic & General Dentistry

1418 Wythe Place
Bronx, NY 10452

(Near Grand Conc. & 171th Street)

**Tel:** **(212) 681-8901**
**Tel: Eve:** **(914) 268-4920**

## రచనకు మీ చందా పంపించారా?




**వివరాలకు:**
మురళి చందూరి
191 Fairfield Dr.
Claremont, CA 91711
(714) 625-5810

విడిప్రతి: 5 డాలర్లు సం చందా: 50 డాలర్లు

More people count on
Metropolitan in more ways,

Life* - Health*- Disability* - IRA's
Home - Auto - Umbrella - Annuities
Retirement & Tax deferred Investments
Mortgage protection - Education
Survivorship (Estate tax saver)
*** Group plans also available**

For professional and dependable services
call today

## Chetan Wattamwar

Off: (516) 775-8444 ext 33
(718) 347-0110 ext 33
Beeper: (718) 670-9273

GET MET. IT PAYS.

**Metropolitan Life**

Metropolitan Life Insurance Co. New York, NY
Metropolitan property & Casuality Co., Warwick, RI.

## సువర్ణ మంత్రపుష్పం!

ఈదేశం నాదనటం ఎప్పటిదో పాతమాట
ఈదేశం నేననటం నవకవితాసూక్తం

నాలోపలి సిరాధమనులల్లో పారే రక్తం
గంగాసింధూయమునలు కావేరీకృష్ణమ్మలు
హిమమకుటం ఉష్ణీశం, కాశ్మీరం నా కుంకుమ
వింధ్యావళి నాహృదయం, సింధువు నా ఉదయం.

వాఘీరాతీరంలో మ్రోగిన త్రిశరణధ్వని
స్వచ్ఛ మహీవీర సత్వవిచ్ఛవీ సువంశధార
శబరిమలై అయ్యప్పల శరణచరణ సంగీతం
కలకత్తా కాళి కాలగజ్జెల పర్జన్యగర్జ.
బృందావన బృదమంద సుందర వంశీస్రవంతి
అమృతసరోవరమున విన్పడిన సువర్ణస్వరాళి
ప్రజ్ఞా యజ్ఞారుణసంధ్యలలో ఉదయదయానందగీతి
నా యెదలో సుప్త సప్తనాదాలివి వేదాలివి.

ఈ వెలుగులు నావనటం ఎప్పటిదో పాతమాట
ఈ వెలుగులు నేననటం నవయుగ సంకేతం
దీపంలో శలభమట్లు దూకు సాహసంకన్నా
దీపంగా తానెమారి దీపించుట మిన్నకదా!

నా రక్తపు తైలంలో నా యెముకల వత్తులతో
నిలువున నే మండివెలిగి ఇలకిస్తా సందేశం

భిన్నత్వంలో ఏకత వైవిధ్యాన సమైక్యత
వైరుధ్యంలోన సమత చీకటిలో చంద్రరేఖ
పూసలలోపలి దారం పూలసజ్జ సౌగంధం
శబ్దం లోపలిభావం రాగంలోపల నాదం

అంగములివి దేహములో అమరినవెన్నైనా
ఆత్మ ఒక్కటే జీవికికంతరంగసూత్రం
వేషం భాషాప్రాంతం మఠం మతం వేరైనా
ఒకే దేశమొకే ఆత్మ ఒకే ఒక్కజెండా

వేయిస్తంభముల గుడిలో వేంచేసిన స్వయంభువుకు
కాశ్మీరపుకస్తూరీ కేరళచందనము వచ్చె
గంగాసంగమమందున గీతికలిపి తిరుక్కురళ్
కావేరీ సైకతమున గానం తులసీదాసుది
సహ్యాద్రికి పైన వృషభసంకేతం బసవనిది
నాగభూమిలో వివేకనాదం శ్రీనరేంద్రునిది

దేవతలను మనిషికొల్చు తత్త్వమ్మది పాతమాట
మనిషికొరకు యెదమలచిన మందిరమిది కొత్తబాట
ఈ సహస్రశీర్ష దేవుడితడే మనభారతీయ
దజ్ఞుడు ప్రాజ్ఞుడు మహర్షి ధనవంతుడు నిర్ధనుడు
ఇతడే సాకారముగా ఇలపై నడిచేదైవం
ఇది సువర్ణమంత్రపుష్ప మాతని దివ్యార్చనకై
ఈ భారతమందిరమున ఇదిగో కళ్యాణవీణ
ఈ నవసుమ సమారాధనమునకు జయఘంట కలిపి
ఈదేశం నాదనటం ఎప్పటిదో పాతమాట!
ఈదేశం నేననటం నవకవితాసూక్తం!!

— డాక్టర్ ముదిగొండ శివప్రసాద్

*Hyderabad, AP*

(ఆకాశవాణి న్యూఢిల్లీకేంద్రం 1990 రిపబ్లిక్ దినోత్సవసందర్భంగా నిర్వహించిన జాతీయకవిసమ్మేళనంలో విన్పించిన తెలుగుకవిత. దీని అనువాదాలు దేశంలోని అన్ని ఆకాశవాణి కేంద్రాలూ ప్రసారం చేశాయి.)

## పరిచయ పరిమళం

మహాకవి గురజాడ ముఖచిత్రంతో వెలువడిన నవంబరు 'తెలుగుజ్యోతి' ప్రత్యేకసంచిక అమెరికా ఆంధ్రుల సాహిత్యాభిలాషకు చక్కని ప్రతీక. 'ఏదేశమేగినా ఎందుకాలిడినా...' రాయప్రోలువారి ప్రేరణకు విజయపతాక.

పక్షాలు దులుపుకుంటూ, వియత్తలం దాటి ఎగిరివెళుతున్న స్వేచ్ఛావిహంగం స్ఫురించింది 'తెలుగుజ్యోతి' చదువుతున్నప్పుడు.

" పాశ్చాత్యలోకం వివిధకార్యకలాపాలతో ఊపిరాడని పగలు. ప్రాచ్యలోకం నిశ్చలమైనరాత్రి. మానవవికాసానికి రెండు కవిత్వవిధానాలు అవసరాలే " అంటారు కృష్ణశాస్త్రి. ఈ మాటలు నిజంచేస్తూ, ప్రాక్పశ్చిమాల వారధిగా, సాంస్కృతిక సారధిగా 'తెలుగు జ్యోతి'.

ఇంక తెలుగుభాషకీ సొంత ఇంట్లో మంచి సాహిత్యపత్రిక అరుదైపోతే, ఈ లోటును వేలమైళ్ళ దూరంనుంచి తెలుగుజ్యోతి తీర్చింది.

తెలుగు కళా సమితివారి 'దీపావళి–రసావళి' రసజ్ఞులను నోరురించే సరసావళి. తమ విశిష్టతను ప్రదర్శించడానికి సంస్కారహృదయాలు చేసే నాట్యరవళి.

పొన్నలూరి పార్వతిగారు సాహిత్యం లోతులను ఒత్తిగిలించి చూచి అభ్యుదయయుగకర్తగా గురజాడను చిత్రించినవైనం అద్భుతమైనది.

ఆచార్య వేమూరి వేంకటరామనాథంగారి దీపావళి చదివినప్పుడు, వసంతానికీ, రసాలానికీ దూరంగా ఉన్నా తెలుగుకోయిల ఎంత చక్కగా పాడగలదో ఋజువైంది.

"ప్రపంచ సాహిత్యంలోని మహాకావ్యాలలో ఒకటిగా కన్యాశుల్కాన్ని పరిగణించినవారు కొందరున్నారు. ఆధునిక సాహిత్యప్రపంచంలో తెలుగుదేశపు సరిహద్దులకవతల, అంతర్జాతీయ కవి సమ్మేళనంలో తెలుగువారి తరపున ప్రతినిధిగా నిలువోగలిగినవారు గురజాడ అప్పారావు ఒక్కరే " అంటారు శ్రీశ్రీ.

పి. వేణుగోపాలరావుగారు కుదించి చేసిన Gurajada's 'Kanyasulkam' ఓ వినూత్నప్రయోగం. 'కన్యాశుల్కం'లోని బృహత్తర ప్రణాళికను, సంక్షిప్తంగా చేసి గురజాడవారి హృదయాన్ని శ్రీ వేణుగోపాలరావుగారు ఆవిష్కరించినతీరు హృద్యంగా ఉంది.

'కన్యాశుల్కం' సీరియల్‌గా చిత్రీకరించడానికి శ్రీ జె.వి. సోమయాజులుగారు దూరదర్శన్‌వారి అనుమతి అడిగారట. 'ఆ నాటకంలో చర్చించబడిన సమస్య ప్రస్తుతసమాజంలో లేదు అందువలన ప్రసారయోగ్యం కాదు' అన్నారట. వారికి శ్రీ కిడాంబి రఘునాథ్‌గారి మాటల్లో "శ్రీ గురజాడ తీసుకున్న నాటకాంశం కొద్దితేడాలతో వివాహవ్యవస్థ ఉన్నన్నాళ్ళూ ప్రపంచవ్యాప్తంగా కలకాలం ఉండేదే" అనే వాక్యాన్ని సమాధానంగా పంపిద్దామనిపించింది.

ఈ పత్రికలో 'అమెరికాలో అగ్నిహోత్రావధాన్లు', 'గిరీశం ఇన్ వైట్‌హౌస్' రచనలు నవ్వు పుట్టించేవిగా ఉన్నాయి.

'తోడురా ప్రభూ!', 'అర్హత', 'అమ్మాయి పెళ్ళికి అప్పు' గేయాలు అమెరికాంధ్రుల రచనాభిలాషకు మచ్చుతునకలు.

తెలుగువారి కన్నవారింటి కానుకగా 'పాపా మన్నిస్తావా' ప్రచురణ సంతోషం కలిగిస్తుంది. కెనడాసభలను 'తెలుగుప్రాణి' సమీక్షరించినతీరు నిష్పాక్షికంగా సాగింది.

కొంతమంది తొలిపరిచయం పరిమళం. పరవశంకూడా. ఏదోలా సాగిపోతున్న జీవితంలోకి ఓ ప్రశంసలాగా వంగి, స్నేహహస్తం అందించి, పిలిచి మనసంతా తెరిచి ఆప్యాయంగా కొన్ని పుస్తకాలు బహూకరిస్తే అందులో 'తెలుగు జ్యోతి' ఒకటి.

ఆ పరిమళం స్నేహశీలి రమణయ్యరాజా వారిది. ఆ పరవశం నాది. ఇంత చక్కటి సాహిత్యపత్రిక నిర్వహిస్తున్న అమెరికా 'తెలుగు కళా సమితి' వారికీ, రూపశిల్పి కిడాంబి రఘునాథ్‌గారికీ, పత్రికను అభిమానంతో పరిచయంచేసిన రమణయ్యరాజా వారికీ కృతజ్ఞతలతో....

— దూసి ధర్మారావు

Sringavarapukota, AP

# *The Fastest Way For Your Savings To Grow...*

# STATE BANK OF INDIA

## Earn highest interest

We pay the highest interest rates allowed by law on money deposited in India. No bank can pay higher rates on Foreign Currency Non-Resident (FCNR) or Non-Resident External (NRE Rupee) accounts.

## Multi-Currency option

FCNR deposits are available in a choice of 4 currencies - US Dollars, British Pounds, Deutsche Marks and Japanese Yen.

## Foreign Currency (Ordinary Non-Repatriable) Deposit Scheme

5-year dollar denominated FCNR deposits repayable in non-repatriable rupees are available with attractive features such as high interest rate and the facility of gifting.

## Fast, efficient service

You are a valued customer at SBI, not an account number on a computer screen. Our employees give you fast, efficient service with up-to-date account information. Deposit your money in India and get personal banking service with all the benefits of modern banking technology. Our computerized services are spreading in India to continually improve our services for you.

## It's easy to bank with SBI

Open and operate your accounts by mail. Or call us toll free to get current interest and exchange rates, account application forms or for information about your personal banking needs.

## Branches where you need them

When you bank with India, it is not good enough to have branches only in Calcutta, Bombay, Delhi and Madras. Your choice is not restricted to these 4 centers. You can choose from a wide choice of branches where you can open accounts.

## You can benefit by banking with SBI

* No income, wealth or gift tax in India
* Low minimum balances; Low service charges for various services
* FCNR and NRE deposits are fully repatriable in dollars

CALL TOLL-FREE 1-800-227-4309
(for deposit schemes)

**STATE BANK OF INDIA** where your money grows fast

**NEW YORK:** 460 PARK AVE. (57th St.) New York, NY 10022
1-800-227-4309/1-212-735-9600
42-08 Main Street, Flushing, NY 11355 - 1-718-445-3900
**CHICAGO:** 19 South LaSalle Street, Suite 200, Chicago, IL 60603 • 1-800-621-1299/1-312-621-1200
**WASHINGTON:** 2001 Pennsylvania Avenue, Suite 625, Washington DC 20006 • 1-202-223-5579
**(CALIFORNIA SUBSIDIARY)**
**LOS ANGELES:** 707 Wilshire Blvd., 19th Floor, Suite 1995, Los Angeles, CA 90017 • 1-213-623-7250
**ARTESIA:** 17127 Pioneer Boulevard, Suite A, Artesia, CA 90701 • 1-213-865-5009

# మకర సంక్రాంతి

మకర సంక్రాంతిని సంక్రాంతి పండుగ అంటారు. ఆ సమయానికి మనకు పంటలు పండి. ఇంటికివచ్చి కల కల లాడుతుంది గనుక-దీనిని పెద్దపండుగ అంటారు. శ్రీనాధుడు దీనిని పెను పండువు అన్నాడు. శ్రమైక జీవులైన మన పూర్వులు తాము పండించుకొన్న పంటలను విజయోత్సాహంతో పొంగించి. వండుకొని. పంచభూతాలను తనియించి. తామును తనిసి. చలిమంటల వెలుగులో గొబ్బిళ్ళు.గొండ్లి ఆడి మైమరచిన పండుగ ఇది.

ఈ పండుగ మార్గశిర పుష్య మాసాలలో. సూర్యుడు మకర రాశిలో ప్రవేశించినప్పుడు వస్తుంది. మకర రాశి ప్రవేశంతో ఉత్తరాయణం ప్రారంభమవుతుంది. ఇది మూడునాళ్ల పండుగ. మొదటి దినం భోగి పండుగ. రెండవనాడు సంక్రాంతి. మూడవనాడు కనుము. ఇవి మూడూ మన ప్రాచీనాచారాల ప్రతీకలే. మకర సంక్రాంతి వెనుకటి నెలంతా ధనుర్మాసం. దీనికి పండుగ నెల అని పేరు. ధనుర్మాసం ముప్పదినాళ్ళూ భక్తులు తెల్లవారుజాముననే లేచి స్నానాదులు నిర్వర్తించి. దైవారాధన ముగించి. వైష్ణవులైతే ఆండాళు రచించిన తిరుప్పావై పాశురాలు దినానికొకటిగా పాడి అర్పించి భజనలతో గ్రామప్రదక్షిణం చేస్తారు. స్త్రీలు ఇంటి ముంగిళ్లను ముగ్గులతో అలంకరించి పేడ ముద్దలతో గొబ్బెమ్మలు పెట్టి వాటిలో గుమ్మడిపూలు చెక్కుతారు.

భోగి పండుగనాడు ఇండ్ల ముంగిట్లో మంటలు వేసి పాత వస్తువులను కాల్చివేస్తారు. వీటికి భోగిమంటలని పేరు. దీనిని ఉత్తర భారతంలోలోది అంటారు. మధ్యాహ్నం పులగం- పొంగలి వండి భుజిస్తారు. స్త్రీలు సాయంకాలం పిల్లలకు పండ్లుపోసి పేరంటం చేస్తారు.

రెండవ నాడు సంక్రాంతి. ఈనాడు పితరులకు తర్పణ శ్రాద్ధాదులు జరిపితే. పుణ్యలోకాలు వస్తాయనీ. ఈనాడు నాస్తి అనే శబ్దం ఉండరాదని. దానాలు చేయాలని ధర్మశాస్త్ర గ్రంథాలు చెబుతున్నవి. ఈనాడు సజ్జలు నూవులు పండే ప్రాంతాలలో నూవులు అద్దిన సజ్జరొట్టెలు చేసి ఆరగిస్తారు. ఉత్తరభారతంలో కంబళ్ళు దానం చేస్తారు. సాయంకాలం చిన్నవారు పెద్దవారికి నమస్కారాలు చేస్తారు. కనుక దీనిని మొక్కుల పండుగ అంటారు.

మూడవనాటి పండుగను కనుము అంటారు. ఇది పూర్తిగా కృషికుల పండుగ. వారు తమ కృషికి బాసటగా నిలిచిన పశువులను కడిగి అలంకరించి. కొమ్ములకు రంగులు పూసి. సింగారిస్తారు. పసుల కొట్టంలో పొంగలి వండి అది ఉడుకుతున్నప్పుడు "పొలి పొంగలి. పసుల పొంగలి" అనికేకలు వేస్తూ దేవతలకు నైవేద్యం పెట్టి. పొలాలకు వెళ్ళి ఆ పొంగలిని పసుపు కుంకుమలతో కలిపి వెదజల్లుతారు. దీన్ని "పొలి చల్లడం" అంటారు. ఇది పూర్వపు రక్తసిక్తాన్న బలికి గుర్తు. తర్వాత దిష్టితీసి గుమ్మడి కాయలు పగుల గొడతారు. ఇది పశుబలికి ప్రత్యామ్నాయం. సాయంకాలం పశువులను పూలదండలు. నగలు. గజ్జెల పట్టెడలతో అలంకరించి ఊరేగిస్తారు. ఊళ్ళ పొలిమేరలలో ఎడ్ల పోటీలు.పొట్టేళ్ళ పోటీలు కోడి పందేలు జరుగుతాయి. గంగిరెద్దులవారి సంబరం చెప్పనక్కరలేదు.

స్త్రీలు భోగినాటి నుండి గొబ్బి గౌరీ వ్రతమనే వ్రతం జరుపుతారు. భోగి నాటి సాయంకాలం మంటపాన్ని నిర్మించి కూరగాయలతో పండ్లతో అలంకరించి బంకమట్టితో గౌరీ విగ్రహం చేసి. పూజానంతరం పాటలుపాడి గొబ్బిళ్ళు తట్టి పేరంటం చేస్తారు. రాత్రి దేవిని నిద్ర పుచ్చి మరల ఉదయం మేల్కొలుపుతారు. నాల్గవదినం ఉద్వాసన చేస్తారు. మంటపాన్ని అలంకరించిన కూరగాయలతో కూరవండుతారు. దీనిని గొబ్బి కూర అంటారు. నాల్గవనాటి సాయంకాలం గొబ్బిగౌరిని చెరువులోగాని. నదిలోగాని వదిలేస్తారు. కొందరు స్త్రీలు పుట్టింటి క్షేమం కోరి కాకి పిడచలు పెట్టడం అనే వ్రతం చేస్తారు. కొన్ని ప్రాంతాలలో భోగినుంచి పదినాళ్ళు బొమ్మలకొలువు పెడతారు. దీనిని సంక్రాంతి కొలువు అంటారు.

ధనుర్మాసంలో పొంగలి వండడం వైద్యశాస్త్రం ప్రకారం ఆచారమయింది. చలికాలంలో రాత్రులు పెద్దవి; పగళ్ళు చిన్నవి; నిద్రలేవగనే ఆకలి అవుతుంది గనుక ముద్గాన్నం తినమన్నారు, వైద్యులు. ఈ ఆచారం దేవాలయాలలో ప్రాకింది. ●


**Sari Emporium**
**&**
**Sona Jewellers**

A Unique Sari, Fabric, Gold &
Gold Ornament Store

16 Marconi Avenue
1341 Corner of Oak Tree Road
Iselin, NJ 08830
(908) 283-4768

Exit 131 off Garden State Parkway - Left at light - First left - Right at the light - Two blocks and make a left and find the store in the shopping center.




**• 22 kt. GOLD SETS**

EXCLUSIVELY DESIGNED
With.

- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

**24 kt. GOLD BANGLES,**
**•CHAINS, COINS etc.**
**• PEARLS • CORAL**
**• JADE • GARNET**
**• CRYSTALS etc.**

**• FASHION JEWELRY SETS**
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

## CORAL & JADE NOVELTY INC.

80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154

---

# Viswam Financial Services

*Thoga Viswam*

826 Inman Avenue
Edison, NJ 08820

(908) 396-4860
(908) 530-9312

25 Mechanic Street
Red Bank, NJ 07701

*Our Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer ) quality **Professional, Financial, Investment and Insurance** Services.

We are associated with the **Northwestern Mutual Life** and a large number of other *Quality* Insurance Carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

*Life Insurance
*Insured Savings Plan
*Disability Income Plan
*Children's Education Plan
*Health Insurance Plan
*Visitors' Medical Insurance

**INVESTMENT PRODUCTS**

*Money Market Funds
*Stocks & Bonds
*Mutual Funds
*Zero Coupon Bonds
*C.Ds

**RETIREMENT PLANS**

*IRA and Keogh Plans
*Pension Plan
*Profit Sharing Plan
*401(k) Plan
**Annuities**
*Funding Options*
- Securities and CDs

- **You can call us with complete confidence that you are getting the best.**
- **Our mission is to enhance the overall financial well-being of our clients.**

K.V.Rao

## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

In this forum, Telugu Jyothi publishes 20 interesting questions on one subject and provides answers elsewhere in this issue.
This month's subject is about **"CALENDARS"**.

Since the dawn of time, people have been trying to find a calendar that is most accurate. The word calendar, in Latin, means the division of the year into months, weeks and days. The first calendars were devised by dividing the year based on the movement of the moon; later, it was devised on themovement of the sun. The Chinese, Greeks, and Jews followed the moon; the Hindus based their calendar on lunar months and solar seasons. And here are the 20 Questions :

1. Who devised the first calendar ?
2. Which calendar of yester years, was the most sophisticated?
3. How does the Chinese calendar run and what are the names of the years ?
4. How does the Jewish calendar run
5. How does Islamic calendar run ?
6. How does the Hindu calendar run ?
7. What are the names of the months of the Hindu calendar ?
8. What is meant by A.D and B.C. in relation to a calendar ?
9. What was missing in the earliest Roman calendars ?
10. When did the Roman Republic calendar come into existence ?
11. Who gave the 24 hour a day and 7 days a week system ?
12. The year 46 B.C. is called the 'year of confusion'. Why ?
13. What did Julius Caesar do to get rid of the confusion ?
14. Who abolished the lunar system of Roman calendar and why ?
15. What is 'biisextile year' ?
16. When was the new Roman calendar of Caesar adopted ?
17. When were the months of July and August so named ?
18. When did the Gregorian calendar start ?
19. When did Britain and other countries accept the Gregorian calendar ?
20. What is the actual length of a calendar year and what is Bhamidipati's rule ?

Answers on page no........... 37

INVESTMENT SERVICES

DISCOUNT COMMISSIONS ON STOCKS AND BONDS



VAIKUNTA MURTY GULIVINDALA
VICE PRESIDENT
WESTMINSTER SECURITIES CORPORATION
MEMBER
NEW YORK STOCK EXCHANGE, INC. & SIPC
19 Rector Street 11th floor
New York, NY 10006
1(800) 553-6428
1(212) 480-2503
Fax: (212) 480-2549

SERVICES INCLUDE:

* Stocks and Bonds
* Bonds for Children
* Mutual Funds
* Treasuries and Tax Exempt Bonds
* IRA and Pension Plans
* Portfolio Management

* Accounts insured up to 10 million dollars.
* Commissions less than Schwab and Fidelity.
* The growth of your money is our primary interest.

* Clearing agent: Pershing/DLJ Securities

# సమస్య – సాహిత్యం చదువవలెనా?

– జి. సుబ్బిరెడ్డి
Bobbili, AP

ఈ ప్రశ్నకు సూటిసమాధానం ఒక ప్రతిప్రశ్న (ఎదురుప్రశ్న) ద్వారా అతితేలికగా రాబట్టవచ్చు. ప్రతిదినం అన్నం తినవలెనా? స్నానం చేయవలెనా? అనే ప్రశ్నలు ఎంత నిస్సారవంతమైనవో, మన చర్చనీయాంశముకూడా అంత నిస్సారవంతమైనదని నా నిశ్చితోద్దేశము.

అన్నం ఈ భౌతికశరీరానికి శక్తినిస్తే, స్నానం దానిని శుభ్రపరచును. అట్లే సాహిత్యాభ్యాసన మనస్సుకు శక్తినిచ్చి, శుభ్రతనుకూడా కలుగజేయును. అదెట్లో ఈ క్రిందివిధంగా విపులీకరించవచ్చు.

ద్విరుక్తదోషమైనా, ప్రస్తుత సమస్యాపరిష్కారానికి సాహిత్యనిర్వచన వాంఛనీయం. దేశకాల భేదములననుసరించి ఈ ప్రపంచములో అనేక భాషలుద్భవించి పెంపొందినవి. ఒకభాష వ్యక్తీకరణకు ఒకకవి వినియోగించు అక్షరసముదాయ పరికరమే భాష అని లోకవిదితం. అట్టి భాషద్వారా కవి తన మనఃప్రేరితభావములను ఏదో ఒకరూపములో – పద్యంగానో, గద్యంగానో, నాటకంగానో ప్రజాబాహుళ్యానికి అందజేయును. అయితే ఏ భాషలోనైనాసరే, కవి వ్రాతరూపములన్నియు సాహిత్యమగునాయని ప్రప్రథమంగా ఆలోచించాలి. ఈ అవలోకనతోనే సాహిత్యనిర్వచన ముడిపడియున్నది. కవియొక్క ఏ భావప్రకటనలు నిత్యములై కాలాతీతములై కలకాలము ప్రజాదరణ ప్రాప్తిపొందునో అట్టి కాలాతీత ప్రజాదరణ వ్రాతలే సాహిత్యముగా ప్రకాశించును. మిగిలిన వ్రాతలు కాలప్రవాహంలో మునిగి స్మృతిపథంనుండి మాయమైపోవును. అనగా కవుల వ్రాతరూపములన్నింటిని రెండువిధాల విభజించవచ్చు. (1) అత్యున్నతభావయుక్తములై దేశమతభేదాలకతీతమై సర్వాంగీకారమై కలకాలం మన్ననలపొందు వ్రాతలు సాహిత్యములుగాను, (2) కాలప్రవాహంలో కొట్టుకొనిపోయి హీనస్థితితో చివరకు చ్యుతక్షరదశను పొందినవ్రాతలలను అసాహిత్యములుగాను లేక సాహిత్యవర్జితములుగా పరిగణించాలి.

సాహిత్యం నిత్యోన్నతభావసంపుటియని ఈ క్రింది ఉదాహరణలు దోహదకారులు కాగలవు. ఉన్నతభావవ్యక్తీకరణకు భాషాగంభీరత అనవసరంకూడా.

గురజాడమహాకవిగ వర్థిల్లాడు. అతనిని తలచినంతమాత్రాన మనకు వెంటనే అతను మానవలోకానికిచ్చిన గొప్పపిలుపు "దేశమంటే మట్టికాదోయ్ " అను భావగర్భితమైనసూక్తి (సూటివాక్యము) స్మరణకు వచ్చును. ఇంత గొప్పభావమును ఎంత సులభశైలిలో చెప్పాడు! ఈ భావమును ఈ ప్రపంచములో ఏ దేశమైనా, ఎప్పుడైనా ప్రజాబాహుళ్యమంతయు అంగీకరించవలసిందేగదా (నరమాంసాహారి తప్పి తప్ప!) కాన మననిర్వచనం ప్రకారం ఇట్టి భావప్రకటనగ్రంథములు సాహిత్యకోవలో చేరును.

ఆకాలంలో విజయనగరమహారాజుల ఆధ్వర్యంలో జీవిస్తూ, ఇట్టి భావగర్భితమైనవ్రాతలు వ్రాసిన గురజాడకవి నిజంగా పూజనీయుడే.

అట్లే వేమన కవిత్వంలోకూడా అతితేలికైనభాషలో భావగర్భితములైన మణులు ఎన్నోగలవు. "చిత్తశుద్ధి గలిగిన శివపూజలేలరా? కంచుమ్రోగునట్లు కనకంబుమ్రోగునా? మున్నగు భావములు ఏ వాఙ్మయములోనైన శాశ్వత స్థానార్హత పొందును. కనుకనే వాటి పద్యములు భాషేతరములలోనికి కూడా తర్జుమా చేయబడినవి.

ఇక అసాహిత్యములు లేక సాహిత్యవర్జితములు ఏవి? ఒక కవి తన భాషాగాంభీర్యాన్నీ వాక్చాతుర్యాన్నంతటిని ధారపోసి తనకాలపు తన చక్రవర్తియొక్క దిగ్విజయయాత్రలను ఆ చక్రవర్తి ప్రీత్యర్థము ఒక వర్ణన చేసినాడనుకోండి. అట్టి వ్రాతలు అన్నియు అశాశ్వతములు. అవి ఆ చక్రవర్తితోనే మాయమగును. ఆ చక్రవర్తి సంతానంకూడా దానిని గర్హించవచ్చు. ఆ కవికి కూడా వాని వ్రాతగతే పట్టి పూరూపేరూ లేకుండా మృగ్యమైపోవును.

భావోన్నతములై, శాశ్వతకీర్తితో సర్వప్రజామన్ననలందుకొని సాహిత్యశ్రేణిలో చేరు కవిత్వం ప్రతిభాషలోను ప్రతిష్ఠమైయుండుట సహజం.

ఉదాహరణకు సంస్కృతభాషలోని వాల్మీకిరామాయణము, వేదవ్యాసుని మహాభారతము, వాని చక్కనైన తర్జుమాలు, ఇంగ్లీషుభాషలోని షేక్స్పియర్ నాటకాలు మనము నిర్వచించిన సాహిత్యంలోని భాగములే కాగలవు. భగవద్గీతకూడా దాని ప్రజాదరణనుబట్టి సాహిత్యములో చేరును. దానివ్యాప్తికి అది ఒక మతగ్రంథముగా కాక, దానిలోని మతాతీతమైన ఉన్నతభావాలే కారణభూతాలు. అందుచేతనే పాశ్చాత్యదేశాలలో నెలకొల్పబడిన వేదాంతసంఘాలు భగవద్గీత పారాయణంద్వారా, తద్భావప్రకటనలద్వారా పాశ్చాత్యులను అత్యధికంగా ఆకర్షించకల్గుచున్నవి. భగవద్గీతలోని శ్లోకాలు చాలావరకు మతాతీతములు, దేశాతీతములని ఉదాహరణపూర్వకంగా ఈ క్రింద ఉదహరింపబడినవి:

1. దుఃఖేష్వనుద్విగ్నమనాః సుఖేషు విగతస్పృహః
   వీతరాగభయక్రోధః స్థితధీర్మునిరుచ్యతే. II - 56

ఇది స్థితప్రజ్ఞుని గుణములుతెల్పు శ్లోకము. ఇతడు మంచిచెడ్డ పరిస్థితులన్నింటిలో ఒకేవిధంగా అచలుడైన ధీశాలి. ఇది ఏకాలానికి, ఏదేశానికి చెందిన శ్లోకము. సర్వులకు సమ్మతమేగదా!

2. విద్యావినయసంపన్నే బ్రాహ్మణే గవిహస్తిని
   శునిచైవ శ్వపాకో చ పండితాః సమదర్శినః V - 18

అనగా, ఒకపండితుని అంటే ఒక జ్ఞానిదృష్టిలో జీవులందరూ సమానులే. దీనిని మించిన ఉన్నతభావమును నవసమసమాజంలో ఎక్కడ చూపగలరు? కాన ఈ శ్లోకము లేక దాని భావము ప్రపంచమంతటికి కలకాలం శిరోధార్యమే.

3. పత్రం పుష్పం ఫలం తోయం యఃమేప్రయచ్ఛతి
   తదహం భక్త్యుపహృతరుశ్యామి ప్రియతాత్మనం IX - 26

పుష్పముగాని, ఫలంగాని, చివరకు పత్రంగాని నిజమైన భక్తిసూచకములని ఇంత సూక్ష్మంగా మరేభాషలోనైన వర్ణించారా? అట్లుకాదని చెప్పేవారున్నారా ఎక్కడైనా? ఇది సాహిత్యకోవలో ఎందుకు చేరదు? ఇది చిరస్మరణీయముగాన నిత్యపఠనీయం.

4. అనుద్వేగకరం వాక్యం సత్యం ప్రియహితం చయత్
   స్వాధ్యాయాభ్యసనం చైవ వాఙ్మయతప ఉచ్యతే. XVII - 15

మనసాహిత్య నిర్వచనకు ఈ శ్లోకమెంతో దోహదకారి.

ఇట్లే భగవద్గీతలో ఎన్నో శ్లోకములను ఉదహరించవచ్చును. ఏమైనా గీతను గురించి మహాత్మాగాంధీ యొక్క ఉద్దేశమును క్రోడీకరిస్తే ఆగీతలోని సాహిత్యతత్త్వము సుస్పష్టమగును.

"Whenever doubts haunt me, when disappointments stare me in the face, and when I don't see not one ray of light on the horizon, I turn to Bhagavadgeetha and find a verse to comfort me and I immediately begin to smile in the midst of overwhelming sorrow.

My life has been full of external tragedies and if they had not left any visible and indifferent effect on me, I owe it to the teachings of Bhagavadgeetha."

గాంధీ వ్యాఖ్యానంవల్ల ప్రతిమానవుడు తన నిత్యజీవితమును సుఖతరము చేసుకొనుటకు భగవద్గీతను చదవాలి. నిత్యపఠనార్హతగల భాషాభాగమే సాహిత్యం గదా! కానీ భగవద్గీత ఎక్కువగ సాహిత్యమణే; మతమణే కాదు.

ఇట్లే ఇతర భాషాసాహిత్యములలోని కొన్నిమణులను ముఖ్యంగా మనకందరికి సుపరిచితమైన ఇంగ్లీషు వాఙ్మయమునుండి సాహిత్యశ్రేణికి చెందిన శాశ్వతప్రజామన్ననలను పొందిన కొన్నింటిని ఇచ్చోట ఉదహరించుట ఎంతయు సమంజసము, సమర్థనీయం.

1. Breathes there the man with soul so dead,
   Who never to himself hath said

This is my own, own native land.

Hardly we come across a piece of poem which can instill patriotic spirit better than this. Hence this piece stands like a pole star evershining in the firmament of English literature.

2. The glories of own blood and state
   Are shadows, not substantial things;
   There is no armour against fate;
   Death lays his icy hand on kings;
   Sceptre adn Crown must tumble down;
   And in the dust be equal made with poor
   Crooked scythe and spade.

Many of our artificial differences will vanish if we remember from this poem that in death peasants are equal to kings. Rarely this world gets a more ennobling thought.

3. What is this life full of care?
   We have not time to stand and stare.

This short sentence beautifully epitomizes the present day worrisome-life in the commercialized civilization.

4. Honour and shame from no condition arise,
   Act well thy part, there all honour lies.

Where such gems as the above are embedded, real literature stands shining permanently. Now, how can we call ourselves civilized and sophisticated without having a knowledge of them?

పైన సూచించినట్లు సర్వహృదయాకర్షణ భావపూరితములైన కథలుగాని, నాటకాలుగాని, వ్యాసాలుగాని, పద్యాలుగాని ఏభాషలోనైనాసరే ఆ భాష తాలూకు సాహిత్యములో చేరి, అవి పఠిస్తున్నవారిని తరతరాలు పునీతులుగజేయుటకు ఎంతైన దోహదకారులగును.

అట్టి సాహిత్యంచే ఆకర్షింపబడకుండ, ఎవరైన ఒక శాస్త్రములో నిపుణత్వం సంపాదించిననూ వారిలో మానవత్వము మృగ్యమై, చివరకు గౌరవహీనులై జీవచ్ఛవమవుతారు. For, man does not live by bread alone. మనిషికి కావలసింది పట్టి తిండిమాత్రమేకాదు.

ఈ సందర్భంగా ఒక ముఖ్యమైనవిషయమును తేటతెల్లంగా చెప్పవలసియున్నది. ఒక శాస్త్రవేత్తను వెనువెంటనే జ్ఞానవేత్తగా పరిగ్రహించగలమా? అనగా ఒకశాస్త్రవేత్త తన శాస్త్రములో నిధియైన మాత్రాన వానిని జ్ఞానవేత్తగా అనగా ఒక సంస్కృతియుక్తమనీషిగా అంగీకరించగలమా? అంగీకరించలేమని నా స్వానుభవనిశ్చితాభిప్రాయం.

ఏదో ఒక శాస్త్రములో, గణితము, సైన్సు, వైద్యశాస్త్రం, ఆర్థికశాస్త్రం, ఇంజనీరింగు, చివరకు మానసికశాస్త్రం మొదలగువానిలో, దేనిలోనైనాసరే, ఆరితేరినవారిని మనము శాస్త్రవేత్తగా భావిస్తాము. కాని, వారు తప్పక సాహిత్తవేత్తలు మాత్రం కాజాలరు. ఏదో ఒక శాస్త్రములో నిధులైన మాత్రాన వారి మనోబుద్ధులు శుద్ధమైనను చెప్పుటకు వీలులేదు. ఈ సంగతి లోకవిదితము. అనేక శాస్త్రజ్ఞులు తమ పరిశోధన ధనమును దుర్వియోగపరచుట లోకవిదితమే. అనేక విద్యాధికారులు ధనాపహరణచేసిన ఉదాంతాలు శతాధికములు. కాబట్టి శాస్త్రవేత్తలుకూడూ వారిలోని మంచితనాన్ని, మానవత్వాన్ని పెంపొందించుకొనుటకు మంచి సాహిత్యాన్ని పఠించి ఉన్నతభావపూరితులు కావాలి. అప్పుడే వారి జన్మసార్థకమగును.

అయితే ఒక సందేహమిచ్చుట ఉదయించవచ్చు. ఉన్నతభావయుక్తమగు సాహిత్యపఠన మనుష్యులను పునీతులుగ మార్చునాయని. తప్పక మార్చుటకు సావకాశమున్నది. ఏలనన, మన ఉపనిషత్తులలో చెప్పబడినట్లు ఏదైనా ఒకవిషయమును గూర్చి ఎవరైనా తదేకంతో ధ్యానముచేసిన అదే అతడగును. దీనినే తద్భావమందురు. 'తత్ త్వం అసి' అని. ఉపనిషత్తులలోని సూక్తులు ఎంతో తర్జనచేసి మహర్షులు స్వానుభవముతో చెప్పిన సత్యాలు. కాన అందరు మానవులు వృత్తిరీత్యా వారేవిద్యానిపుణులైనా సరే, మనిషి మనిషిగా బ్రతుకుటకు, అనగా మానవత్వముతో జీవించుటకు ప్రతిమనిషి తప్పక సాహిత్యపఠన సాధ్యమైనంతవరకు చేస్తూనే యుండవలెను.

( ఈ వ్యాసం మన సంపాదకవర్గసభ్యులు శ్రీనివాసరావుగారు అడిగిన ప్రశ్నకు శ్రీ జి. సుబ్బిరెడ్డి గారు (స్థాపించినదగ్గరనుండి 1981 వరకు బొబ్బిలిరాజారంగారావు కళాశాలకు ప్రిన్సిపాల్ గా పనిచేశారు. ఆయన ప్రస్తుతం అమెరికాలో ఉంటున్నారు.) వ్రాసిచ్చారు. ఆయనకు కృతజ్ఞతలు.....సం॥)

## వనితా సంక్రాంతి (పద్యకవిత)

సీ. ఆత్మసంతోషమ్ము అవధులుదాటగా
"గొబ్బిళ్ళు" సేయునో "కోడలమ్మ"!
ముసిముసినగవులు మోవిపై కదలాడ
"ముగ్గులు" దిద్దునో "ముద్దుగుమ్మ"!
అరమోడ్పుకన్నుల ఆరాధనలతోడ
"పాటలు" పాడునో "పంకజాక్షి"!
సంతానసౌభాగ్య సంతసంబున దేలి
"నోములు" నోచునో "కోమలాంగి"!
సద్గుణంబులవాడు సరసుడౌ కోర్కెతో
"గౌరి"ని వేడునో "కన్నెపిల్ల"

తే.గీ. తనదు సంసారదీపమ్ము దనరుచూడ
ఆత్మసంతృప్తి నొందునో "ఆడపడచు"
సకలశుభములు చేకూర్చు జవ్వనులకు
ఉర్వియందున "సంక్రాంతి" పర్వదినము!

— శేషం సుప్రసన్నాచార్యులు
*Husnabad, AP*

**BROWN**

**The color BROWN is often associated with the dismal side of things; some of us, however, know differently.**

**BROWN is made from the red from love, the black from mystery and hidden beauty, and the yellow from cheery rays of sun and blooming daffodils in the spring.**

**BROWN is the color of the trunk of an all-mighty tree with a thousand years of history encapsulated within its walls.**

**BROWN is the covering of a precious fruit, when opened reveals a vivid glory of color.**

**BROWN is the color of leaves at the end of autumn reminding us that colder weather is arriving soon.**

**BROWN is the color of the earth - the essential foundation that supports mankind and refuses to budge even in trying conditions.**

**BROWN is the color of a race of people with a proud, distinct culture dating back through the centuries, bringing new discoveries and artistic beauty to the entire world.**

**As long as there is life on this planet, the color BROWN will rightfully exist in all its magnificence and radiance.**

**- vlb**



# DAMA VENKAIAH ASSOCIATES

TAXES, INSURANCE & PENSION SERVICES
(T.I.P.S)
EXPERTISE ON ESTATE TAXES

**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654, (908) 463-1220
Fax: (718) 359-7384

Seminars on Estate Taxes, Insurance & Pension
Call for convenient locations

# A half century of low cost

**20-year dividend histories**
**Whole life, Male age 35, Issues 1921-1970**

| Year: | Ranked first: | NML rank: |
|---|---|---|
| 1941 | Metropolitan | 2 |
| **1942** | **Northwestern Mutual** | 1 |
| **1943** | **Northwestern Mutual** | 1 |
| **1944** | **Northwestern Mutual** | 1 |
| **1945** | **Northwestern Mutual** | 1 |
| 1946 | Mutual Life Assurance, Canada | 2 |
| **1947** | **Northwestern Mutual** | 1 |
| 1948 | Teachers Insurance & Annuity | 2 |
| 1949 | Mutual Life Assurance, Canada | 2 |
| 1950 | Mutual Life Assurance, Canada | 2 |
| 1951 | Mutual Life Assurance, Canada | 2 |
| 1952 | Mutual Life Assurance, Canada | 2 |
| 1953 | Mutual Life Assurance, Canada | 3 |
| 1954 | Great West, Canada (non-par) | 3 |
| 1955 | Manufacturers (non-par) | 4 |
| 1956 | Metropolitan | 2 |
| 1957 | Metropolitan | 2 |
| **1958** | **Northwestern Mutual** | 1 |
| 1959 | Metropolitan | 3 |
| 1960 | Metropolitan | 2 |
| 1961 | Metropolitan | 2 |
| **1962** | **Northwestern Mutual** | 1 |
| **1963** | **Northwestern Mutual** | 1 |
| 1964 | New York Life | 2 |
| 1965 | Mutual of New York | 7 |
| 1966 | Mutual of New York | 7 |
| 1967 | John Hancock | 3 |
| 1968 | John Hancock | 2 |
| 1969 | John Hancock | 2 |
| **1970** | **Northwestern Mutual** | 1 |
| **1971** | **Northwestern Mutual** | 1 |
| **1972** | **Northwestern Mutual** | 1 |
| **1973** | **Northwestern Mutual** | 1 |
| **1974** | **Northwestern Mutual** | 1 |
| **1975** | **Northwestern Mutual** | 1 |
| **1976** | **Northwestern Mutual** | 1 |
| **1977** | **Northwestern Mutual** | 1 |
| **1978** | **Northwestern Mutual** | 1 |
| **1979** | **Northwestern Mutual** | 1 |
| **1980** | **Northwestern Mutual** | 1 |
| **1981** | **Northwestern Mutual** | 1 |
| **1982** | **Northwestern Mutual** | 1 |
| **1983** | **Northwestern Mutual** | 1 |
| **1984** | **Northwestern Mutual** | 1 |
| **1985** | **Northwestern Mutual** | 1 |
| **1986** | **Northwestern Mutual** | 1 |
| **1987** | **Northwestern Mutual** | 1 |
| **1988** | **Northwestern Mutual** | 1 |
| 1989 | State Farm | 2 |
| **1990** | **Northwestern Mutual** | 1 |

**Source: Best's Review, Best's Flitcraft Compend**

With Best's first study using historical 20-year interest-adjusted cost indexes in 1973, Northwestern began an unprecedented 16 consecutive first-place rankings.

But what happened before Best's 20-year actual histories using interest-adjusted cost indexes?

Northwestern Mutual's Actuarial Department, compiled an independent study of policies issued as far back as 1921 — 50 years of 20-year dividend histories. Included were companies ranked among the current top 25 in assets, among them several companies issuing nonparticipating policies. Their research shows 28 first-place rankings by Northwestern in the last 50 years.

Companies ranking first with the lowest 20-year interest-adjusted surrender cost index since 1941 are:

| Company | 1st-place rankings |
|---|---|
| Northwestern Mutual | 28 |
| Metropolitan | 6 |
| Mutual Life Assurance, Canada | 6 |
| John Hancock | 3 |
| Mutual of New York | 2 |
| Great West Life, Canada | 1 |
| New York Life | 1 |
| Teacher's Insurance & Annuity | 1 |
| Manufacturers | 1 |
| State Farm | 1 |

**Northwestern Mutual Life®**

The Quiet Company.® Where actions speak louder than words.

# హైదరాబాదు లేఖ – జనవరి 1993

ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు, మొత్తం భారతదేశంలోనూ ఈనాడు వీధులలో కన్పడే సామాన్యదృశ్యం ఒక్కటే! నల్లనిబట్టలు వేసుకొని భస్మధారణచేసి తిరుగుతున్న అయ్యప్పదీక్షావ్రతస్థులు. పాలు అమ్ముకునేవారు, పాన్‌బీడీ షాపులలోనివారు, రాజకీయనాయకులు, అగ్రశ్రేణి సినీనటులు అందరూ అయ్యప్పదీక్ష తీసుకొని శబరిమలైయాత్ర చేయడం ఆశ్చర్యకరం! నేడు ఈ అయ్యప్పదీక్ష ఒక "భక్తి ఉద్యమం"గా జాతిలో అంతర్లీనంగా సాగుతున్నది. జనవరి 13వ తేదీ శబరిమలై భక్తులసంఖ్య రెండుమిలియన్లని ముందుగా ఒక అంచనా. భక్తి అనేసరికి గుర్తుకువచ్చింది అన్నమయ్య సాహిత్యం ఈనాడు గాలివలె నీటివలె వెలుగువలె వెన్నెలవలె విశ్వమంతా వ్యాపిస్తున్నది. భౌతికవాద సంఘర్షణకు గురియైన మానవాళికి సంగీతంలో మానసోల్లాసం కల్గిస్తున్నది. త్యాగరాజు రామదాసులకన్నా ఈనాడు అన్నమయ్యకు విశ్వవిఖ్యాతి లభించింది. ఐతే ముళ్ళులేని గులాబీపూలు ఉంటాయా? అన్నమయ్యపేరుతో అంతర్జాతీయ వ్యాపారం చేసుకొనే సంస్థలుకూడా మొదలైనాయి. కాదేదీ కవితకనర్హం అని శ్రీశ్రీ అన్నట్లే 'కాదేదీ విఫణికనర్హం' అనాలనిపిస్తున్నది. దేవుణ్ణి దేవునిలడ్డూను వ్యాపారానికి పెట్టినప్పుడు అన్నమయ్య ఒక లెక్కా ఏమిటి?? శరణాగతి, ప్రపత్తి, వడగళ్, తెంగళ్ వంటి పరిభాష ఏమీతెలియనివారు అన్నమయ్య పేరును చెప్పుకొని డబ్బు సంపాదిస్తున్నారు. తిరుపతి క్రమంగా పిక్నిక్ సెంటర్‌గా మారుతున్నది.

జనవరిలో హైదరాబాదులో జరుగుతుందనుకున్న వరల్డ్ ట్రేడ్ ఫేర్ 93 ఢిల్లీకి మార్చారు. దేశమంతా మండల్, మందిర్, సెక్యూరిటీస్కాంల పేరుతో ఉద్యమాలు నడుస్తున్నాయి. ఎటుచూచినా అల్లరి – ఆంధోళన – అసంతృప్తి కన్పడుతున్నాయి. నవంబరు 23వ తేదీ సాయిబాబాగారి జన్మదినోత్సవం పుట్టపర్తిలో చాలా పెద్దయెత్తున జరిగింది. రాష్ట్రపతివంటి ప్రముఖులు అందులో పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ అవతరణదినోత్సవాలు గ్రంథాలయ వారోత్సవాలు బాగా జరిగాయి. కన్యాశుల్కం నాటకం అవతరించి 100 సంవత్సరాలు అయిన సందర్భంగా ఉస్మానియా విశ్వవిద్యాలయం ఒక సెమినార్ నిర్వహించింది. శంకరాభరణం శంకరశాస్త్రి ( రామప్పంతులు) శ్రీ సోమయాజులుగారు ప్రధానప్రసంగం చేశారు. సారావ్యతిరేకోద్యమం తీవ్రస్థాయికి చేరింది. సారాతాగే మొగుళ్ళను పల్లెల్లో ఆడవాళ్ళు కొడుతున్నారు. ఎన్.టి.ఆర్., బాపు, ముళ్ళపూడి రమణ కలిసి కవిసార్వభౌమ శ్రీనాథుని జీవితం సినీకావ్యంగా రూపొందించారు. స్వాతి సోమనాథ్ ' ప్రణయవరూధిని' (స్వారోచిషమనుసంభవం) నృత్యనాటిక రసజ్ఞులను ఆకట్టుకుంది. సికిందరాబాదులోని హరిహరకళాభవన్‌లో ప్రముఖనర్తకి ఉషాగాయత్రి, నాచే రచింపబడిన 'శివభక్తమార్కండేయ' కూచిపూడి యక్షగానం ప్రదర్శించి అక్కినేని, సినారెవంటి ప్రముఖుల అభినందనలు అందుకొన్నది. కుమారి యం.వి. శ్రీలేఖ 'రసగంగోత్రి' పేర నృత్యశిక్షణాలయం ప్రారంభించింది.

ధనుర్మాసంలో తిరుప్పావై కాలక్షేపాలు జరుగుతున్నాయి. తమిళభాషలో గోదాదేవి అనే పేరుగల అండాళ్ (ఆముక్తమాల్యద – నప్పిన్నై అనికూడా ఈమెకు పేర్లున్నాయి) వ్రాసిన పాశురములు భక్తిరసప్రధానమైన ద్రవిడకవితలు. తెలుగులోనూ తమిళంలోనూ కూడా హైదరాబాదులో పండితులు తిరుప్పావై వ్యాఖ్యానాలు చేస్తూ విశిష్టాద్వైతతత్వ వైశిష్ట్యం ప్రబోధిస్తున్నారు. నల్లకుంట రామాలయంలో టి.కె.వి. రాఘవన్ (ఇంజనీరింగ్ కాలేజీ టీచరు) తిరుప్పావై ప్రసంగాలు చేశారు. అహోబిలమఠానికి (దుర్గాబాయి దేశముఖ్ కాలనీ) శ్రీ జియ్యర్‌స్వామి వేంచేశారు. రామజన్మభూమి (అయోధ్య) వివాదం మళ్ళీ తారాస్థాయికి చేరుకుంది. డిసెంబరు ఆరున లక్షలసంఖ్యలో భక్తులు అయోధ్య చేరారు. బాబ్రీ మసీదు ధ్వంసం చేయబడింది. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాన్ని కేంద్రం బర్తరఫ్ చేసింది. మతకల్లోలంలో దేశవ్యాప్తంగా 1500 మంది ప్రాణాలు పోగొట్టుకున్నారు. ప్రభుత్వం విశ్వహిందూపరిషత్, ఆర్.ఎస్. ఎస్., భజరంగదళ్, జమాయెతీ ఇస్లామీ, ఇస్లామిక్ సేవాసంఘ్ అనే సంస్థలను నిషేధించింది. ఈ ఉత్తరం మీరు చదివేనాటికి ఇంకా చాలా పరిణామాలు జరిగివుంటాయి.

అమెరికాలో వాషింగ్టన్‌పోస్ట్ పత్రికలో ప్రచురింపబడ్డ ఒకవార్త హైదరాబాదులోని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రిక ప్రముఖంగా ప్రచురించింది. ఆవార్త సారాంశం ఇలావుంది.

" అమెరికాలో న్యూజెర్సీప్రాంతంలో 'డాట్‌బస్టర్స్' అనే క్రిమినల్ గాంగ్ భారతీయులపై అత్యాచారాలు జరుపుతున్నారు. అందుకని స్త్రీలు బొట్టుపెట్టుకొని చీరకట్టుకొని వీధుల్లో తిరగడానికి భయపడుతున్నారు. 'ఇది జాతి విద్వేషానికి దారితీయదుకదా!' అని ఆ అమెరికన్ విలేఖరి భయం వ్యక్తంచేశాడు. ఈ సమస్యకు పరిష్కారం ఒక్కటే! ప్రేమ. రోములో ఉన్నప్పుడు రోమన్‌లా జీవించు అనే సామెత మరచిపోకూడదు. ఆత్మీయతతో వారిని మనసంస్కృతీ సంప్రదాయాలపై అభిమానం కలిగేటట్లు చూచుకోవాలి. 1980 జనాభాలెక్కల ప్రకారం అమెరికాలో 4 లక్షల భారతీయులు ఉండగా 1990 లెక్కల ప్రకారం ఎనిమిదిలక్షల పదహేనువేలు ఉన్నట్లు తేలింది. న్యూజెర్సీ ప్రాంతంలో పదకొండువేల భారతీయులు ఉన్నట్లు లెక్కలు చూపుతున్నాయి. ఐతే ఇటీవల క్లింటన్ – పి.వి.ల మధ్య జరిగిన సంభాషణలు భారత– అమెరికా మైత్రీ సంబంధాలు మరింత బలపడగలవన్న ఆశాభావాన్ని వ్యక్తపరచాయి. "

(తెలుగువారి సంఖ్య అమెరికాలో 30 వేలు, కెనడాలో 15 వేలు దాటింది.)

హైదరాబాదు జనాభా ప్రస్తుతం 45 లక్షలు. ఈ శతాబ్దాంతానికి అంటే మరో ఆరేళ్ళలో అది 55 లక్షలు చేరవచ్చునని అధికారులు అంచనా వేశారు. నగరంలో ఆహారధాన్యాలకే కాదు, ఇటీవల కరెంటుకూ, నీటికీకూడా రేషనింగ్ పెట్టారు. మహానగర జీవితాలు సామాన్యునికి దుర్భరంగా మారాయి. రోడ్డుప్రమాదాలు పెరిగాయి. జనాభా విపరీతంగా పెరిగిపోతున్నది. అమెరికాపర్యటన ముగించుకొని జమున, సినారె, స్పీకర్ శ్రీపాదరావు దంపతులు, యెల్లా హైదరాబాదు చేరారు. పుట్టపర్తి సాయిబాబా చేసే మహిమలన్నీ అసత్యాలని దూరదర్శన్ వీడియో కెమెరాద్వారా నిరూపించిన ఫోటోలు స్థానిక ఆంగ్లదినపత్రిక ప్రముఖంగా ప్రకటించి పెద్దసంచలనం సృష్టించింది. ఈ ఆరోపణలకు బాబాగారు సమాధానం ఇవ్వలేదు. డిసెంబరు ఐదవతేదీ రిజర్వుబాంక్ డాలరుతో రూపాయరేటును అవమూల్యం చేసింది. ఫలితంగా డాలరురేటు ముప్పైరూపాయల ఒక్కపైసకు పెరిగింది.

మతకల్లోలాల ఫలితంగా నగరం (ముఖ్యంగా పాత హైదరాబాదు)లో కర్ఫ్యూ పెట్టారు. గుంటూరు, విజయవాడ, సత్తెనపల్లి, నరసరావుపేట, మదనపల్లి, కడప, కర్నూలు ఇలా చాలా క్రొత్త క్రొత్త ప్రాంతాలకు ఈసారి మతకల్లోలాలు వ్యాపించాయి. ఫలితంగా విద్యాసంస్థలు మూతపడ్డాయి. సాంస్కృతిక కార్యక్రమాలు ఆగిపోయాయి. ఆర్థికరంగంలోనూ, సాంస్కృతిక, రాజకీయరంగాలలోనూ కూడా 1992 భారతదేశానికి చాలా దురదృష్టకరమైన సంవత్సరం. 1993 బాగుంటుందనే ఆశతో నూతన సంవత్సర శుభాకాంక్షలతో

– మీ ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్ ఎం.ఏ.,పిహెచ్.డి.,– చారిత్రక నవలాచక్రవర్తి, –డిసెంబరు 14, 1992.

2-2-647/132B, Central Excise Colony, Hyderabad - 500 013, A.P. INDIA.

# SKYLINE

## INTERNATIONAL TRAVEL CORPORATION

307 East 44th Street, Suite 514
New York, NY 10017

**LOW FARES GUARANTEED TO ANY DESTINATION WORLDWIDE
ESPECIALLY T0 THE INDIAN SUBCONTINENT**

For More Information Please Call:
Mr. Vivian Rodrigues, President
Or Mel
Or Nick

Tel: (212) 573-9016
(212) 370-9392
Tlx: (ITT) 4941370
Fax: (212) 573-9012

Member of IATA



## A Message From The Bank Non-Resident Indians Like To Call Their Own. . . .

**Watch Your NRI Deposits In India Grow Fast With Our Highly Competitive Interest Rates!**

EARN:

**Upto 17.92% Per Annum On Your Non-Resident Rupee (NRE) Deposits**
(Yield for a 5-year deposit with reinvestment plan)

**Upto 11.34% Per Annum On Foreign Currency Non-Resident (FCNR) Deposits**
(Yield for a 3-year deposit with reinvestment plan)

Your Deposits Are:

**REPATRIABLE.**
**FREE** of income tax and wealth tax in India.
**FREE** of gift tax for gifts to close relatives.

With our **Personalized Service** we can provide you with details on many more attractive schemes to suit your particular needs. Just contact any of our nearest overseas branches, or one of the 1900 branches in India.

बैंक ऑफ़ इंडिया
(भारत सरकार का उपक्रम)

**Bank of India**
(Government of India Undertaking)

**HEAD OFFICE:** Express Towers, Nariman Point, Bombay 400021, India
**NEW YORK BRANCH:** 277 Park Avenue, New York, NY 10172 • (212) 753-6100
**SAN FRANCISCO AGENCY:** 555 California Street, Suite #4444, San Francisco, CA 94104 • (415) 956-6326
**WEST INDIES BRANCH:** P.O. Box 694, Grand Cayman, Cayman Islands, West Indies

FOR FDIC INSURED LOCAL DEPOSITS & NON-RESIDENT INDIAN DEPOSITS
PLEASE CALL OUR TOLL-FREE NO: **1-800-232-2828**

## తెలుగు కళాసమితి, న్యూజెర్సీ

## రాజాలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# కథలు వ్యంగ్యచిత్రాల పోటీ

* ఎన్నికయిన ప్రతికథకూ

రూ. 500/- నగదు బహుమతి.

* ప్రతి కార్టూన్‌కి రూ. 116/- నగదు బహుమతి

* మొత్తం 18 కథలు, 20 కార్టూన్లు ఎన్నికచేయడం జరుగుతుంది. వీటిలో 'మొదటి బహుమతి - రెండవ బహుమతి - మూడవ బహుమతి' అన్న తారతమ్యంలేదు.

గతంలో వలెనే ఈ ఏడాది కూడా అమెరికాలోని తెలుగువారు - రాజాలక్ష్మి ఫౌండేషన్‌వారి సహకారంతో ఆంధ్రజ్యోతి సచిత్రవారపత్రిక సారథ్యంలో కథలు, కార్టూన్ల పోటీ నిర్వహిస్తున్నారు. ఈ పోటీకి సకాలంలో వచ్చిన కథలలో 18 కథల్ని, 20 కార్టూన్లని ఎన్నికచేయడం జరుగుతుంది.

### నిబంధనలు

* తెలుగువారి జీవిత చిత్రణ లక్ష్యంగా మీరు పంపే కథలు అమెరికాలోని ఆంధ్రులకు అర్థమయ్యేలా సులభశైలిలో, సరళమైన భాషలో వుండాలి.

* వ్రాతలో కథ మూడున్నర అర తావులు వుండాలి.

* అనువాదకథలు, అనుకరిస్తూ చేసిన రచనలు స్వీకరించడం జరుగదు కనుక - రచయితలు తమ రచన(లు) అనువాదం, అనుసరణ కావని స్పష్టంగా పేర్కొంటూ హామీపత్రాన్ని జతపరచాలి.

* ఒకరు ఎన్ని రచనలైనా పంపవచ్చు.

* కలం పేరు అచ్చులో వినియోగించేందుకు మాత్రమే పరిమితం. రచనతోపాటు పూర్తి చిరునామా విధిగా వుండాలి.

* ప్రచురణకు అంగీకరించని రచనలను తిప్పిపంపడం సాధ్యపడదు కనుక, స్టాంపులు అంటించిన కవర్లు జతచెయ్యనవసరం లేదు.

* బహుమతి రచనల గురించి, సాధారణ ప్రచురణల గురించి తుది నిర్ణయం సంపాదకవర్గానిదే.

* బహుమతి పొందిన కథలు, సాధారణ ప్రచురణకు ఎంచిన కథలు ముందుగా 'ఆంధ్రజ్యోతి' సచిత్రవారపత్రికలో అచ్చయి, ఆ తరువాత న్యూజెర్సీ తెలుగు కళాసమితి వారి మాసపత్రిక 'తెలుగుజ్యోతి'లో నెలకొకటి చొప్పన ప్రచురితమౌతాయి. కార్టూన్ల ప్రచురణకు కూడా యిదే పద్ధతిని అనుసరిస్తాము.

* 'క్యాప్షన్' లేని కార్టూన్లకు ప్రాధాన్యత వుంటుంది.

**కథలు, కార్టూన్లకు గడువు : ఫిబ్రవరి 20**

మీ రచనలను పంపవలసిన చిరునామా: తెలుగు కళాసమితి, న్యూజెర్సీ వారి కథల పోటీ, ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక, పోస్ట్ బాక్స్ నెం. 712, లబ్బీపేట, విజయవాడ - 520 010

గమనిక: ఈ పోటీ విషయమై ఎవరికైనా సందేహాలు వున్న పక్షంలో నేరుగా ఎడిటర్‌కి రాసి తెలుసుకోవచ్చు.

ఆంధ్రజ్యోతి
సచిత్ర వార పత్రిక

## 18 కథారత్నాల హారాలంకరణ

### An Appeal:

Your Contributions are very much welcome to defray the costs of $ 500 this Short Story Competition which TFAS has been conducting continuously since 1983. Our sincere thanks to Raja Lakshmi Foundation for underwriting part of the costs. Your continued monetary support is very much appreciated.

-TFAS.

భావవీచిక *10*

## అరాచకం

కలసి మెలసి తిరిగేవేళ
పిల్లా జెల్లా - గొడ్డూ గోదా
మానవాళి మైమరచి ఒక్క క్షణం
కళ్ళుమూసి తెరచేలోగా
రాచపుండులా పుడుతుంది
'ముసలం'-
ముక్కు ముఖం తెలియనిచోట
కాలనాగై కాటువేస్తుంది
'అరాచకం'

—ధనికొండ వెంకటేశ్వరి
*Hyderabad, AP*

## ప్రశ్న - జవాబు

ఏమిటీ ఇది వంటా?
విశ్వామిత్రుని పంటా?
ఐక్యరాజ్యసమితి స్టేట్‌మెంటా?

మీ 'కన్నీటి నవ్వుల' కవిత
నా వంటింటిలో తెనిగించి, నవత
రానికి అందించే, ఘనత
వహించబోయే నా పాక కవిత!

శ్రీనివాసరావు కలశపూడి
*Bronx, NY*

## ఏల నన్ను ఏలవు?

**హరికాంభోజి** — త్రిశ్రగతి

ఏల నన్ను ఏలవు? ॥ఏల॥
నాలో ఏమి దోషము ॥ఏల॥

సిరిని హరిని కొలిచినా
మరుని హరుని కొలిచినా
వారే నీవని తలచితి
కోరి నిన్నే కొలిచితి....... ॥ఏల॥

రామా కృష్ణా అంటిని
అమ్మా పాహీ అంటిని
ఎన్నోమారులంటిని
అంతా నీవనుకొంటిని....... ॥ఏల॥

రూపములెన్నో కంటిని
నామములెన్నో వింటిని
అంతా నీవనుకొంటిని
అన్నీ నీవనుకొంటిని....... ॥ఏల॥

రామాయణము వింటిని
భాగవతములు వింటిని
ఎన్నో కథల వింటిని
అన్నీ నీవనుకొంటిని....... ॥ఏల॥

తీర్థములెన్నో దర్శించితి
అంతట నిన్నేగాంచితి...నా
దైవము నీవని ఎంచితి
సర్వము నీకర్పించితి....... ॥ఏల॥

నీపైనే నా ధ్యానము
నీపైనే నా గానము
నీకై నా ప్రయాణము
నీపై నా ప్రమాణము..... ॥ఏల॥

—మంత్రవాది శ్రీరామమూర్తి
*Edison, NJ*

# When you journey home, discover the India you've never seen.

India beckons you home with the promise of reunions and remembered places. It is a chance to visit the scenes of stories passed down through the generations. And trace the steps of your forefathers through the ancient monuments and temples of your heritage.

India takes you on an adventure through history and tradition, culture and custom. A journey that reaches from the heights of the Himalayas to the beaches of Goa. From modern Bombay to the sands of Rajasthan. A journey from past to present that enriches your future.







Srinagar
Delhi
Jaipur
Agra
Khajuraho
Varanasi
Ahmedabad
Kanha
National Park
Nagpur
Orissa
Calcutta
Bombay
Bhubaneswar
Puri
Panaji
Goa
Bangalore
Madras
Mysore
Cochin
Trivandrum

**india**

**Experience the adventure**

☐ **Yes! Please send me information on the India I've never seen before.**

Name ______________________

Address ______________________

City ______________ State ________ Zip ________

Mail to: Government of India Tourist Office
30 Rockefeller Plaza, 15 North Mezzanine
Dept. MH, New York, NY 10112

Or call: New York 212-586-4901
Los Angeles 213-380-8855

# ప్రేమక్రికెట్

రెడ్డిగారి శేషారెడ్డి, El Camino, NY

అది సోమవారం. ఉదయం పదిగంటలయ్యుండవచ్చు. కాలేజీ ఆవరణంతా క్లాసులకి వెళ్ళబోయేవాళ్ళతో, వెళ్ళదల్చుకోలేని వాళ్ళతో హడావిడిగా వుంది. చప్రాసీ కరీముద్దీన్ ఫస్టు పీరియడ్ గంట కొట్టడానికి తెగ ఉత్సాహ పడిపోతున్నాడు. అతను అలా చేయి చాచి గంటను అందుకోబోయే క్షణంలో రంగనాధనూ, శేషగిరీ చెట్టాపట్టాలేసుకుని జంటగా కాలేజీ గేటు దాటి లోపలికడుగు పెట్టారు. అంతే. వాళ్ళిద్దరూ అలా కలిసికట్టుగా రావడం చూసిన వాళ్ళంతా ఎక్కడివాళ్ళక్కడ స్తంభించిపోయారు. "సాధారణంగా మానవమాత్రుడు ఏ క్షణంలోనైనా ఏదైనా ఒక్క వస్తువును లేక సంఘటనను మాత్రమే చూడగలడు" అన్న భౌతికసూత్రం పూర్తిగా అబద్ధం అవుతే తప్ప ఈ దిగువ రాయబడిన సంఘటనలన్నింటినీ రచయిత ఏకకాలంలో చూడగలగడం యింపాసిబుల్, చూశానని రాయడం సాహిత్య స్వతంత్రతను దురుపయోగం చేయడం మాత్రమేనని ఎవరైనా సూక్ష్మదృష్టిగల పాఠకులు అంటే అన్నారుగాక. అటువంటి పాఠకులు ఒకవేళ మాటికి ఒకటో అరో ఉన్నా, ఉండి అలా అన్నా, మనం వాళ్ళ మాటలు పట్టించుకుని తర్కిస్తూ కూచుంటే మన కథ కాస్తా ఆదిలోనే కంచికి చెక్కేస్తుంది. అందుకని వాళ్ళమానాని వదిలేసి కరవాత ఏంజరిగిందో చూద్దాం.....

రంగనాధనూ, శేషగిరీ కలిసికట్టుగా రావడం చూసిన కరిముద్దీను చందమామ కథల్లో మహాఋషి శాపం తిన్నవాడిలా శిలావిగ్రహంలా అయిపొయ్యాడు.

బ్యాచిలర్ బాటనీ లెక్చరర్ దగ్గర నిర్మొహమాటంగా పన్నెండోసారి అప్పు అడగబోతున్న కుటుంబరావుగారు అడగ్గానే అప్పుదొరికినంత ఆశ్చర్యపోయాడు—అడక్కుండానే.

కుటుంబరావుగారి వాలకం ముందరే పసిగట్టేసి ఎలా తప్పించుకోవాలో తెలీక అవస్థపడుతున్న బాటనీ లెక్చరరు క్రితంరోజు అశ్వమేధయోగంలో తను పోగొట్టుకున్న వెయ్యిరూపాయలూ రెక్కలు గట్టుకుని మళ్ళీ తన జేబులో వాలినంత సర్ప్రైజయ్యాడు.

సూర్యాస్తమయసమయంలో మాయింటి వెనకాల మర్రిచెట్టు ఇంకా ఇతర చెట్లమీదకూడా పక్షులు ఎలా గీపెడతాయో అలా గీపెడుతున్న అమ్మాయిలంతా ఠపీమని అవాక్కయిపోయారు. క్లాసులకెళ్ళబోయే మంచి బాలబాలికలూ, క్లాసులెగబెట్టేసి "ఏమార్నింగు షోకి వెళ్దామా" అని తెగ సీరియస్‌గా వాదించుకుంటున్న చలనచిత్రపరిశ్రమ మహారాజపోషకులూ, కళారాధకులూ వగయిరా ఎక్కడివాళ్ళక్కడ ఫ్రీజయిపోయారు.

క్రితం రోజు పేకాటలో తను మిగతా ప్లేయర్సును ఏవిధంగా చిత్తు చేశాడో గేం బై గేం వివరాలు విశదీకరిస్తున్న అసిస్టెంటు ప్రిన్సిపాలు అప్పారావు ఇట్టే గడ్డగట్టిపోయాడు. పోగానే ఇదే అదను అని అంతవరకూ ఆ పేకాట అప్రత్యక్ష వ్యాఖ్యానం చాలా ఇబ్బందిగా మొహమాటం కొద్దీ వింటున్నట్టు నటిస్తున్న నలుగురు జూనియర్ లెక్చరర్లూ చెట్టుకొకరూ పుట్టకొకరూ పారిపోబోయి రంగనాధనూ, శేషగిరిలను చూసి చెట్లూ పుట్టలూ అర్జంటుగా మర్చిపోయారు. పిన్‌డ్రాప్ సైలెన్సు.

పాపం అస్తమానమూ ఈ గోలంతా వినడం తెగ అలవాటయిపోయిన ప్రిన్సిపాలు పరంధామన్‌గారు ఈ అకాల నిశ్శబ్దం భరించలేక "వాట్ దిస్ సైలెన్స్? ఇదిదా ఏమయినా కాలేజనుకున్నారా లేక ఆస్పత్రిదా అనుకున్నారా? అత్యవసరంగా గోల చేయడం మొదలెట్టకపోతే ఐవిల్ సస్పెండ్ యూ ఆల్" అని అరుస్తూ తన గదిలోంచి బయటకు రాబోయి అప్పుడే గదిలోకొస్తున్న ఫిజిక్సు లెక్చరరును ఢీ కొట్టేశాడు.

ఇంత రాద్ధాంతానికి అసలుకారణమయిన మననాయకులిద్దరు జంటగా ఈలేసుకుంటూ వాళ్ళ క్లాసువైపెళ్ళిపోయారు — ఈ వింతలేవీ పట్టించుకోకుండా.

మననాయకులిద్దరు ఇలా కలిసికట్టుగా కాలేజీలోకి అడుగుపెట్టడానికీ, కాలేజీలో జనభా అంతా ఆశ్చర్యాంబుధిలో మునగడానికీ సంబంధం ఏమిటంటారా? ఇదిగో, ఇదీ కారణం.... .

క్రితం రోజువరకు వాళ్ళిద్దరూ బద్ధశత్రువులు. ఆ విషయం పరంధామన్‌గారి దగ్గర్నించి కాలేజీ మైదానంలో జామచెట్టుమీదున్న పిల్లకాకివరకు ఆబాలగోపాలానికంతా తెలుసు. వీళ్ళందరికి రంగనాధనూ, శేషగిరీ బద్ధశత్రువులుగా ఉండకమునుపు ప్రాణం యిచ్చి పుచ్చుకునేంత స్నేహంగా ఉండేవాళ్ళని కూడా తెలుసు. కానీ, ఈ గోపాలానికి తెలియనిదంతా ఏమిటంటే మన నాయకులిద్దరూ అలా అకస్మాత్తుగా కలిసి పోవడానికి కారణం. కానీ వాళ్ళకు తెలీదని మనం ఊరికే కూచుంటే ఎలాగ? "రవి కాంచనిచో కవి గాంచున"ని ఎవరో అన్నారుగదా (ఎవరన్నారో నాకు తెలియదు గనక నన్నడక్కండి) అందుకని వాళ్ళిద్దరి కామన్ ఫ్రెండు కనకారావు నడిగాను. ఈయనగారు నిజంగాకవే. బోలెడు పద్యాలు గట్రా రాశారు, రాస్తున్నారు. అచ్చుయేంతవరకు రాస్తూ ఉంటానని భీష్మ ప్రతిజ్ఞ కూడా తీసుకున్నారు. అయినా అదంతా మన కథకనవసరం, అంచేత వీ షల్ గెటాన్ వితవర్ స్టోరీ, వాడ్యూయూ సే? ఏవంటారూ?

మనకవిరాజు కనకారావు చెప్పిందాన్నిబట్టి తెలిసిందేమిటంటే రంగనాధనూ, శేషగిరీ ఇద్దరూ చిన్నప్పటినుంచీ ప్రాణస్నేహితులు. కలిసి ఓనమాలు నేర్చుకున్నారు. జంటగా క్లాసులో మాస్టార్లనేడిపించి తర్వాత జాయింటుగా దెబ్బలుతిని ఏడిచేవాళ్ళు. రంగనాధనూ దొంగతనంగా పక్కింటివాళ్ళ మామిడిచెట్టెక్కి కాయలుకోస్తుంటే శేషగిరి గేటుదగ్గర కాపలా నిలబడేవాడు. ఒకేమాస్టారి దగ్గర ట్యూషనుకెళ్ళేవారు. శేషగిరి స్కూలుఫైనలు ఫెయిలయితే, రంగనాధను తను పాసయినాకూడా కాలేజీలో చేరలేదు. శేషగిరి ఆ ఏడు సప్లిమెంటరీలో పాసయింతర్వాత ఆ మరుసటి సంవత్సరం ఇద్దరూ కలిసి కాలేజీలోచేరారు. ఒకే కాలేజీ, సేమ్ ఆప్షనల్స్, సేమ్ సెక్షనూ అని వేరే చెప్పక్ఖర్లేదను కుంటాను. అమ్మాయిల్ని కలిసికట్టుగా తమాషా చేసేవారు. దరిమిలా ప్రిన్సిపాలు దగ్గర జాయింట్‌గా వార్నింగులందుకునేవారు. ఇద్దరూ కాస్త డబ్బున్న కుటుంబాలనుంచి వచ్చారు కనుక ఒకేమంచం ఒకేకంచం వాడలేదుగానీ మిగతాపనులన్నీ దాదాపుగా కలిసేచేసేవారు. ఇలాగ వాళ్ళస్నేహం మూడు పూవులూ, అయిదు కాయలు కాసేసి ఆరో కాయ పిందెలో ఉండగా వాళ్ళక్లాసులో ఓ కొత్తమ్మాయి చేరింది. చేరకేం చేస్తుంది పాపం? వాళ్ళ (ఆ అమ్మాయి) నాన్నగారేమో సెంట్రలు గవర్మెంటులో ఉద్యోగం... మరేమో సెంట్రలు గవర్మెంటు అలవాటు ప్రకారం పిల్లలచదువులు సంవత్సరం మధ్యలో ఉండగా బదిలీచేసిన పదివేల నాన్నార్లలో ఈ కొత్తమ్మాయి నాన్నొకరు. దరిమిలా మన కథారంభం కాలంనాటికి ప్రియంవద బీయస్సీ ఫైనలియర్‌లో వచ్చిచేరింది. కే.బీ.సీ. (కనకారావు బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషను) వార్తలబట్టి తెలిసింది ఏమిటంటే ప్రియంవద కాలేజీలోచేరిన మొదటిరోజు సాయంకాలంనుండి కాలేజీ అటెండెన్సు దారుణంగా పెరిగిందట. ఇంటరు మొదటిసంవత్సరం కుర్రకారునుంచి డిగ్రీకోర్సు ఫైనలియర్‌తో మూడుసంవత్సరాలనుంచి నిర్విరామంగా కుస్తీ పడుతున్న అతిరధ మహారథుల వరకు ప్రతి ఒక్కవిద్యార్థీ ప్రియంవద క్లాసురూం బయట పచార్లు మొదలుపెట్టాడట. కే.బీసీ. చెప్పడం ఏంటంటే ప్రియంవద ఆ వూరికొచ్చిన మొదటి ఒక నెలలోలే ఆ ఊళ్ళో పౌడరు డబ్బాలూ, దువ్వెనలూ, రేజరు బ్లేడ్లూ వగైరా ఎన్నడూ కనీవినీ ఎరగనంత విరివిగా అమ్ముడుపోయాయనీ, అవన్నీ ఆ విధంగా అమ్ముడుపోయినందుకు ఆయా కంపెనీల సేల్సు రిప్రెసెంటేటివులకు ఠపీ ఠపీ ఠపీమని కమిషన్లూ ప్రొమోషన్లూ వచ్చాయనీనూ. ఈ వార్తను ఎంతవరకు నమ్మవచ్చునో మీరేచెప్పాలి.

ఇంత గందరగోళానికీ కారణం మీరు ఊహించినట్టుగానే ప్రియంవద అందంగావుండడం. ఎంత అందంగా వుంటుందో చెప్పడం నాలాంటి మామూలు కథలు రాసేవాళ్ళకు చాతనంత అందంగా ఉంటుంది. మరి చాతగాదని పూర్తిగా మానేస్తే ఎలాగ? అందుకని ఆ అమ్మాయి క్లాసుకు వచ్చిన మొదటిరోజు జరిగినవిషయాలు వర్ణిస్తే మీకు కొంచమైనా అయిడియా వస్తుంది. ఫస్టు పీరియడు. పదిన్నర, పదకొండయుంటుంది. మేడం కళావతిగారు జువాలజీ బోధిస్తున్నారు. విద్యార్థులంతా చాలా అర్జంటుగా పాఠంపట్టించుకోవడం లేదు. కొంతమంది క్రితంరాత్రి మిస్సయిన నిద్ర మేకప్ చేసుకుంటున్నారు. కనకారావు చివరి బెంచీలో ఒక్కడే కూర్చుని ఉన్నాడు. అతని మిత్రద్వయం అనగా మన నాయకద్వయం ఏదో సినిమా మార్నింగు షో చూడ్డానికి వెళ్ళుట్టున్నారు. ఆ రోజి పాఠం టి.సి.ఏ. సైకిలు. మనం గాఠ్ఠిగా గాలి పీలిస్తే ( నెమ్మదిగా పీల్చినా ఫరవాలేదు) మనలోని ప్రతి కణంలో ఉన్న " పవర్ స్టేషన్సు" లేక " మైటోకాండ్రియా"ల్లో జరిగే రసాయనిక క్రియప్రతిక్రియలన్నీ వరుసగా పుస్తకంలోంచి బోర్డుమీదికెక్కిస్తోంది కళావతిగారు. ఈవిడగారి పద్దతి ఎప్పుడూ ఇంతే. ఆమె రాసేది అంతా పుస్తకంలో ఎలాగ ఉందికదా అని ఎక్కువగా పట్టించుకోరు జువాలజీ పుస్తకం ఉన్న విద్యార్థులు. పుస్తకంలేని విద్యార్థులు పుస్తకం ఉన్నవాళ్ళ దగ్గరినుంచి పరీక్షలముందు అప్పు తీసుకుని చదవచ్చులే అని క్లాసులో తాపీగా ఊరికెనే కూర్చున్నారు. ఆ మాత్రానికి వాళ్ళంతా క్లాసుకు రావడం ఎందుకంటారా? మంచి ప్రశ్నే. నాక్కూడా అదే అనుమానమొచ్చి మొదటి బెంచీలో కూచునిఉన్న రాముడు మంచిబాలుడుగారిని అడిగాను. దీక్షగా బోర్డువైపు చూస్తున్న రా.మ.బా.గారికి నా ప్రశ్న వినగానే విసుగొచ్చినట్టుంది, అందుకని కొంచెం ఘాటైన సమాధానం ఇచ్చారు, "క్లాసుకు రాకపోతే మా నాన్నగారు సిగరెట్లకు డబ్బులివ్వరండి రచయితగారూ. ఇకమీదట ఇలాటి చొప్పదంటు ప్రశ్నలడక్కండి, మర్యాదగా వుండదు," అని. ఈయనగారితో లాభం లేదని కనకారావునడిగాను అదే ప్రశ్న. ఎంతసేపయినా జవాబు రాకపోతే మళ్ళీ అడిగాను అదే ప్రశ్న. తనతపస్సు భంగంచేసినందుకు కోపంవచ్చిందేమో, కస్సుమంటూ నావైపు తిరిగి , "మీ కథను కూడా నాకవిత్వంలాగే ప్రతి పత్రికవాడూ తిరుగుటపాలో..... " అని విశ్వామిత్రులవారికిమల్లే శపించబోయాడు. కాని నా అదృష్టం బావుందేమో, అంతలో తలుపు దగ్గరముంచి పరంధామన్ గారి కంఠం ఖంగుమంది, "మీ క్లాసునుదా ఈ విధంగా ఇంటరప్టు చేస్తాఉండానుగదా అని ఏది అనుకోకండి గళావదిగారూ. ఆ క్లాసులోదా ఆ పొద్దు చేరిన ఒక కొత్త స్టూడెంటువాడినిదా పరిచయం చేస్తామని పట్టుకొచ్చినానను. దీనినిదా కొంచం కనిపెట్టుకొని ఉండండి, పాపం కొత్తవాడు కదా...". అని వరండాలో తలుపుచాటున నిలబడివున్న ప్రియంవద వైపు తిరిగి, "కమిన్, కమిన్. దిస్ విల్ బి యువర్ సెక్షన్. గుడ్ లక్... " అని చెప్పి వెళ్ళిపోయాడు.

ఇంతవరకు తలుపుచాటున నిలుచున్న ప్రియంవద మొహమాటంకొద్దీ లోపలికడుగు పెట్టడానికి తడబడుతున్నట్టుందేమో, క్లాసులో కూర్చున్నవాళ్ళకు బయటనుంచుని ఉన్నది అమ్మాయో, అబ్బాయో కూడా తెలియడం లేదు. సెకెండ్లు గడియల్లా నడుస్తున్నాయి. చివరకి ఏమయితేనేం అని ఆ అమ్మాయి ధైర్యం చేసుకుని స్లో మోషన్లో నాజుగ్గా, కొత్త పెళ్ళికూతురు అత్తారింట్లోకి మొదటిసారి ఎలా అడుగుపెడుతుందో అలా ప్రవేశించింది. అంతే, ఆ రోజునుంచీ ఆ క్లాసులో ఉన్నవాళ్ళందరి జీవితాలు ఫర్ ఎవర్ మారిపోయాయి. అమ్మాయిలంతా అసూయతో, అబ్బాయిలంతా ఆశతో మలమలా మాడిపోవడం మొదలులెట్టారు. అంత అందంగా ఉండే అమ్మాయిని చూసేటప్పటికి కనకారావు మొదటి అయిదునిమిషాలు ఆనందపడి, తరవాతి పది నిముషాలు మొదటి అయిదు నిమిషాల ఆనందం భరించలేక ఉబ్బసంతో ఉక్కిరిబిక్కిరిపడి చివరకి ఎలాగో ప్రాణం తెచ్చుకుని ఈ శుభవార్త రంగనాధానికి, శేషగిరికి చెప్పడానికి పరిగెట్టుకుని "బైరాగీ" సినిమా హాలు వైపు అర్జంటుగా వెళ్ళిపోయాడు. ఆ రోజునుంచీ మేడం కళావతిగారు కట్టుకునే సీ త్రూ ఫారిన్ నైలెక్సు చీరలకన్నా, ఆమె తొడుక్కునే వెరీవెరీ లోనెక్ జాకెట్లన్నా ఆవిడ చెప్పే పాఠాలకంటే కూడాఅన్ పాప్యులర్ అయ్యాయని తరువాతెపుడో కనకారావు చెప్పాడు. ప్రియంవద అజంతాశిల్పంలాగుంటుందని కూడా కనకారావే చెప్పాడు. "మరి కనకారావు అజంతా ఎప్పుడూ వెళ్ళలేదుకదా" అని మీరడగవచ్చు. కానీ అడగరు. ఎందుకంటే మీరు మంచివాళ్ళుగనక. కథ మధ్యలో చచ్చు ప్రశ్నలడగడం మీకు చేతగాదు గనక (చివర్లో అడిగినా ఫరవాలేదు). కష్టపడి (పడకుండాకూడా) కథ్రలాసేవాళ్ళంటే మీకు సానుభూతి గనక. అసలు ఆ మాటకొస్తే నేనుకూడా అజంతా వెళ్ళానా పెట్టానా! అసలు అజంతాలో శిల్పాలున్నాయో లేదో కూడా నాకు ఘంటాపథంగా తెలీదు. ఏదో కనకారావు సెలవిచ్చాడు గదా అని నేను రాసేస్తున్నాగాని... అసలు మీరు కూడా మీ మీ (కాబోయే) భార్యామణులను అవసరంకొద్దీ అప్పుడప్పుడు "ఊర్వశీ", "తిలోత్తమా" అని కింది వాటాలో వాళ్ళు వినకుండా పిలుస్తూ ( పిలిచే) ఉంటారుకదా! మీరుమాత్రం ఊర్వశిని, తిలోత్తమనూ చూశారా ఏమన్నానా? వెధవ బడాయిలూ మీరూనూ... అంచేత నేను చెప్పేదేమిటంటే, మహాశయులారా ప్రియంవదను అజంతా శిల్పంతో పోల్చడంలో కనకారావు ఏ అపచారమమూ చేయలేదు. కావలిస్తే మీరే తిలకించండి ఆ అమ్మాయిని...

కరక్టుగా అయిదున్నరడుగుల పొడుగూ, ముప్పై ఏళ్ళక్రితం కాంచనలాంటి విగ్రహమూ, బాపు బొమ్మల్లో లాంటి సన్నని పొడుగైన నాసికా, తీర్చిదిద్దినట్టుగా ఉండే సన్నటికనుబొమలూ, జీవితమంతా వాటిలోనే ఈదుతూ ఉండిపోవాలనిపించే సరోవరాల్లాంటి పెద్ద పెద్ద కళ్ళూ! మామూలు సరోవరాల్లో అయితే ఉట్టినీళ్ళుంటాయి, కానీ ప్రియంవద నయన కొలనుల్లో మాత్రం మకరందమో ఏదో ఉందనిపిస్తుందట కనకారావుకు. అలా జీవితాంతమూ వాటిలో ఈదే ఉద్దేశ్యంతో తండోప తండాలుగా వచ్చే జనాలని "ఒద్దు, చాలా లోతు, మునిగి పోతారు" అని వారించే జపాను విసనకర్రల్లాంటి గంభీరమైన కనురెప్పలూ, దొండపండులాంటి ఎర్రని లేత పెదిమలూ, అమావాస్య చీకటికన్నా నల్లని తాచులాంటి నేలనంటే జడా... అసలు ఆ అమ్మాయి ఒక్కసారి మిమ్మల్ని చూసి ఓ చిరునవ్వు చిందించిందంటే చాలు, మీ జన్మ తరిస్తుంది. అదాశోహంఅ అనేస్తారు (పందెం?). అలా నవ్వగానే వచ్చి దాసోహం అనే మీలాంటి వాళ్ళను ఏం చేసుకోవాలో తెలీక కాబోలు ఆ అమ్మాయి ఎక్కువగా నవ్వదు. అలా నవ్వక పోవడానికి ప్రాబబుల్ కారణాల మీద చాలామంది ప్రియంవదారాధకులు అప్పుడే బోలెడు థీసీసులు రాసేసి డాక్టరేటు పట్టాలు పుచ్చేసుకున్నారుట. అసలు కాలేజీలో చేరింతర్వాత ప్రియంవద రెండుమూడుసార్లు మాత్రమే నవ్విందనీ, అలా నవ్వినప్పుడు బోల్డు ముత్యాలూ గట్రా రాలాయనీ కనకారావు చెప్తాడు. అలా కింద పడ్డ ముత్యాలూ అవీ అర్జంటుగా ఏరేసుకున్న తర్వాతే టాటా, బిర్లా, దాల్మియాలు కోటీశ్వరులయ్యారని వాళ్ళంటే గిట్టని వాళ్ళంటారట. ఈ మాట కూడా కనకారావే చెప్పాడు. టాటాలూ, బిర్లాలూ ఆ సమయంలో ఆ ఊళ్ళో ఏం చేస్తున్నారని మీకు అనుమానం వస్తే కనకారావునే అడగండి. యాభై ఏళ్ళు పైబడ్డ ప్రిన్సిపాలు పరంధామన్ గారు కూడా మొదటిసారి ప్రియంవదను చూసినప్పుడు అనుకున్నారు "తను హేవిళంబిగారిని పెళ్ళి చేసుకోవడంలో కాస్త తొందర పడ్డాడేమో"అని.

"ప్రియంవదకు నడుము ఉందా లేదా" అన్న సబ్జక్టు మీద సాయంకాలం కాఫీ హొటళ్ళలో, వీధి చివర లైటు స్తంభాలకిందా ప్రతి సాయంకాలం అయిదింటినుంచి అర్థరాత్రి వరకూ జరిగే డిబేట్లలో ఆర్ట్సు వాళ్ళ వాదం ప్రకారం "ఆ అమ్మాయికి అసలు నడుమనేది లేదు" అని, "ఛ, ఛ, నడుం లేక పోవడం ఏమిటి, ఫిజికల్ గా యింపాసిబుల్. ఉంది కానీ ఛాలా అంటే ఛాలా కనపడనంత సన్నం" అని సైన్సు (అప్పుడప్పుడూ) చదివేవాళ్ళవాదం. ఈ సంగతి అటూ ఇటూ తేల్చుకోలేని వాళ్ళు మాత్రం ప్రతి ఉదయమూ, సాయంత్రమూ "ప్రియం"ను ఇంటినుంచి కాలేజీకి, కాలేజీనుంచి ఇంటికీ ఎస్కార్టు చేసేవాళ్ళు. అలా వాళ్ళు ఆరు నెలలనుంచి ప్రయత్నిస్తున్నా ఎటూ నిశ్చయించుకోలేక పోతున్నారంటే అది వాళ్ళ తప్పు కాదనుకుంటాను.

ఇక అమ్మాయిల్ని హృదయపూర్వకంగా ప్రేమించడానికి అవసరమైన

అర్హతలన్నీ మన  నాయకులిద్దరికి పుష్కలంగా వున్నాయి. ఆ మాటకొస్తే వీళ్ళ హృదయాలంత విశాల హృదయాలు  మీకెక్కడా కనిపించరు (మీ అద్దంలా తప్పించి). వీళ్ళిద్దరి హృదయాలు ఆధారంగా తీసుకునే గంధర్వులు పుష్పక విమానమూ, మన ఆర్.టీ.సీ. వాళ్ళు సిటీ బస్సులూ డిజయిను చేశారని ఓ ఆలోచనాబడి కూడా ఉంది. ఇప్పటి వరకు చెరో వెయ్యిమంది అమ్మాయిలని ప్రేమించి ఉంటారు. ముళ్ళపూడిగారు చెప్పినట్టు వీళ్ళకు సందు సందుకూ, బస్సు బస్సుకూ "స్టాండ్ బై"లు ఉండేవాళ్ళు. కనబడ్డ అమ్మాయి కాస్త కంటికి పసందుగా ఉంటే చాలు, మనసు పారేసుకునే వారు. అఖ్ఖర్లేదని ఆ అమ్మాయిలు తిరుగు టపాలో ఆ మనసు కాస్తా విసిరేసేవాళ్ళు. ఈ ఇచ్చి పుచ్చుకోవడాల్లో ఆ మనసు పాపం అప్పుడప్పుడూ చేయిజారి కింద పడి ముక్కలు ముక్కలు  అయ్యేది. అయినా నిరుత్సాహపడకుండా విసుగుచెందని విక్రమార్కుడిలాగ ఆ ముక్కల్నే మళ్ళీ తలా ఓ ముక్కచొప్పున పంచిపెట్టేవాళ్ళు. ఇలాగ సర్వమానిసీ సమానత్వమే (అంటే  అందరమ్మాయిల్నీ జాతిమత బేధాల్లేకుండా ప్రేమించడమన్న మాట) జీవితధ్యేయంగా పెట్టుకుని రంగేళీ రాజాల్లాగ జీవితాలు గడిపేస్తున్న మన నాయక ద్వయానికి ప్రియంవదను చూడగానే  మన తెలుగు (లేక హిందీ) సినిమాహీరోలకిమల్లే మొదటిచూపులోనే మతిపోయింది. అందమయిన ఆడదాన్ని చూడగానే విశ్వామిత్రుడే నత్తడం మొదలుపెట్టాడట... వీళ్ళిద్దరూ  ఎంత? క్షణం ఆలస్యంలేకుండా ఆరోజువరకూ ఎడాపెడా అరువిచ్చిన హృదయముక్కలన్నీ ఠపీమని వెనక్కితెచ్చుకుని క్విక్ ఫిక్స్‌తో అతికించి, అతుకులు కనపడకుండా విశేషణాలతో  అలంకరించి ప్రియంవద పాదపద్మాలకు సమర్పించడానికి సిద్ధమయ్యారు.

కథ ఇంతవరకు బాగానేఉంది. ఇక్కడే కాస్తమలుపు తిరుగుతుంది. పరిస్థితులు ఈ  మజిలీకొచ్చేటప్పటికి కనకారావు పక్కఊళ్ళో జరుగుతున్న "కాబోవు కవుల సమాఖ్య" వార్షిక సమావేశానికి పన్నెండోసారి ప్రెసిడెంటుగా ఆహ్వానించబడితే వెళ్ళడం వల్ల మన నాయకులిద్దరి మధ్య జరిగినవిషయాలు మనకు సరిగ్గా తెలియదు. వారంరోజుల తర్వాత తను తిరిగి  వచ్చేప్పటికి ప్రాణమిత్రులు కాస్తా ప్రాణశత్రువులుగా మారిపోయారు. వాళ్ళిద్దరినీ సమాధానపరచడానికి కనకారావు పడ్డ కష్టాలు మన సమిష్టి కుటుంబాల్లో కోడళ్ళు కూడా  ఎరగరు. అవన్నీ ఒకవేళ వివరిస్తూ కూర్చుంటే ఈ పత్రికా సంపాదకులుగారు కర్ర  పుచ్చుకుంటారేమో...

ఇజ్రాఎలు వాడు, ఓరబ్బు వాడు ఫస్టు కొట్టుకొని, తర్వాత అమెరికాలోనో, ఆఫ్రికాలోనో  రాజీపడి ఇంటికెళ్ళి మళ్ళీ కొట్టుకున్నట్లు మన హీరోలిద్దరూ కనకారావు చెప్పిన నీతి బోధలన్నీ  విని, ఊ కొట్టి, తను పెట్టించిన టిఫిన్లూ కాఫీలు స్వాహాచేసి ఇంటికెళ్ళి మళ్ళీ కలబడేవారు. వీళ్ళ గోలపడలేక యింటిఓనరు ఓ ఉదయం వీళ్ళిద్దర్నీ తరిమేస్తే, ప్రియంవద ఉండే వీధికి ఉత్తరంవీధిలో ఒకరు, దక్షిణంవీధిలో ఒకరు చెరోగది అద్దెకు తీసుకుని కోల్డువారు  ప్రకటించేసుకున్నారు. కాలేజీ క్రికెట్ పోటీల్లో రంగనాధను బౌలింగు చేస్తున్నప్పుడు శేషగిరి అంపైరింగు తీసుకుని ఎల్.బీ.డబ్ల్యూను అనఫీషియల్‌గా రద్దుచేసేవాడు. వాళ్ళ టీము  బాటింగపుడు, శేషగిరి వంతుసిక్స్ డౌనవుతే రంగనాధను అయిదు వికెట్లకే డిక్లేరు చేసేవాడు. వీళ్ళిద్దరి మూలాన వాళ్ళ కాలేజీ టీము ఆ ఏడు ఇంకా ఒక్క పోటీ కూడా గెలవలేదు.

రోజులూ వారాలూ గడిచిపోతున్నాయి.  కనకారావు ఎంతగట్టిగా ప్రయత్నిస్తున్నా వీళ్ళు రాజీకి  రావడం లేదు.

అలా అర్జంటుగా గడిచిపోతున్న బోలెడు ఆదివారాల్లో ఆరోజు ఒకటి. ఇంటి బయట  కాంపౌడులో ఈజీఛెయిర్‌లో కూర్చుని కాఫీ సిప్ చేస్తూ కూర్చున్నాడు కనకారావు. చేతిలో  ఆవేళటి పేపరుంది కానీ చదువుతున్న సూచనల్లేవు. గంట సేపయినాకూడా యింకా మొదటి పుట  వైపే చూస్తున్నాడు. పేజీ తిరగటం లేదు. భృకుటి సీరియస్‌గా ముడుచుకుని ఉంది రామాయణం  సినిమాల్లో రావణాసురుడులాగ. తీక్షణంగా ఆలోచించేస్తున్నాడే కాని ఒక్కటి కూడా  అయిడియా మంచిది రావడంలేదు. ఒకటో అరో ఒకవేళ దారితప్పి వచ్చినా నచ్చడంలేదు. పదికొట్టోస్తూంది.

ఈ తతంగమంతా గమనిస్తున్న వాళ్ళమ్మగారికి మాత్రం ఈ పద్ధతులేమీ నచ్చలేదు. చదువు సంగతి సరిగ్గా పట్టించుకో లేదని ఆమెగారి బాధ. ఆ రోజు ఇక ఏమాత్రం  సహించలేక సణగడం మొదలెట్టింది, ఓ వైపు బియ్యం చేసుకుంటూ...

"ఏవిట్రా ఆ వెధవ చదవడం నువ్వ్వానూ?  అదేమైనా క్లాసు పుస్తకమనుకున్నావా గంటకో పేజీ  చదవడానికి...  ఆ సన్నాసులిద్దరి గురించి అస్తమానం ఆలోచిస్తూ ఉన్న బుర్ర కాస్తా పాడు  చేసుకుంటే ఎలా? ముందే మన తెలివి అంతంతమాత్రం. ఏమన్నా అవుతే పిచ్చాసుపత్రి చుట్టూ తిరగలేక నేను ఛావాలి.....నా మాట విని మీ మామయ్యనడుగు, ఏదైనా మంచి ఉపాయం  చెప్తారేమో....."అన్నట్టు మర్చిపోయాను, ఆ పోపరిలాగ తగలేయి, మార్నింగు షో ఏదైనా మంచిమందేమో....." అన్నారావిడ.  'ఏంటమ్మా నీ గోల, ఆదివారంనాడు కూడా పేపరు చదవకూడదా ఏమిటి..... ఇంకొక  కప్పు కాఫీ యివ్వు, నీ మాట వింటా. లేకపోతే పేపరు సాంతం చదివేదాకా ఇక్కణ్నించి  కదల్నంతే...' అని కాసేపాగి 'ఒక్క కప్పు కాఫీ అయితే పేపరూ, రెండు కప్పుల కాఫీ ఇస్తే వాళ్ళడమూ చేస్తా' నన్నాడు.

అంత ఘోరంగా బ్లాక్‌మెయిల్‌కు ఒడికట్టిన సుపుత్రుడి మీద కాస్త కోపంవచ్చినా మార్నింగ్ షో  మీద మమకారంవల్ల లొంగిపోక తప్పలేదు. గొణుక్కుంటూ మెల్లిగా వంటింటివేపు దారి  తీసిందావిడ. న్యూస్ పేపరు రెండో పేజీ తిరిగింది.

మర్నాడు మధ్యాహ్నం కళావతిగారి క్లాసు మధ్యలో శేషగిరికీ, రంగనాధానికీ ఒకేసారి వాళ్ళ నాన్నార్ల దగ్గర్నించి టెలిగ్రాంలొచ్చాయి. అర్జంటుగా ఊరికిరమ్మనీ, రాకపోతే తమతమ  ఆస్థిపాస్తులన్నీ ఇథియోపియా దేశానికి ధారాదత్తం చేస్తామనీను... చేసేదిలేక ఇద్దరూ ఆ  సాయంత్రం రైలుకే వెళ్ళిపోయారు క్వెశ్చన్ మార్కు మొహాలు పెట్టుకుని.

మంగళవారం ఉదయం తొమ్మిది గంటలకంతా కాలేజీ కాంపౌండులో చెట్టుకింద ఓ చిన్న ఆఫీసు  పెట్టాడు కనకారావు, ఆ కుర్చీ, బల్లా, బోర్డుతో సహా... "కాలేజీ క్రికెట్ టీం బెనిఫిట్ కోసం  లాటరీ" అని బోర్డుమీద రాసుంది. టికట్టు ధర రూపాయి. ఫస్టు ప్రైజు వంద రూపాయలు, సెకండు ప్రైజు"తొంభై తొమ్మిదీ", థర్డు ప్రైజు "జీవితాంతం కాలేజీ క్రికెట్ టీముకి లాంగు వికెట్ కీపరూ" అని తెలిసేటప్పటికి జనం విరివిగా కొనేశారు టిక్కట్లు, తలా రెండు, మూడు  చొప్పున. బుధవారం సాయంత్రానికంతా అయిదువేల రూపాయలు జమ అయ్యాయి ప్రైజులు పోగా. కాలేజీ చరిత్రలోనే బెస్టు లాటరీ!

ఆ సాయంత్రం ఆ డబ్బు తీసుకెళ్ళి వాళ్ళ మామయ్యకిచ్చాడు. అది తీసుకుని ఆయన  కనకారావును మళ్ళీ కనపడమని చెప్పి ఏదో పనిమీద తను ఢిల్లీ వెళ్ళిపోయారు. తర్వాత రెండు  రోజులూ ఎలా గడిచిపోయాయో కనకారావుకు గుర్తులేదు. శనివారం ఉదయం ఏడు గంటలప్పుడు తలుపు దబదబా తప్పడవుతోంటే తెరిచాడు ఎవరా అని.....  అయిదు వందల మీటర్ల హర్డల్స్ రేసు అప్పుడే పూర్తి చేసిన పీ టీ ఉషా కన్నా విపరీతంగా ఆయాసంతో ఉక్కిరి  బిక్కిరవుతూ గోడనానుకుని నీరసంగా గడప దగ్గర చతికిల పడున్న శేషగిరి కనపడ్డాడు. అయిదు నిమిషాల వరకూ నోట్లోంచి మాట రాలేదు. కనకారావిచ్చిన గ్లాసుడు నీళ్ళు ఒక్క  గుటికలో మింగేసి చివరకు ఎలాగో తేరుకుని... "ప్రియంవదా వాళ్ళు యిల్లు ఖాళీ చేసినట్టు మాకు చెప్పలేదెందు"కని నిలదీశాడు. ఆశ్చర్యపోవడం ఈ సారి కనకారావు వంతయింది. "అదెలా..... ఎవరు చెప్పారు? నిజంగానే? లేకపోతే ఊరికే కోస్తున్నావా? ఏప్రిలు ఫూల్సు డే  ఇంకా నెల రోజులుందని తెలుసా....."

"కొయ్యడంలేదురా కవిగారూ, నిజంగానే. నీ వందరీపాయలప్పు తీర్చినంతొట్టు.....కావలిస్తే నీ కళ్ళతోనే చూద్దుగాని పద....." అంటూ బయటకు కదలబోతుంటే రయ్యి మంటూ తుఫానులాగ  రంగనాధనొచ్చాడు లోపలికి, వగరుస్తూ. కారణమేంటో చెప్పకుండానే అర్థమయిపోయింది కనకారావుకు. తను గబగబా డ్రెస్ చేసుకున్న తర్వాత, ముగ్గురు మస్కటియర్సూ కలిసి బయలుదేరారు ఈ మిస్టరీ అంతుతేల్చడానికి. ప్రియంవదావాళ్ళ పక్కింటి-

వాళ్ళనూ, ఎదురింటివాళ్ళనూ చివరకు వాళ్ళింటి ముందర ఫుట్‌పాత్ మీద కూర్చునే బిక్షగాడినీ, పోస్ట బంట్రోతునీ అందర్నీ వేధించి రెండు గంటలు తర్వాత తెలుసుకున్నదిది. ఆ గురువారం సాయంత్రం కేంద్ర ప్రభుత్వం వాళ్ళ దగ్గర్నించి ప్రియంవద నాన్నగారికి టెలిగ్రాం వచ్చిందిట..... ఆంధ్ర ప్రదేశ్‌లో అంతత్వరలో తన కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేసినందుకు సంతోషిస్తూ తాము ఆయనగారిని ఢిల్లీకి బదిలీ చేస్తున్నట్టూ, సోమవారం నాటికంతా వచ్చి డ్యూటీలో చేరకపోతే నికోబారుకు ద్వీపాంతరం పంపింతేస్తామనీనూ..... శుక్రవారం సాయంత్రం ప్లేన్లో ఢిల్లీ వెళ్ళిపోయారట ప్రియంవద వాళ్ళు.

"అన్నట్టు, మీ ఇద్దరికోసం ప్రియంవద ఇది వదలివెళ్ళిందండీ" అంటూ పక్కింటాయన ఓ పార్సిలందించాడు రంగనాథం, శేషగిరిలకు.

ఏమిటా అని విప్పిచూస్తే అందులో ఇంకో చిన్న ప్యాకెట్లున్నాయి. అవి ఆర్నెల్ల క్రితం ప్రియంవద పాదపద్మాలకు తమర్పించుకున్న బహుమతులు. ప్రేమభరిత హృదయాలు. పాపం, ఎవరూ తెరిచి చూసిన సూచనలు కూడా లేవు ఆ ప్యాకెట్లమీద. నెమ్మదిగా మొహంమొహం చూసుకున్నారు మిత్రులిద్దరూ.

కాస్త అవమానం, కుంచెం ఎబ్బెట్టూ, కొంత సిగ్గూ. చివరగా పశ్చాత్తాపంతో కూడిన భావాలు ఇద్దరి కళ్ళల్లో ఒకేసారిగా మెదిలాయి. ఇద్దరూ హ్యాండ్ షేక్ చేసుకుంటోంటే కనకారావు తన శకుని మామగారికి మనసులోనే జోహార్లందింతుకుని, "బైరాగూ థియేటర్లో కొత్త మార్నింగ్ షో ఆడుతోంది, బోల్డుమంది అమ్మాయిలొస్తీరు, పదండి ఆ హృదయ పాకెట్లు పట్టుకుని, ఒకవేళ పనికొస్తాయేమో....." అన్నాడు.

ఆ తర్వాత వాళ్ళ కాలేజీ క్రికెట్ టీము మ్యాచ్ కూడా ఆ ఏడు ఓడి పోలేదని పాఠకులకు వేరే చెప్పనవసరం లేదనుకుంటాను.

*Answer to December 1992 Question of the Month*

*Q: Q: What is the least destructible part of your body?*

*A: The hai.*

*K.V. Rao*

*January 1993 Question of the Month:*

*Q: Which city in USA has the highest number of FBI Agents?*

*(Answer in the next month's issue.)*

**LAKSHMI VADAPALLI, M.L**

Board Certified in Internal Medicine

* SPECIALIZING IN DIABETES *

New Patients Always Welcomed

Accept Co-Med, Medicare, Pru-Care, Healthways

**(908) 821-0873**

**1950 Highway 27**
**North Brunswick, NJ 08902**

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available

**SUNIL V. KOPPAR**

(Certified Public Accountant)
(New York & New Jersey)

* Accounting Services for New & Established Business
* Tax Services - Planning, Return Preparation for Businesses & Individuals, Representation in Tax Audits
* Financial Statement Preparation & Certification
* Computer Accounting System - Installation, Training & Support
* Top Notch Experience, Quality Service, Competitive Rates

**Please Call: (908) 679-0479**

## "THIS IS WHAT YOU WILL BE WHEN YOU GROW UP"

**-Rajita Bhavaraju**
**Lancaster, PA**

During my sophomore year of college, I was excited that I had finally chosen a major and minor that I derived pleasure and fulfilment from. So what happened when I went home for spring break and told several of my family's close Indian friends that I had declared a sociology major with an anthropology minor? One chemist said to me, "So what can you do with those?" While a Ph.D. in biochemistry sarcastically remarked, "So, can you explain to me what exactly sociology and anthropology are?" On the more subtle side, one electrical engineer just let out a good "Ha!" He of course, could tell by the scowl on my face, that I was not as amused as he was. Have I done something wrong? After all, sociology and anthropology are legitimate courses of study, aren't they?

I will admit that ever since I was young, I had wanted to hold a variety of occupations. When I mentioned to an adult who asked me "What do you want to be when you grow up?", to receive a good deal of praise, the answer had to be either, "A physician" or "An engineer." If I had answered a social worker, teacher, or musician, I was told to be more ambitious.

The fact of the matter is that children will do what they receive the most approval for. Since many Indians have achieved both monetory success and prestige due to hard work in the scientific fields, culturally, Indians feel that these fields can include the only suitable occupations for any 'respectable' individual. The fine arts are occasionally accepted as suitable, but only for the extremely talented, otherwise, the arts are considered a waste of time.

Yet, I do not claim myself to be an Indian-American young adult, who was never prone to cultural influences. At one time, I too went the 'pre-med' route and was a biology major. However, I simply found sociology to be more fascinating, and realized biology and medicine were not my intended fields. My father, the electrical engineer, has approved my choice, as well. On the contrary, it saddens me when I see Indian-American peers of mine who get caught in a major that is not enjoyable for them because of the cultural pressures surrounding them. I commonly hear parents say that they will not continue to pay a student's tuition at a private institution, because their child is not persuing a worthwhile field of study and, therefore, will not get a good job. A more common sight is the student who thinks that he or she is enjoying a field that was never intended to be for the student, and this is due to the approval that one receives from his or her parents and community.

Unfortunately, much of the hard working Indian community, both in India and in America, have failed to see that success does not have to be measured by how much money one earns. It is fairly evident through much that we witness in the media today, that wealth does not equate to happiness. The community has also failed to see that students of the 'liberal arts' are not slackers. Though science majors spend much time in the laboratory, others spend time researching, writing and communicating. Another problem that arises is in the attitude that is carried by Indians that have emigrated to this country. Since many Indians possess bachelor's and master's degrees, those without college degrees are looked down upon. But, even though we would be nowhere without Marie Curie, Louis Pasteur and Carl Sagan, those individuals could not have made it without their local butcher, sanitaiton worker, and even a bit of entertainment from some playwright!

Let there be no misunderstanding that all Indians are hopeless because of their thinking. Indians speak about fitting into their communities; what better way than to show the variety of skills that our people possess to place us into different realms of society. If there is a true budding doctor or engineer out there, then that individual should be allowed to flower. But we must not dismiss all of the future pilots, social workers, teachers, dancers, and poets as weeds.

---

The above essay won a SECOND PRIZE in the competition held by TANA on the occasion of the Youth Conference, 1992. TFAS congratulates Rajita Bhavaraju for her win and we wish her many more achievements in future.

================================

If you disagree with someone, disagree politely - after all, both of you may be wrong.

- Collected by K. Prabhakar, TFAS Life Member

================================


### వృద్ధులకు ఆహ్వానం

బాధ్యతలు తీరి, విశ్రాంతి తీసుకోదలచిన వృద్ధులకు, వృద్ధదంప-తులకు అంతర్జాతీయ ప్రమాణాలతో అన్ని వసతులు, హంగులతో, సకల వైద్యసదుపాయాలతో ఏర్పాటుచేసిన పునర్నవం లో ప్రవే-శానికి ఆహ్వానిస్తున్నాం.

| వసతులు | డిపాజిట్టు | నెలసరి |
|---|---|---|
| Dormitory | డా. 500 | డా. 50 |
| Semi-Private | డా. 750 | డా. 75 |
| Single Room | డా.1000 | డా.100 |

వివరములకు:

పునర్నవం, పిన్నమనేని పాలీ క్లినిక్, సిద్ధార్థనగర్, విజయవాడ - 520010, AP, India, Phone: 474150, 470100.

CALL RAO AND UDESHI ASSOCIATES

FOR

LIFE INSURANCE

HEALTH INSURANCE

CHILDREN EDUCATION

DISABILITY INSURANCE

MORTGAGE INSURANCE

CALL RAO AT (908)-238-4458

UDESHI AT (908)-297-5908

**FIND OUT SOMETHING YOU'VE NEVER KNOWN ABOUT YOUR MUTUAL FUNDS: HOW THEY'VE DONE FOR YOU.**

Our new Mutual Fund Evaluation Service can show you how your mutual funds are *really* doing. Just answer a few questions about your funds, and you'll receive a personalized report revealing your approximate rate of return, including the effect of every transaction. It's something you won't find on most mutual fund statements. Or learn from any other single source.

Our objective month-end data (from CDA Investment Technologies, Inc.) will also show you whether you're exposed to more risk than you'd like—or less than you're willing to take.

The service covers over 2100 funds. And it's free. Call the number below and ask for your personalized evaluation.

**CALL (800) 457 - 5646**

**SHEARSON LEHMAN BROTHERS**

You can get there from here.℠

AMERICAN EXPRESS

Evaluations may be prepared only for current shareholders of a registered mutual fund. ©1992 Shearson Lehman Brothers Inc. Member SIPC.

**MATRIMONIALS..JANUARY 1993**

**F92114803** From Telugu Brahmin Professional Boys, non-Srivatsa for sister, fair, slim, good looking, 5'1", 24 yr. Dentist. Enquiries to Dr. Lalitha N. Kothuri, 655 S. Fair Oaks Av. #J113, Sunnyvale, CA 94086.

**F92124902:** Sister seeks alliance from Andhra Brahmin boys, US/India for sister, 28 yrs. M.Com., ICWAI in India. Pl.Cl.(908) 422-9136 or w.t. Lakshmi Mallela, 322 Willowbrook Dr. No. Brunswick, NJ 08902.

**F92125002:** By parents for their daughter, aged 25, 5-5½", slim & beautiful, doing Ph.D. in microbiology in the US. Telugu Doctors and engineers US/India w.r.t following address.

**M93013101:** Brahmin Medical Graduate 26 yrs, 5'4" invites alliance from a Graduate Brahmin Girl 20 - 25 yrs. US Citizen, Contact: 510-486-1227.

*******************************

Address for Correspondence: 1 Woodlake Drive, Piscataway, NJ 08854. When responding to this address please send us the particulars of the respondent to be sent to the advertiser. **Please note that TFAS, TJ or any of its members are not responsible for any consequences arising out of this column.**

*******************************

For members of TFAS of good standing (for their immediate family like brothers, sisters daughters and sons) the matrimonial ad appears three consecutive times free of charge. If they would like to continue the ad for three times in a batch a written request has to be made. This is only to avoid repetition for a longer period of time. For non-members, the ad donation is $5 per insert. **We request the members not to insert on behalf of not-immediate family members. Please request them to become members.**

*******************************

**Coding: 1st ltr. M or F. Next two digits: Month in which the ad appeared first. Next two digits: Serial Number, Next digit: No. of times appeared.**

*******************************


Dr. Vijaya Radhakrishna, M.D., F.A.A.P.
announces with pleasure
the association of
Dr. Subramanyam Ganti, M.D., F.A.A.P.
in her Pediatric Practice
on July 6th, 1992

155 Stelton Rd.
Piscataway, NJ 08854
(908) 752-8442

Williamsburg Commons
Aver Court Bldg. 8B
East Brunswick, NJ 08816
(908) 390-7552






and no investment opportunities such as these, for NRIs.

Bank of Baroda offers you various investment opportunities with HIGH RETURNS and SECURITY.

FCNR Accounts
1. Deposit can be kept in currency of your choice i.e. US $, UK £, DM, Jap ¥
2. Deposit will be free from fluctuations in the rate of exchange.

NRE Accounts
1. Interest rate up to p.a. for deposits depending upon the period of deposit.
2. Various schemes available to suit individual needs.

• Loan/Overdraft facility can be availed of • Tax benefits available • No ceiling on investment amount • Deposit/Interest fully repatriable.

Bank of Baroda also offers portfolio management services to enable NRI's to make investments in India.

For further details please contact:
Bank of Baroda
(A Government of India Undertaking)
1 Park Avenue, New York, N.Y. 10016 U.S.A. Tel. No. 212-578-4550

NRI Services

# "I couldn't go to an Ivy League School. But I want to make sure my children do!"



## Introducing ANZ Grindlays **Children's Graduate Plan**

As a parent, it's your dream to send your children to the best School. But you know how expensive education in an Ivy League School is - a professional course in management, medicine, engineering or law can cost you upward of $ 40,000 a year.

### Tax benefits and rapid growth

Now ANZ Grindlays Bank can make your dream a reality. With Children's Graduate Plan. A unique savings plan which offers the added advantage of tax exemption.

The plan works under the provisions of the Uniform Gifts to Minors Act (UGMA). You can gift up to $ 10,000 each year per parent, to each of your minor children. Your gift to your child is free from US Gift Tax. When combined with the high returns of an FCNR deposit, the growth opportunity created is a benefit available only to NRIs.

### Choose your own savings program

Depending on your income, you can decide on how much you want to save every year. Your deposit will be placed under the FCNR program of RBI. This way, your savings earn very high returns, plus, you also save on taxes.

This excellent opportunity comes to you from ANZ Grindlays Bank, India's first and largest foreign bank, offering a range of products and services tailor-made for NRIs.

Discover ANZ Grindlays Children's Graduate Plan. And let your NRI status work to your children's advantage.

*These deposits are offered under the Foreign Currency Non Resident Deposit Plan of the Reserve Bank of India, and are subject to the rules and regulations governing these deposits.*

*The deposits are not insured by FDIC or any other deposit insurance corporation in the USA.*

**Talk to Mr. Anil Chaturvedi, Vice President and Senior Representative or Mr. Suresh Kumar, Asst. Vice President and Representative, before you decide on your next savings plan.**

# CALL 1-800-6767-NRI

For more information, mail this coupon.

"I want to make sure I can afford to send my children to an Ivy League School. Please rush my free ANZ Grindlays Children's Graduate Plan Information Package."

(Please fill in capital letters)

Name: ____________________

Address: ____________________

City: __________ State: __________ Zip: __________

Telephone (Day): __________ (Home): __________

Please mail to: Mr. Anil Chaturvedi, Vice President & Senior Representative (Americas), ANZ Grindlays Bank, 120 Wall Street, New York, NY-10005, USA. Tel.: (212) 820-9800/1-800-6767-NRI

**ANZ Grindlays Bank**
Non Resident Indian Services

120, Wall Street, New York, NY – 10005, USA. Tel.: (212) 820-9800/9107 9112/9132/9133/9134/1-800-6767-NRI.

Ogilvy & Mather Direct 3362

# "C" Your Way to Long Life

**V. Vemuri, Pleasanton, CA**

Surveys have found that approximately every other American adult uses vitamin supplements occasionally, and every one in four uses them daily. Vitamin C is the most common among the supplements.

Scientists have so far identified 13 organic substances that are commonly labelled vitamins. Most important among these are vitamins A, B6, B12, Biotin, C, D, E, Folic acid, K, Niacin, and Pantothenic acid. These substances play a vital role in keeping the human body in good working order. Some of these substances are produced within the body. Vitamin D, for example, is manufactured within the skin during exposure to sunlight. Vitamin K, biotin and pantothenic acid are produced by the bacteria in the intestines. All other vitamins must be ingested. Without an adequate and regular supply of these vitamins, the body gets sick. But getting sick with a vitamin shortage is a thing of the past.

Today's vitamin problems are mainly due to their excessive use and misuse. Vitamin E has been popular due to its putative power to enhance sexual performance. In fact it seems that E is necessary to maintain normal fertility in lab animals. But we are not sure whether the same is true for humans. Many believe that vitamin A is a rejuvenator only because its close chemical relative Retin-A can give wrinkled, mottled skin a youthful glow.

Three of the vitamins, C, E and beta carotine, the chemical parent of A, are known as antioxidants. These are capable of neutralizing the toxic molecules, known as oxygen-free radicals. Although these "free radicals" are by-products of normal metabolism, they are also created by exposure to environmental agents like sunlight, X rays, ozone, tobacco smoke, and car exhaust fumes. Many believe that neutralizing free radicals is a first step toward conquering diseases and aging.

Indeed, a 1992 study by the UCLA School of Public Health appears to confirm a longstanding claim made by Nobel laurate Linus Pauling that large doses of vitamin C do play a significant role in reducing cardiovascular diseases and death. The research, headed by James E. Enstrom, also noted that high levels of antioxidant vitamins also reduce the rsik of arteriosclerosis (hardening of the blood vessels).


Livingston Pediatrics
(Limited to infants children & adolescents)

RAMALAKSHMI YERRAMILLI M.D.

By Appointment

345 Livingston Ave.
New Brunswick
NJ 08901
(908) 246-7171

85 Brunswick Wood Dr.
East Brunswick
NJ 08816
(908) 238-6644

**Weekend and Evening Hours Available**

**KAMALA**

*Food & Spices of Asia*

251 FRENCH STREET (ROUTE 27)
NEW BRUNSWICK, NJ 08901

**(908) 246 - 8262**
**Y.S. MURTHY**

* Full line of Indo-Pak & West Indies Groceries
* Jewelry, Semi-Precious Stones, Crystals
* Full range of video movies in Telugu, Hindi, Tamil, Malayalam, Kannada and Bengali
* Fresh Vegetables on Tuesdays & Fridays

**************************************************

**Please bring this AD and get 10% of your bill donated to a temple of your choice.**

**************************************************

**Open Seven Days A Week**
**Rain or Shine**
**9:00 AM to 8.30 PM**
**Free Parking on Big Daddy Parking Lot**
UPS Shipped on Mail Orders

# నాగదేవుడు

కె.సరోజ Scarborough, Canada

అది అక్టోబరునెల. ఫాల్ సీజన్ ప్రారంభసూచనగా ఆకుపచ్చటి చెట్ల ఆకులన్నీ పెళ్ళికి వచ్చిన పెద్దింటిబిడ్డ గంటకో రంగు పట్టుచీర మార్చినట్లు తమ ఆకుపచ్చదనాన్ని వదలి పసుపూ, కనకాంబరం రంగులుగా మారి వింతశోభతో ఆహ్లాదంగా వున్నాయి.

ప్రొద్దున ఎనిమిదిన్నరకల్లా భర్త నరేశ్‌ని ఆఫీసుకూ, కొడుకు పవన్ని స్కూల్‌కి పంపి కూతురు మంజీరను"మరి కాసేపు నిద్రపోవే పాడుపిల్లా " అని విసుక్కుని ఆ తర్వాత తనేం చేయాలో తోచక, తోచినా ఒళ్ళువంగక పంచరంగుల రామచిలుకల్లా వున్నా రమణీయమైన చెట్లు ఆకులవంక గ్లాస్ విండోలోనుండి తదేకంగా చూస్తోంది మృదుల.

ఇంతలో ట్రింగ్ - ట్రింగ్‌న ఫోనురింగైంది. హుషారుగా రిసీవరు తీసుకొంది. "హల్లో! మృదులగారు నేనండి సుమతిని. మీరు బ్రిటన్ నుండి యిక్కడికి రావటం నిజంగా మా పూర్వ జన్మ సుకృతం. మీరొచ్చేంత-వరకు ఈ టొరంటో మహానగరంలో ఏ తెలుగువాళ్ళు ఏ మూలనున్నారో తెలిసింది కాదు సుమా! మీరొచ్చాక తెలుగువాళ్ళందర్ని కలిపి ఏకత్రాటి మీద నడిపిస్తున్నారు. నిజంగా ఈ రెండేళ్ళనించి మీరు మన టొరంటో తెలుగు ప్రజలకు చేస్తున్న సాంఘిక సేవ అమోఘం. నిన్న మీరు ఏర్పాటు చేసిన దీపావళి గెట్‌టుగెదర్ అద్భుతం. మీలాంటి గొప్ప ఆర్గనైజరు మా కళ్ళముందుండటం మా అదృష్టం. త్వరలో తెలుగువాళ్ళందరం కలిసి మీకు పూలదండలతో సన్మానం చేస్తే బాగుంటుందనుకొంటున్నాను. యిక్కడి తెలుగు ప్రజలు మీకెంతైనా రుణపడివున్నారు" సుమతి ఫోను పెట్టేసింది. ఒక్క క్షణంలో ఫోను మళ్ళీ రింగైంది. ఓ వకుళ గంటసేపు మృదులా స్తోత్రం చేసింది. ఆ తర్వాత ఓ రాగిణి సహస్రనామార్చన చేసింది. ఆ తర్వాత ఓ కామిని అష్టోత్తరం.....అట్లా ఫోను చేస్తూనే వున్నారు విసుగులేని నారీమణులు. అప్పుడప్పుడు చిన్న బ్రేక్. తర్వాత ఒకటే, అరా పురుషపుంగవులు కూడా ఫోన్లు చేసి మృదులను మునగ చెట్టెక్కిచ్చేవాళ్ళు - తాడి చెట్టెక్కించేవాళ్ళు.......ఓహ్.

మృదుల ఆనందానికి అవధుల్లేవు. అవును మరి నాలో ఏం లోపాలు లేవుకదా! నన్నెందుకిష్టపడరూ! చచ్చినట్లు ఇష్టపడతారు. బ్రిటన్‌లో అయితే...అందరూ వెధవలు అందరూ 'తన' అందాన్ని చురుకుతనాన్ని చూసి ఈర్ష్య పడేవాళ్ళు అబ్బా! యిక్కడ తన ప్రతిభను త్వరగా గుర్తించారు. కెనడాకు జై! టొరంటో తెలుగువాళ్ళకు జై! అనుకుంటూ భుజాలెగరేసింది.

మృదుల బ్రిటన్‌లో పదేళ్ళు వెలగబెట్టింది. అక్కడ తెలుగువాళ్ళు ఎక్కువమంది లేకపోవటంతో టొరంటో ఎయిర్‌పోర్టులో దిగీదిగకముందే (ఒక కాలు ప్లైట్‌లో వుండగానే) తెలుగువాళ్ళ గురించి తెల్సు కానీ ఫోన్లుచేసి హోటల్‌కి రాగానే మరికొందరికి ఫోన్లు చేసి...తనను తాను పరి-చయం చేసుకొని ఆ తరవాత వీలైనంతమందిని వీలైనంతవరకు భట్రాజుగాడి బాబులా పొగిడింది. ముఖం ఎదురుగా అవసరం లేకపోయినా పొగడటం-లోనూ, ముఖం అటు తిప్పగానే అవసరం లేకపోయినా తెగడటంలోనూ మృదుల పి.హెచ్.డి. చేసింది, ఏ యూనివర్శిటీకి వెళ్ళకుండానే. ఆమె అందరిని పొగడటమే కాక అందరూ ఆమెని తిరిగిపొగడాలి. లేకపోతే అడిగి మరీ స్తుతించుకుంటుంది. దీపావళి సెలబ్రేషన్ తర్వాత ఆమెని పొగడని ఒకరిద్దరు అమాయకులకు ఫోన్లు చేసి దుమ్ముదులిపింది. పాపం వాళ్ళకి నోటవెంబడి మాటరాక ఊపిరాడక చేతిలోని ఫోన్లు ధన్‌మని జారిపడి రెండుముక్కలవటంతో, ఆరోజు సాయంత్రం వాళ్ళ వాళ్ల చీరల చేతుల్లో ముఖం వాచేలా చీవాట్లు చెప్పుదెబ్బలూనూ.

"మృదులగారంటే చాలు ఎంత బాగుంటుందీ! ఆవిడ మంచి కంపెనీ " అని ఒకరూ... " బాగా ఆడుతుందని " యింకోరు. "ఇందిరాగాంధీ తర్వాత చెప్పుకోదగ్గ వ్యక్తి ఈవిడే " అని ఒకరు..." ఎప్పుడూ నల్ల జాకెట్టేనా! ఏ చీర కట్టుకున్నా అదేనా! యింకో జాకెట్టు కొనుక్కో కూడదూ! మైక్రోవేవొవెన్‌లూ, డైమండ్లూ కొంటారుగా! అని ఎగతాళి చేసినా ఏమి అనుకోదూ! పైగా నవ్వుతుంది. ఆవిడంటే సరదా! సరదా! భేష్, ఎక్సలెంట్ " అని మరొకరూ. ఈవిడిక్కడికి మన తెలుగు జాతికి ఎనలేని సేవచేస్తోంది. ఆవిడ్ని పిలవక పోతే ఎట్లా! అని ఒకరూ! అమ్మో! ఉగాది దీపావళులకి ఆవిడ అరవై కుటుంబాలకి ఫోన్లు చేసి చెప్పింది. అటువంటి దొడ్డమనిషిని పిలవకపోతే ఎట్లా అని ఒకరూ ఆమెకు అర్థం లేని ప్రత్యేకతను(వండిపెట్టి మహంకాళికి నైవేద్యం పెట్టినట్లు) మరికొన్ని ప్యాక్ చేసి యివ్వడం చేస్తూనే వున్నారు.

అసలే కోతి, పైగా నిప్పులు తొక్కిందన్నట్లు, అసలే తిండి పిచ్చికల మృదుల అదో సాకుగా తీసికొని ఎవరింటికైనా వెళ్ళింది మొదలు వచ్చేవరకు తింటూనే వుంది. ఓసారి పొగడటం రెండు లడ్లు నోట్లో వేసుకోవడం. ఆమె పొగడ్త విలవ రెండు లడ్లు. బజార్లో కొంటే వాటి ఖరీదు ఒక డాలరు. మరోసారి పొగడటం, నాలుగు బొబ్బట్లు లాగించటం. యింకోసారి పొగడటం, చక్రపొంగలి మింగేయటం.

చంటిపిల్లలకు ఆకలేస్తోందని గంటకోసారి అన్నం-సాంబారు కలిపి అమంజీరా అన్నం తింటావా! అంటూ ఆ అన్నం పట్టుకొని ఆ పిల్ల చుట్టూ ప్రదక్షిణం చేస్తూ అది నోట్లో వేసికోవటం. ఇది మాములై పోయిందామెకు. కొడుకు పవన్ కూడా ముమ్మూర్తులా తల్లి పోలికలు పుణికి పుచ్చుకున్నాడు. వాడు అస్తమానం ఘటోత్కచుడి పోజులోనే వంటాడు. ఆ తల్లీ కొడుకుల తిండి పురాణం చూసినవాళ్ళెవరైనా "వియ్యాలవారి విందూ...విందైన వంటకంబూ" పాట గుర్తు తెచ్చుకొని నవ్వుకోకమానరు.

మృదుల మొగుడు పుత్త మమ్మీగాడు. భార్య నోటినేమాత్రం కంట్రోల్ చేయడానికి ప్రయత్నించడు. అట్లా గడిచింది కొంతకాలం.

టొరంటో కొత్తగా వచ్చిన కౌశిక్ తెలుగువారి వనభోజనాలకి వెళ్ళటం జరిగింది. కౌశిక్ డైరెక్ట్‌గా ఇండియానించే వచ్చాడు. కౌశిక్ బాగా మాట్లాడే రకం. యింక మృదుల అతని వెంటబడి వెంటబడి జోకులు వెయ్యటం నవ్వడం, అంతవరకు సజావుగానే వుంది. కౌశిక్ ఫామ్లీ రాగానే తెలుగువారి గురించి చెప్పి అందరిని మాట్లాడమన్నాడు. ఆ లిస్టులో మృదుల కూడా వుంది.

కౌశిక్ భార్య పేరు రమ. ఆమెకు స్నేహితులు ఎప్రిషియేట్ చేసే వాళ్ళ అంటే తగని ఇష్టం. నల్లనివన్నీ నీళ్ళు, తెల్లనివన్నీ పాలు అనుకొనే రకం. సున్నిత మనస్కురాలు. అందుకే మృదుల మృదువైన మాటలని పొగడ్తలని ఆసక్తిగా వినేది. వినే చెవులున్నాయంటే చాలని చీటికి మాటికి ఫోను చేసేది మృదుల. "రమా! నువ్వూ నేనూ ఒకటే" అనేది. ఒకరోజు ఫోనుచేసి...సాయంత్రం మీ ఇంటికొస్తున్నాం. కంఫర్టర్, ఒక ఫ్రైఇంగ్ పాను వున్నాయి. మీకు కావాలంటే వాడుకోండి, లేకపోతే అవతల పారెయ్యండి అని మా ఫ్రెండు వదిలేసి వెళ్ళింది. ఎవరైనా కొత్తగా వస్తే యిద్దామని వుంచాను. ఈ దేశంలో అట్లా తీసుకోవటం తప్పుకాదు రమా అన్నది మృదుల. రమ భర్త నడుగింది. పర్వాలేదులే. ఆ మృదుల మంచావిడేగా, యివ్వమనులే అన్నాడతను.

ఆ కంఫర్టర్, ఫ్రైయింగ్ పాన్ తీసుకొని రమ ఇంటికి వచ్చింది మృదుల. అంతేకాకుండా ఆవంద డాలర్లిస్తాను, మీ అవసరానికుంచుకొండి. మీవారికి ఉద్యోగం రాగానే యిద్దురుగానిలె అంది. వద్దన్నది రమ కానీ...మళ్ళీ ఇచ్చేదే కదా! వద్దంటే ఆమె ఫీలవుతుందేమో అనుకుని యాభై యివ్వండి చాలునంది. మృదుల మాటలకే పొంగిపోయిన రమ మృదుల కూడా తనలాంటి నిష్కల్మష హృదయురాలే అనుకుని తెగ సంబరపడిపోయింది. ఇల్లలకగానే పండగకాదు అనే విషయం అక్షరాలలో రమకు స్ఫురించలేదు. అలా మరికొన్ని నెలలు గడిచాయి.

క్రొత్త సంవత్సరం ప్రారంభమైంది. "ఉగాది గెట్‌టుగెదర్‌కి ఒక్కొ-

క్కళ్ళు ఒక్కొక్క వంట చేయాలి " అని ఫోను చేసింది మృదుల. ఉగాది రోజు అందరూ కల్సుకోవటం, యధావిధిగా భోజన కార్యక్రమం ముగిసాక సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభమైనాయి. అవి ముగిసింతరువాత భాషాప్రవీణ పాసైన రమను తెలుగు క్లాసులు ప్రారంభించమన్నారు పెద్దలు.

రమ ఒక లిఖిత పత్రికను అక్కడి ఆంధ్రులకు ఉచితంగా అందచేస్తోంది. ఆమె దానికి ఆనరరీ ఎడిటర్ కూడాను. ఆమెకు తెలుగుభాషంటే ఎనలేని ప్రీతి. పలువురు రమని ప్రశంసించారు.

ఎంతోమంది మృదుల ప్రయోజకత్వాన్ని పొగిడారు. మర్నాడు మృదుల భజంత్రీలందరూ ఫోన్లుచేసి మృదులను పొగడటమే కాక, ఆమెకు తగినవిధంగా సత్కారం జరగలేదని, ప్రముఖులందరూ క్రిందటిసారి ఆమెను ప్రశంసించలేదని ఆమె ప్రాముఖ్యతను ఒక మెట్టుదించేసినందుకు తమకు విచారంగా వుందని, ఈ గొప్పతనం ఆమెకు మాత్రమే చెందాలని మృదుల మీద సానుభూతి వర్షం కురిపించారు. దాన్తో ఆమె మరో మెట్టు పైకెక్కి తనంత గొప్ప వ్యక్తి దేశంలో లేదని నోటికొచ్చినట్లు మాట్లాడ సాగింది. రమ అంటే అసూయతో దహించుకు పోసాగింది మృదుల మనస్సు.

నిజానికి రమ అందమైన వాళ్ళలో తీరిక. మృదులలో 'అందం' కంచుకాగడాతో వెదికినా మృగ్యం. ఆమె అపురూప సౌందర్యవతి, సుగుణాలరాశి, దానకర్ణి...తనలో ఏం లోపాలు లేవు. అపర అన్నపూర్ణ. సృష్టిలోని అందాల్ని, మధురిమనూ మూసపోసి భగవంతుడు తనను సృష్టించాడు. తను లేని పక్షంలో ఈ ప్రపంచంలో చైతన్యమే వుండదనుకోండి...కుంపటి కథలా ఆలోచిస్తుంటుంది. ఆమె భర్త ఒక సైంటిస్ట్.

మృదులకి అన్నీ కుళ్ళుబుద్ధులు. ఆ కుళ్ళుబుద్ధులతోనే రమను నీచంగా మాట్లాడటం ప్రారంభించింది. మృదుల ఎవ్వరితోనూ ఎక్కువకాలం సఖ్యంగా వుండదు. మనుష్యుల్ని ఏదైనా అంటే తప్ప ఆమెకు తోచదు. "మాటలు అమ్మ మాటలు, పెట్టు మారుతల్లి పెట్టు " అన్నట్లు కబుర్లలో అందరికి అన్నీ ఇచ్చేస్తుంటుంది. ఒకళ్ళకి పట్టు చీరా...మరొకళ్ళకి బంగారు నెక్‌లెస్సూ. ఒకే చీర పదిమందికి ఇస్తూనే వుంటుంది. కొత్తవాళ్ళైతే ఆమె మాటలకు అబ్బుర పడక మానరు. చేతుల్లోకొచ్చేటప్పటికి ఆమె కొనే వస్తువ రెండు డాలర్లకు మించదు. ఒక చిన్న బిస్కెట్ ప్యాకెట్ తెచ్చి...మీ ఇంటికేం తేవాలో తోచడం లేదండిఅ అంటుంది తనేదో మారుమూల గ్రామంలో వుంటున్నదానిలా!

"ఇప్పుడే ఇండియన్ బజారుకెళ్ళి నాలుగు చీరలు కొన్నాను. ఎవరైనా కడుపుతో వున్నవాళ్ళక్కూడా ఇస్తాను అంటూ ఎవరెవరు కడుపుతో వున్నారో! ఎన్నో నెలో, ఎప్పుడు కంటారో, పుట్టేది ఆడా మగా (అంటే తన చేతుల్లోనే వున్నట్లు) ఏకరువు పెడుతుంది"

ఎవరింటికైనా వెళ్ళేది తింటానికేగా అంటూ ఎవరెవరు ఎక్కువ వంటలు బాగా వండారో లొట్టలు వేస్తూ పొగుడుతూ...తక్కువ రకాలు వండిన వాళ్ళని తిట్టిపోస్తోంది. ప్రతి వాళ్ళతోనూ నీ అంత మంచివాళ్ళు ఈ దేశంలో లేరుసుమా— నేనూ నువ్వే మంచివాళ్ళం...ఈ రహస్యం నీకొక్కదానికే చెపుతున్నాను సుమా! ఎక్కడా అమకు. అయినా నువ్వనవులే...ప్రతివాళ్ళతోనూ ఇదే పాట టేప్‌రికార్డరు పెట్టినట్లు. అందరికి అన్నీ ఇస్తానని వాగటంతప్ప ఎవ్వరికి ఏం ఇవ్వడం వుండదు. అసలా కబుర్లెందుకో అర్థంకాదు. అసలు తననివ్వమని ఎవరడిగారు కనుక. ఆడిన అబద్ధం ఆడకుండా, తడుముకోకుండా సునాయసంగా ఆడెయ్యగలరు. అసలిటువంటి వగలాడిని చూసి ఆడవాళ్ళు అబద్ధాలు అన్నారెవరో! అబద్ధాలగేమ్‌లో మృదులని ఓడించలేరు ఎవ్వరూనూ!

కౌశిక్‌కి ఉద్యోగం వచ్చింది. రమ మృదుల కల్సినప్పుడు ఆమెకివ్వాల్సిన యాభై డాలర్లిచ్చింది. కాని మృదుల తీసికోలేదు. అట్లా రెండు మూడుసార్లు జరిగింది. ఎందుకు మరి వద్దంటోంది మృదుల, భర్తకు తెలియడం ఇష్టం లేదు. ఆ తర్వాత ఇద్దాంలే అని సరిపెట్టుకో చూసింది. రమ కౌశిక్కి చెబితే, ఒఅ డబ్బుల సంగతి ముందు నాకెందుకు చెప్పలేదు, వాటితో జరుగుతుందా? నెలకో వెయ్యి డాలర్లివ్వమనక పోయావా? ఉద్యోగం చెయ్యకుండా సరిపోయేది!ఒ అంటూ తాడెత్తునెగిరాడు.

* * * * * * * * * * *

ఉగాది సెలబ్రేషన్ తర్వాత తనను పొగడటం లేదని రమను నిందించింది మృదుల. నోరు ఊరుకోక...ఒఅందులో ఆవిడొక్కతీ చేసిందేమిటండీ! అందరి సహకారమూ వుంది కదా! అయినా యింతకు ముందు ఎలా ఉండేదో కంపేర్ చేసి చూసి ఆవిడను స్తుతించడానికి నాకెట్లా వస్తుందీమధ్య వచ్చిన వ్యక్తికి. ఒకళ్ల పొగడ్తల కోసమా చసేది, ఇంట్రస్టుందీ చేస్తుంది. ఫోన్లు చెయ్యడం కూడా అంత గొప్ప విషయమా ఈ దేశంలో! నన్ను పొగడమని నస పెడ్తుందేమిటీ! ఫోను చేసినప్పుడు చెబుతానుకాని ప్రత్యేకంగా ఉగాది పండుగైన మర్నాడు సూర్యోదయం కాకముందే ఫోను పట్టు పట్టుకుని ఆమెను పొగిడే ఓపిక నాకు లేదు.ఒ అంది సుమతితో. అంతకు ముందు మృదుల తిండి గురించి లక్ష జోకులు విసిరిన సుమతికి రమ మాటలు మచ్చలేదు. నిప్పులో ఉప్పులా చిట పట్లాడింది. మీరు మృదులగారిలా ఆర్గనైజ్ చెయ్యగలరా? అహ, చెయ్యగలరా అంటూ దబాయించింది. బుద్ధి గడ్డి తిని అన్నానురా బాబూ! ఈమె మృదుల భజంత్రీలు కాబోలు అనుకుని బిక్క చచ్చిపోయింది రమ.

* * * * * * * * * * *

"హల్లో మృదులగారూ! మీరిచ్చిన కంఫర్టరూ, ఫ్రైయింగ్ పానూ, డబ్బూ అన్నీ సాయంత్రం తీసుకువచ్చి యిస్తాను. రాగిణిగారింట్లో కలుసుకుంటున్నాంగా" అంది రమ సాధ్యమైనంత నమ్రతగానే.

"అయ్యో! ఎందుకు రమా, నేనేమైనా, ఎప్పుడైనా ఎవరితోనైనా అన్నానా! అసలు మీకవి ఇచ్చినట్లు."

"మీరన్నారో లేదో నాకు తెలియదు! " నవ్వింది రమ.

"ఒక్క సుమతికేగా చెప్పాను. "

"పోన్లెండి, తీసుకున్నాను కాబట్టి చెప్పారు. మర్యాదగా రిటర్న్ చేస్తున్నాను. "

"అయితే నాకు మర్యాద లేదంటావా?"

"లేదండీ లేదు." నొచ్చుకుంది రమ.

ఆరోజు సాయంత్రం రమ ఇచ్చిన డబ్బు మాత్రం తీసుకుంది మృదుల. " కంఫర్టరూ అవీ ఇచ్చావంటే నన్ను ఇన్సల్టు చేసినట్లే...నీకు అక్కర్లేక పోతే గార్బేజ్‌లో పారెయ్యి. " అంది.

"అయితే పారేస్తున్నాను" గార్బేజ్‌లో పడేసింది రమ. రమ అవి పారేసి వచ్చేంతవరకూ కార్లోనే వెయిట్ చేస్తూ, రమ నిజంగా పారేస్తుందా లేక తనట్లు వెళ్ళగానే కక్కుర్తి పడి తిరిగి తీసుకెళ్తుందా! అని ఆలోచిస్తోంది మృదుల. ఆమె పారెయ్యక పోతే మాత్రం తనకు నోటినిండా పని. టొరంటో టెలిఫోన్లు బిజీ. రమ అవి పారెయ్యడంతో చాలా నిరుత్సాహ పడిన మృదుల ఒ ఇంక కారు స్టార్టు చేయండిఒ అంటూ మొగుడుగాడికో ఆర్డర్ పడేసింది.

మర్నాడు తెల్లవారీ తెల్లవారకముందే ఫోను గణగణా మ్రోగింది.

"రమా! మన ఇద్దరి మధ్యా దెబ్బలాట పెట్టడానికి ఎవరో అట్లా చెప్పారు. నువ్వు ఎవ్వరేం చెప్పినా నమ్ముతావు. నేను పర్‌ఫెక్టని నీకు తెలీదా? "

చిన్నగా నవ్వింది రమ.

"అయినా అయిపోయింది కదండీ యింకా ఎందుకూ " వినయంగా అంది రమ.

రమ సరిగ్గా జవాబులు చెప్పక పోయినా, రీటర్న్ కాల్ చేయక పోయినా మృదుల తన ధోరణిలో తను మాట్లాడుతూనే వుంది. రమ లేక పోతే కౌశిక్‌తో ప్రేమ సంభాషణ, కౌశిక్ విసుక్కుని ఫోను పెట్టేసినా సరే. సిగ్గూ శరం, అభిమానం యివన్నీ లేకుండా మళ్ళి మళ్ళీ ఫోను చేస్తుంది. షాపింగ్ మాల్లో ఎక్కడైనా కనబడితే రమను కౌగలించుకుని ముద్దు పెట్టుకుని లేని ప్రేమ ఒలకబోస్తుంది. కౌశిక్‌ని తట్టి తట్టి కబుర్లు చెబుతుంది.

నెమ్మది నెమ్మదిగా అక్కడున్న స్త్రీ పురుషులకు అక్రమ సంబంధాలంటగట్టి అది నిజమని నమ్మేలా మాట్లాడసాగింది. అప్పటికే ఈ ఊసరవెల్లి కథా కమామిషూ తెల్సిన వాళ్ళానె మాటలు నమ్మడం మానేశారు. కానీ ఆమె నోటికి ఝడిసి విందులకు పిలుస్తూనే వున్నారు. ఆమెతో

( 31వ పేజీలో

# 4. అమెరికాలో మన 'గ్రాడ్యుయేట్ స్టూడెంట్స్' అప్పుడూ– ఇప్పుడూ!

'శ్రీనివాస్', Rockland

మనలో చాలామంది 35 సంవత్సరాలక్రితం గ్రాడ్యుయేట్ స్టూడెంట్స్‌గా,'జి.ఏ.'లుగా ఈ దేశం వచ్చాం. అప్పటికీ ఇప్పటికీ వచ్చిన వస్తున్న వాళ్ళ ఉద్దేశాలలో, వ్యవహారాలలో చాలా మార్పులు కనిపిస్తున్నాయి. అవన్నీ నెమరువెయ్యమని ఓ మిత్రుడు కోరగా ఇలా వ్రాస్తున్నాను. ఇందులో ప్రస్తావిస్తున్న విషయాలు, అంశాలు ఎవర్నీ ఉద్దేశించి వ్రాయలేదు. నిజానిజాలు చెప్పుకొని, ముందు మనమంతా ఒకరికొకరం సహకరించే మార్గాలు వెతుక్కునే అవసరం ఉందనిపించి వ్రాసిందే. అదేగాక అమెరికాలో వసతి, ఉద్యోగవిషయాలలో చాలా మెళకువ, నిజాయితీ అవసరం. సర్టిఫికెట్లు చూడరుకదా అని కొంచెం ఉత్ప్రేక్షలు కలిగించడం, ఏ అబద్ధమైనా చెప్పి తనపని అవుతే పరవాలేదని తప్పుకోవడంలాంటివి వింటున్నాం. కొన్నిసంవత్సరాల క్రితంవచ్చి శ్రమించి, స్వశక్తితో మంచి పదవులలోకి చేరుకున్న కొంతమంది తమ కొల్లీగ్స్ ద్వారా విన్న విపరీతధోరణులను, అందువల్ల క్రొత్తగా వస్తున్న అందర్నీ (జాతి అంతా ఒక్కటే అనేసి) ఒకే మూసక్రింద జమకట్టి ఉద్యోగ వసతి విషయాలలో కష్టాలు రాగలవని ఊహించి ముందుగానే మెలకువ కలిగి అని హెచ్చరించడానికే ఇదంతా. గత అయిదు సంవత్సరాలుగా రేస్ రిలేషన్లలో వ్యత్యాసం చూస్తున్నాం. గతకాలంలో కూడా యివి అక్కడక్కడా కొద్ది కొద్దిగా కనిపించినా సమయస్ఫూర్తిగా వ్యవహరించి ప్రమాదంనుండి తప్పుకున్న పరిస్థితులు లేకపోలేదు. ఇండియాలోలా యిక్కడ పసలేకుండా వుత్తి రెకమెండేషన్లవల్ల పని జరగదు. ఇక చదవండి.

మనలో చాలామంది 1955–75 మధ్యలో పెద్దచదువులకోసం చాలా నేర్చుకుని తిరిగివెళ్లి మనదేశాన్ని ఉద్ధరిద్దామనే వుద్దేశ్యంతో ఇక్కడకు వచ్చారు. ఆ రోజుల్లో జి.ఏ.లకు అన్ని సమస్యలే. ఎందుకంటే అసిస్టెంటుషిప్ లేనిదే ఇండియా వదలలేం, వాళ్లు యిచ్చే 8 డాలర్లతో. అదికాక తెల్ల అమెరికన్స్‌తో సమంగా పోటీ చెయ్యాలి. పైపెచ్చు తిండీతిప్పలగతి, చదువు, గ్రేడ్సు, వాతావరణం. అన్నీ మనమే చూసుకోవాలి. అప్పుడు ఇక్కడ సలహాలకు NRI లుగానీ, , ఇండియాలో వాళ్ళ డాలర్లుకానీ ఏమీలేవు. ఒక్క చదువులకోసమే యూనివర్శిటీలోలో నివాసం ఏర్పరచుకొన్న మనకు ఇళ్ళల్లో నివసిస్తున్న – ఉద్యోగాల్లో స్థిరపడ్డ తెలుగువాళ్లు (ఇండియన్సు) ఎవ్వరూ కనపడలేదు అప్పుడు. వంటా తంటా చదువు, వంటరితనంతో కాలక్షేపం అయిపోయేది. వున్న పదిమంది తెలుగులు,– ఇండియన్సుతో గడిపేవాళ్ళం. క్రిస్టమస్ న్యూయియర్ పార్టీలు అరుదు. పైగా ఇచ్చిన వీసా సింగిల్ ఎంట్రీ – నో ఎంట్రీ అవడంతో చదువు పూర్తయ్యేదాకా ఇండియా వెళ్ళడానికి వీలులేదు. అయితే యిప్పటిదారి వేరు. అయితే ఈమధ్య వచ్చేవారికి రావడంకోసం వీసా – కాలేజీ సీటుకోసం 'చదువూనూ'. 3 లక్షలు బ్యాంక్‌లో చూపిస్తే వీసా వచ్చేస్తోంది – మునుపు మనం కనీ వినీ ఎరుగని, మనకు తెలియని కాలేజీలకు. ఇందులో తప్పేం లేదు. వాళ్ళ ఇన్‌జెన్యుయిటీకి మెచ్చుకోవాలి తప్ప! వాళ్ళు రాంగానే సీనియర్లు అన్ని లూప్‌హోల్స్ గ్రీన్ కార్డ్‌కోసం చిట్కాలు, ప్రైవేట్ ఉద్యోగాలకు పథకాలు నేర్పించేస్తున్నారు. మంచి గ్రేడ్స్ పాతమాట. డిగ్రీ త్వరగా సంపాదిద్దామనే ప్రయత్నం ఎక్కడా కనిపించదు. మందెక్కువయితే మజ్జిగ పల్చన అన్నట్టు, కాంపస్, ఆఫ్ కాంపస్ ఉద్యోగాలు తక్కువవడంవల్ల, 'మన(తమ)వారి'కి తప్ప యితరులకు ఈ ఉద్యోగాలగురించి తెలుపడంలేదు. (అందుకే యింతకుముందు వ్రాసినట్టు మున్ముందు 'తమ తమ' తెలుగుసంఘాలు రావడం సహజం!) వచ్చినవారు ముందు వుపయోగించే మొదటిపథకం – మా దగ్గర డబ్బులేదు. ఇండియాలో 'పూర్' అని పూర్ ఫారిన్ స్టూడెంట్ అడ్వైజరును మరిపించి ఓ కాగితం మీద పర్మిషన్ తెచ్చుకుని ఏ మెక్‌డొనాల్డ్స్‌తోనో మొదలుపెట్టడం. రెండోపథకం – వచ్చిన దగ్గరనుంచీ చదువుకన్నా, వుద్యోగంకోసం పడే తాపత్రయం. క్రెడిట్ కార్డ్ సంపాదించడం (ఇండియానుంచి డబ్బున్న పేరెంట్స్‌వస్తే రెంటెడ్ కార్ల కోసం). మరోటి మల్టిపుల్ ఎంట్రీ వీసాలధర్మమా అని ప్రతి ఏటా తీర్థయాత్రల్లా ఇండియా వెళ్ళివచ్చేస్తుంటారు. కొందరు ఓ డాక్టర్ స్పౌస్‌కోసం. మరికొందరు అమెరికన్ ట్రెయిన్డ్‌గా (ఏ డిగ్రీ లేకపోయినా) ఓ డబ్బున్నవాళ్ళ పిల్లను పెళ్ళిచేసుకుని (అదీ అమెరికాలో చుట్టాలుంటే బెటర్) ఇద్దరూ చక్కా కలిసివచ్చేస్తారు. ఆ పిల్ల ఇక్కడ వుద్యోగం చేయవచ్చు – ఏ పనయినాసరే! ఆడపిల్లలవుతే ఓ తెల్లవాడిని కట్టుకోవడానికి చేసే ప్రయత్నాలు వింటుంటే మనకు విచిత్రంగా ఉంటాయి. ఆ రోజుల్లో చాలామంది పెళ్ళిచేసుకునే వచ్చేవారు. వీసాలు రావడం ఒక సమస్యకాదు. మనరోజుల్లో లక్షలూ లేవు. కారణం అసిస్టెంట్‌షిప్ లేనిదే ఈదేశానికి రావడానికి వీలుకాదుగా! ఇప్పుడైతే NRIల ధర్మమా అని డాలర్లు అన్నిరకాల మార్కెట్‌లలోనూ ధారాళంగా దొరుకుతున్నాయి. పైగా ఈ దేశస్థులకు జి.ఏ.ల మీదా, డిగ్రీలమీదా మోజుపోవడంతో క్లాసంతా మనవాళ్ళతోనే నిండి ఈ షార్ట్‌కట్స్‌కు మరింత ప్రాధాన్యం యివ్వడం జరుగుతోంది. ఇక మూడోది – ఇండియానుంచి వచ్చిన వాళ్ళు స్కూళ్ళల్లో మనపిల్లలతో కలవరు. కారణం వీళ్ళు ABCD - American Born Confused Desi - అట. అందరితోటీ ధారాళంగా ఆడా మగా భేదం లేకుండా మాట్లాడేస్తారుట. Loaded with Uncle Sam's Money అనివాళ్ళ ఊహ. నిజానికి మనపిల్లలే 'లోన్స్' తో కాలేజీ జీవితాలు గడుపుతున్నారు. అదీగాక మన ABCD లకు నిజమైన అర్థం – Attitude, Behaviour, Continuity, Dedication అని తెలియదు పాపం. మనవాళ్ళ TV(Team Work, Vision), VCR (Voice, Curiosity, Readiness) ల గురించి తెలుసుకోవలసినది ఎంతైనా ఉంది. వీళ్ళతో కలవకపోవడాన్కి అసలుకారణం వాళ్ల outlook, motivation - above all 'needs' వేరు. మనవాళ్ళు trust తో పుట్టారు. వాళ్ళ MSల (Money-minded, Shortcuts) లోకం.

ఇక మరికొన్ని మార్పులు వివరిస్తాను. ఆ రోజుల్లో మనం ఇండియన్సు కనిపిస్తే ఆగి మరీ పలుకరించి ఇంటికి తీసుకవెళ్ళి సత్కరించేవాళ్లం. ఇప్పుడు పిలిచినా పెద్దవాళ్ళల్లో అయితే సగం మంది రారు. ఇక జి.ఏ.లు అవుతే (తెలిసిన ఫ్రెండ్స్ పిల్లలుకూడా) అసలు రానేరారు. వచ్చినా వారు వేరుగు ఏకాంతంగా కూర్చుంటారు. కానీ భోజనాలదగ్గర మాత్రం బ్రహ్మాండంగా మాటకారుతనం. అయితే అంతా అయినతరువాత కనీసం థ్యాంక్స్‌కూడా మనం నోచుకోం. ఈ మధ్య అయితే మరీను. వాళ్ల క్లాస్ అంతా యిక్కడేఉంది కాబట్టి అసలే రారు. వాళ్ళతోనే సరిపోతుంది కనుక.

ఇక కాలక్షేపాలగురించి. మనరోజుల్లో నలుగురం కలవడం, అమెరికన్స్‌ను పిలిచి మనసంస్కృతి గురించి చెప్పడం గర్వంగా ఉండేది. ఇప్పటి దారివేరు. NRI పార్టీలకు, ABCDల గెట్‌టుగెదర్‌లకు అస్సలు వెళ్ళరు. అప్పటి శ్రీమతులు పాపం అందరిలాగే అమాయకులుగా ఉండేవారు. కానీ యిప్పుడో ... వచ్చిన మరుక్షణం నుంచి, డిజైనర్ జీన్స్, క్రెడిట్ కార్డులకు పోటీ.

ఇక వంటల గురించి. అప్పుడైతే సగం పైగా ఫోర్స్‌డ్ అన్‌ఫోర్స్‌డ్ బాచులర్స్ గనుక అందరం తెలుగువంటకాల్లో ఆరితేరాం. అన్నిరకాల స్పైస్ వేసి వెజిటబుల్స్‌తో ఎక్స్‌పెరిమెంట్‌లు చేసి కొత్తవంటకాలు కనిపెట్టాం. ఇప్పుడో – అన్నిచోట్ల ఫ్రీజర్ రెడీ, మైక్రోవేవ్ రెడీ వంటకాలు,

ప్రతివూళ్ళోనూ ఇండియన్ రెస్టారెంట్ లు (ల 5.95 పెట్టి దోసె తినేవాళ్ళమా!!!),ప్రతికార్నర్ లోనూ పీట్జాహట్ లతో అంత తయారు. మరి వండడం మీద, వంటకాలమీద ఏమి శ్రద్ధ ఉంటుంది! కానీ, బయట తింటే ఖర్చెక్కువనే ఆలోచనేలేదు. ... మరిక యిప్పటిప్రజెంట్లు ... అప్పుడేమో ఎవరికీ ఇళ్ళూ వాకిళ్ళూ లేవుకనుక ఏవో టోకెన్ గిఫ్ట్స్ ఇచ్చిపుచ్చుకునేవాళ్లం. లేకపోతే అదీలేదు. ఇప్పుడలాకాదు – డిజైనర్ క్వాలిటీ గిఫ్టులే. ఇక వీడియోలు, వీడియో కెమెరాలతో పిల్లల బర్త్ డేలను, నెలనెలా పెరుగుదలలను చూపించడం పరిపాటయిపోయింది. ఆ రోజుల్లో పిల్లలు పుట్టినప్పుడు అన్నిపనులూ మనమే చూసుకునేవాళ్ళం, చదువుసంధ్యలతో సహా. ఇప్పుడు ఓ 'ఆడ' పేరెంట్ ను పిలవడం పరిపాటి. కానీ పురుడైనవెంటనే వారి మధ్య జరిదే వాగ్వివాదాలు చాలా వింతగా ఉంటాయి పిల్లల పెంపకం విషయంలో. ఏదో పుస్తకాలలో చదివి, టీవీలో చూసి అంతా తమకే తెలుసుననుకుంటారు. వాళ్ళమ్మలు పాతకాలం వారని వారి పద్ధతులు అస్సలే వద్దని ఆర్గ్యుమెంట్లు. మరి వారిని వాళ్ళమ్మలు వాళ్ల పద్ధతులలో పెంచబట్టేగదా ఇంతవారయారు!!!! ఇప్పటివాళ్ళేమో పిల్లడు పుట్టిన మరుక్షణం నుంచీ అహర్నిశలూ వాళ్ళతోనే గడుపుతారు. తుమ్మినా, అన్నం తిన్నతరువాత కొంచెం కక్కుకున్నా డాక్టర్ దగ్గరకు పరుగెత్తడం. పిల్లలను అరవకూడదని ఓ నిర్ణయం. ఇక చూడండీ పెద్దల పాట్లు. కన్పించిన మిషీన్ నాబ్ నల్లా తిప్పడం, టీవీ రిమోట్లను విసిరేయడం, ప్రతి కబ్ బోర్డులలో దూరడానికి ప్రయత్నం – ఇంట్లో అలా చేస్తున్నప్పుడు మందలించకపోవడంవల్ల అందరి యిళ్లల్లోనూ వాళ్లు అలాగే చేస్తారు. ఇకచూడండి.. ఆ గృహిణీ గృహస్థుల పాట్లు. ఎవరికని చెప్పుకుంటారు! ఇక మమకారమో, మనీనో కానీ! 11వరోజు బారసాల, 21రోజు వుయ్యాల, 3వనెల, 1 సంవత్సరం, కేజీ గ్రాడ్యుయేషన్ --- ఎన్ని పార్టీలో .. వెళ్ళలేకపోతే కోపాలు.. అసలు ఈ పార్టీలకు తప్ప సరదాగా రండి అనేమాట ఏనాడో మరచిపోయారు.

ఇంతవరకూ అంతా బాగానేవుంది. మన కాలపరిస్థితులబట్టి మనం అలావున్నాం. ఇప్పటి వాతావరణంబట్టి వీళ్ళు యిలా వున్నారని మనం సులువుగా సర్దిపెట్టుకోవచ్చు. కానీ, మనదేశపు పద్ధతులు కొన్నింటిని – చిన్ని అబద్ధాలు, షార్టుకట్స్ అవలంబిస్తేమాత్రం, ఇంతవరకూ మనం కష్టపడి తెచ్చుకున్న పరువుప్రతిష్ఠలు పోయి, మిస్‌ట్రస్టు ఏర్పడేరోజులు రాగలవు. ఈ పరిస్థితులలో తగినమార్గం చూపించడం, తగిన సలహాలనివ్వడం మన విధి. ముఖ్యంగా క్రొత్తగా వచ్చినవాళ్ళు ఇక్కడ స్థిరపడ్డతెలుగులు తమతో కలవరు, తమని గురించి ఎవ్వరూ పట్టించుకోరు, ఇక్కడ పుట్టిన పిల్లలగురించి అపోహలతో మాట్లాడడం వల్ల లాభంలేదు. అదీగాక యిక్కడివాళ్ళ దగ్గరనుంచి నేర్చుకోవలసినవిషయాలు చాలానే ఉన్నాయి. ఈ సిస్టమ్‌లో పుట్టి, యిక్కడి అవకాశాలు, లోకజ్ఞానం, బ్రతుకుతెరువు తెలిసినవారు, వాళ్ళ ఆలోచనలు సలహాలు ఎప్పుడూ ఆనెస్ట్, స్ట్రైట్ ఫార్వర్డ్‌గా ఉంటాయి.

ఇక మనం చెప్పగలిగినవి చాలానే వున్నాయి. 1. అమెరికా పరిస్థితులను అవగాహనచేసుకుని, తెలివితేటలు, చాకచక్యం (అతివి కాదు) వుపయోగించుకుని పైకి రావడానికి చాలా అవకాశాలు వున్నాయి. అతి బ్రైట్, సూపర్ యింటలెక్ట్‌కన్నా రిజల్ట్ ఓరియంటెడ్‌గా ఫలితాలు, లాభాలు చూపించేవాళ్ళు బాగా రాణిస్తారు. మన యింపార్టెన్స్ అనుక్షణం ఉద్యోగంలోనూ, వ్యాపారంలోనూ కనపడేటట్లు చేసుకోవాలి. చాటుకోవాలి. లేకపోతే పింక్‌స్లిప్ వచ్చే అవకాశం ఏర్పడవచ్చు. 2. ఇక్కడ ఇండియాలోలా సిఫార్సులమీద అంటే చుట్టాలు, లేదా లంచాలతో వచ్చే ఉద్యోగాలు చాలాతక్కువ. కానీ కాంటాక్ట్స్ చాలా అవసరం. ఎందుకంటే ఈ దేశం అంతా ట్రస్ట్‌మీద ఏర్పడింది. రేపు మనం మోసం చేస్తే మన కాంటాక్ట్ వుద్యోగం వూడగలదు. కనుక ఇక్కడి కాలేజీ ప్లేస్‌మెంట్, ఇంటర్వ్యూపద్ధతులను అర్థం చేసుకోవాలి ముందు. గ్రీన్‌కార్డులేదని వాపోవడంకన్నా ఆ జాబ్‌కు తగ్గ మోటివేషన్, ఆప్టిట్యూడ్ చూపిస్తే ఆ వీసా వాళ్ళే తెప్పించేస్తారు. 3. ఇక్కడ సెటిల్ అయిన తెలుగు అమెరికన్లు, ఏబిసిడిలు ఈ విషయాలలో బాగా పరిపక్వం చెందారు. కనుక వాళ్ళతో పరిచయం చేసుకుని వాళ్ళ ఫంక్షన్స్‌కు, టెంపుల్స్‌కు వెళ్తే ముఖ్యమైన కాంటాక్ట్స్ దొరుకుతాయి. అడ్మిషన్ మాపుచేయించండి మేము రావాలంటే అనుకోకుండా, రెండురోజులు బయటతినకుండా ఇంట్లో చేసుకుని తింటే ఆ మిగిలిన డబ్బులు సరిపోతాయి. అంతేగానీ, మా క్లాసుపిల్లలతో బిగ్ మాక్ లలో పనిచేస్తూ నాల్గురాళ్ళు ప్రస్తుతానికి సంపాదించి సుఖంగా ఉంటాం అని సరిపుచ్చుకోకూడదు. కమ్యునికేషన్ చాలా అవసరం.

( ఈ వ్యాసంలోని అంశాలు, అభిప్రాయాలు అన్ని రచయిత స్వంతంవి.... సంపాదకులు)




నాగదేవుడు - ముగింపు

మాట మాట పెంచుకోవడాని కెవరూ ముందుకు మాత్రం రావటం లేదు. అందుకు సరైన కారణం... నీతి నియమాలు లేని ఆమె నోరు. ఆనెని వ్యతిరేకంగా మాట్లాడిన వాళ్ళని

గొంతులో కేన్సరొస్తుందనీ
కడుపులో అల్సరొస్తుందనీ
సమూలంగా నాశనమౌతారనీ
దొంగలు దోచుకుంటారనీ
ఆడపిల్లలు లేచిపోతారనీ

తిడుతుందని. అట్లా ఆమె తిట్టిన తిట్లు కొందరికి నిజంగానే శాపాలుగా పరిణమించాయని భయపడ్తూ, అట్లాగే ఆమెను అందలం ఎక్కిస్తున్నారు. ఎక్కడ ఏ ఫంక్షను జరిగినా వినాయకుడికంటే ముందు ఆమెను పిలవాల్సిందే. ఎవరైనా పొరపాట్న పిలవకపోతే అడిగి మరీ పిలిపించుకుంటుంది. అప్పటికీ పిలవకపోయారో మర్నాడు భరతం పట్టిందే. అందుకే అందరూ ఆప్త మిత్రులైవుంటున్నారు. ఆమె లేని భోజనం ఎవరికీ జీర్ణం కాదు. అందుకే భయంతో ఆమెనాహ్వానిస్తున్నారు.

శ్రీ రాముణ్ణి వినయమైన భక్తితోనూ
శ్రీ కృష్ణుణ్ణి ముచ్చటగొలిపే సరదా అయిన భక్తితోనూ
ఏడుకొండలవాడిని ఆపద మ్రొక్కులవాడనే భక్తితోనూ
నిరంతరమూ ఆరాధించి భక్తి ప్రపత్తులతో కొలుస్తారు.

కానీ నాగేంద్రుణ్ణి మటుకూ విపరీతమైన భయంతో కొలుస్తారు. నాగదేవుడికి భయపడక పోతే చెవులో చీమొచ్చిందనీ, మరేదో వచ్చిందనీ పుట్ట దగ్గర జుట్టు తీయించటం, చెవులు కుట్టించటం, పుట్టలకు పాలు పొయ్యటం... పాలు పొయ్యటం ఎందుకు? అందుకే ప్రముఖ యాత్రా స్థలాల్లోనూ పుట్టలు తప్పకుండా వుంటాయి. విషజంతువు మానవులేమాత్రం అజాగ్రత్తగా వున్నా కాటెయ్యక మానదు. ఒక్కొక్కసారి నిర్దోషులు బలికావటం జరుగుతున్నప్పటికీ సాధ్యమైనంతవరకూ తగుజాగ్రత్తలో వుండాలన్నదే నియమం. అందుకే

"నాగుల్ల చవితికీ నాగేంద్రా నీకూ
పొట్టనిండా పాలు పోసేము తండ్రీ " అన్నాడో మహాకవి.

(కేవలం కల్పితం)

## IBM Compatible Computers

For Home, School or Business



### Prices for typical configurations

| | 386SX/25MHz | 386/33MHz (64k cache) | 486/33MHz (64k cache) |
|---|---|---|---|
| RAM | 2MB | 4MB | 4MB |
| Floppy Drive | 1.2 or 1.44MB | 1.2 & 1.44MB | 1.2 & 1.44MB |
| Hard Drive | 40MB | 120MB | 120MB |
| Color VGA Mon. | 640X480 | 1024X768 | 1024X768 |
| VGA Card | 16 bit | 16bit/1MB | 16bit/1MB |
| Keyboard | 101 Key | 101 Key | 101 Key |
| I/O Ports | 2SP, 1PP | 2SP, 1PP | 2SP, 1PP |
| PRICE | $995 | $1550 | $1899 |

DOS 5.0, Windows 3.0, And Mouse - Add $100

Call for other configurations; other brand names - AST, Compaq, Toshiba: Desktops and Laptops

VLM Computer Electronics
10 Park Place, Morristown, NJ 07960
(201) 267-3268, (800) 338-3268
FAX (201) 539-8032

## *Free Portfolio Analysis*

- Review of Your Investment Objectives
- Analysis of Your Current Portfolio
- Calculation of Investment Performance

For a no-obligation consultation, please call:

**1-800-637-9955**

**Ram Kolluri, CFP**
Individual Asset Planning Corp.
Registered Investment Advisors
103 Carnegie Center, Suite 100
Princeton, NJ 08540

*Successfully Serving the Indian Community Since 1980*

# ఇదిగో నీ ఉత్తరం

- తెన్నేటి సుధ
HYDERABAD, AP

ఉద్యాన వనమంతటా ఒయ్యారాలొలికిస్తోంది, సోయగాల ప్రకృతికన్నె. చల్లగావీచే పిల్లగాలుల్లో పరవశిస్తోంది. విరబూసిన పూవులలో చిరునవ్వులు చిందుతోంది.

మేఘాలావరించిన ఆకాశం తనకోసం నిరీక్షించి నీరసించిపోయిన తన 'పద్మిని' మాటైనా తలచలేదు-వడమటికొండ మాటైనాడు, రవి. తెలియకుండానే సంజచీకటులలుముకుంటున్నాయి. అక్కడక్కడ మిగిలిపోయినపిట్టలు గుంపులుకట్టి గూళ్ళుచేరే ఆరాటంలో మసకరేఖల్లా మబ్బుల్లో కదుల్తున్నాయి.

ఎప్పటినుంచి కూర్చున్నాడో, అంతులేని తీయని తలపులలో, ఎదపొంగే ప్రియురాలి వలపుల్లో, ఆదమరచి ఆ యువకుడు! చల్లగా పైనబడిన వానబిందువులతో ఈ లోకంలోకి వచ్చాడు. అతని తనువు పులకరించింది'

లైట్లు వెలిగాయి. ఆ పూలదొంతరల విలాసంలో అతనికి రాధాదేవి దరహాసం స్ఫురిస్తుంది, ఆ చల్లనిజల్లు రాధ స్పర్శలాగా మరపిస్తోంది. అంతా రాధామయంగా ఉంది, కానీ రాదలేదు. సన్నిధిలో! "ఎందుకీ తొందర? నేడోరేపో రాధ నీ సొత్తే కాబోతూందికదూ" అని హృదయం చిలిపిగా నవ్వింది. చుట్టూచూచి పగటికలలు చాలిస్తూ ముందడుగు వేశాడు కిశోర్. గాలికి ఎగిరివచ్చి కాబోలు కాలికి ఏదో కాగితం గల గల తాకింది. దృష్టి దానిమీదపడింది. కాళ్ళు నాలుగు అంగలు వేశాయి, ఎందుకో ఆ దీప స్తంబం క్రింద స్పష్టంగా మెరిసిన అక్షరాలు అతణ్ణి ఆకర్షించాయి, మనస్సు వెనక్కి లాగింది. తిరిగివెళ్ళి, ఆ కాగితం వంగిఅందుకున్నాడు. జల్లు పెద్దదవుతోంది, మధ్యలో చిక్కుపడితే? కాగితం జేబులోపెట్టుకుని చకచక ఇంటివైపు నడిచాడు.

ఇంట్లో అడుగుపెట్టాడోలేదో, పెద్దవానమొదలైంది. తువాలుతో తల తుడుచుకుంటూ కుర్చీలో కూలబడ్డాడు. చిన్నపిల్లవాడిలాగా దారిలో కనబడ్డ కాగితం దాచి తెచ్చుకున్నాడు! తన ప్రవర్తనకు తనకే నవ్వు వచ్చింది. కాగితంవిప్పి పారజూచాడు. సంబోధన చూడగానే అది ఒక ప్రేమలేఖ అని అర్థమైపోయింది, కిషోర్‌కి. 'ఛీ'! ఇంకోళ్ళ ప్రేమలేఖలు చదవడమేమిటి? నీచంకాదూ!' అనుకున్నాడు. కానీ, ఆ వ్రాతచూస్తుంటే ఎందుకో తెలియని కుతూహలం అతనిలో ఇనుమడిస్తోంది. ఎవరివీ అక్షరాలు? అనాలోచితంగానే చదవసాగాడు.

''నా సర్వస్వమైన రవీ!

నీకు ఉత్తరం వ్రాయవద్దనే అనుకున్నాను. నువ్వు చదువుతావనే నమ్మకం కూడాలేదు. అయినా వ్రాస్తున్నాను. ఈ క్షణంలో గతమంతా నాకోసమే మరోసారి నెమరువేసుకున్నట్లయినా అవుతుంది. ఒకవేళ ఇది చదివి నా మనస్సు అర్థం చేసుకుంటేనా... ధన్యురాలినే! ఇదినాతుదిలేఖ. ఇక నీకు వ్రాయలేను రవీ..."

ఎవరివీ ఈ అక్షరాలు? తనెప్పుడో చూచిన వ్రాతలాగా అనిపిస్తోందే? ఏదో ఆవేదనతో కిశోర్ చేతులు కంపించసాగాయి, మళ్ళీ చదువుతున్నాయతని నేత్రాలు.

"నిన్ను చూసిన తొలిక్షణంలోనే నాహృదయం నీకర్పించుకున్నాను. నిండుమనస్సుతో నిన్నే నమ్మాను. నీదికానిదేముందని, నా తనువుకూడా సమర్పించుకోడానికి సందేహించలేదు....అంతగా నమ్మాను. నీ కన్నుల్లోకి చూస్తూ ఎదపై పవ్వళించి నా జీవితమంతా మల్లెపూల తెప్పల్లో తేలిపోతుందని కలలు కన్నాను. అంతులేని అనురాగాన్నీ, హద్దులేని ప్రేమనీ నీపై పెంచుకున్నాను. నీ సమక్షం దూరమైన ఒక క్షణమైనా యుగంలాగా గడిపాను, నీ దాన్నై నిలకడగా బ్రతుకుబాటపై పయనించాలని ఆరాటపడ్డాను...

"ఆరోజు...రవీ! నీవు మర్చిపోయావేమోగానీ, నేనుమర్చిపోలేదు. ఆవేళ సాయంత్రం ఆరుగంటలు దాటింది. సంజచీకటి పడుతూంది. సినిమానుంచి వస్తున్నాను. అంతదాకా నాకు మీ ఇల్లు తెలియదు.

"ఇంటి గడపలోనుంచుని ఉన్న నువ్వు నన్నుచూచి ఆత్మానందంతో పిల్చావు. నేను సందేహించాను, 'ఎందుకు సందేహిస్తున్నావు?...నా మీద నమ్మకం లేదా?'' అని నువ్వు అడుగుతుంటేకాదనలేకపోయాను...రెండు గంటలు రెండు సెకన్లలా దాటిపోయినై ... ఎవరూ లేని ఏకాంతం యవ్వనం-వేడికోర్కెలు-నీ కళ్ళల్లో తృష్ణ... నాకింకా స్పష్టంగా గుర్తున్నాయి.రవీ... వివాహం కాలేదు, ఇదితప్పని వారించాను. ... నువ్వు వినలేదు. నా ముఖంలోకి చూస్తూ, 'నన్ను నమ్మలేవా? నిన్ను నేను మోసం చేస్తానా? మనస్సాక్షిగా చెప్తున్నాను. మనిద్దరం ఏనాడో ఒకటైపోయాం ప్రియా...' అంటున్న నిన్ను చూసికరిగిపోయాను. తరువాత సంగతి నీకే తెలుసు ..

"అందరిపాలిటా వరమైన మాతృత్వంనేడు నాకు అభిశాపమైంది. తరువాతతరువాత, ఎంత ప్రయత్నించినా నీ దర్శనభాగ్యమే కరువైంది. నువ్వు ఇల్లు మారావని కూడ తెలిసింది. రెండు నెలలు ఓపిగ్గా నిరీక్షించాను. దేనికైనా హద్దుఉంది కదూ?—అవివాహితనయి-అందరి దృష్టిలో పతితగా పరిగణించబడే భావిదశను తల్చుకుని కుమిలి ఏడ్చాను... మన శాంతి కరువైపోయింది.

"ఒకనాడు ....ఆ రోజుకూడా ఇంకా నా కళ్ళల్లోమెదుల్తూనేఉంది, రవీ; — వెతుక్కుంటూ నీకోసం వచ్చాను 'అయ్య వస్తారమ్మా. కూచోండి' అంటూ మీ పనివాడు నాకు కుర్చీ తెచ్చివేశాడు. ప్రక్కగదిలోంచి నవ్వుతూ, తుళ్ళుతూ ఎవరో స్త్రీతో మాట్లాడే నీస్వరం వినిపించి ఉలిక్కిపడ్డాను. ఐదునిమిషాల్లో నేను విన్న ఆ ప్రేమ ఘట్టాలు—ఏవేవో ఎన్నెన్నో మాటలు, నా గుండెను చీల్చి వేశాయిరవీ;— ఆగలేక తలుపు కొట్టి పిలిచాను.

"తలుపు తీసి నన్నుచూస్తూనే నీ మొహం ఎర్రబడింది — ఆ భయంకర రూపం నేను వలచిన రవిది కాదు రవీ! 'ఆవిడ' వినకూడదని కాబోలు ముందు వరండాలోకి వచ్చి, సినిమాల్లోవిలన్‌పోజుపెట్టి, 'ఇక్కడికెందుకొచ్చావు?' అన్న మాటలు ఎలా మర్చిపోను? దుఃఖంపెల్లుబికే కంఠంతో, 'రవీ! నీకిదిన్యాయమా? నన్ను పతితను చెయ్యకు—నీ ప్రతిరూపం నాలో పెరుగుతోంది.—' అని విలపించాను.

"ఒకక్షణం నిర్ఘాంతపోయి నిల్చున్నావు-ఆమాటవిని. అంతటితో

పూర్తిగా మారిపోయావు, 'నేను పతితను చెయ్యడమేం? ఈ రెండునెలల్లో పతితవుగా ఎక్కడెక్కడ తిరుగుతున్నావో నీకేతెలియాలి. గుండెలు తీసిన బంటువి కాకపోతే ఎంత ధైర్యంగా వస్తావు?' అంటూ చక్కగా విలన్‌పాత్ర అభినయించి డైలాగ్ చెప్పావు. నిముసంలో నీ బాధ్యత తప్పించుకున్నావు. గుర్తుందా నీకు? నేను అప్పుడు ఒకక్షణం ఆగలేదు. ఒక్కమాటైనా అనలేదు.

"అనేందుకేముంది రవీ; స్త్రీకి కావలసింది మనసు. పురుషుడెప్పుడూ వాంఛించేది ఒకటే—శరీరం. ఈ విషవలయం సృష్ట్యాది నుంచీ సాగుతూనే ఉంది. ఈ వలయంలో ఎప్పటికీ స్త్రీయే చిక్కుపడి పోతుంది.

"అందుకే ఏమీఅనలేదు—నాముందు మరోదారి కూడా కనిపించలేదు. నీదారినించీ, నిందపాలు కాబోయే బ్రతుకునుంచీ, నిశ్శబ్దంగా తప్పుకోడానికే నిర్ణయించాను.

"రవీ: ఇప్పటికీ నీ మీద నాకు కోపంలేదు. ఇదంతా నా దురదృష్టమో, స్వయంకృతాపరాధమో అనుకుంటాను. నేనూ 'భారతనారి'నే కదా!

నిన్ను పెళ్ళిచేసుకుని, అందని లోకాలు అందుకుందామని ఆశలు పెంచుకున్నాను. మన ప్రేమ ఫలంగా ఈ లోకంలోకి తొంగిచూసే పసికందు చిలిపి చేతలు చూస్తూ, ఇద్దరం ఎంతో మురిసిపోతామని కలలు కన్నాను. బ్రతుకుబాటపై జంటగా పయనిస్తామని భావించాను. ఒంటిగానే బ్రతుకుదాటి వెళ్ళిపోతున్నాను.

"ఇంత అఘాయిత్యం చేయడమా అనుకోకు—గుట్టుగా సంసారం చేసుకుంటూ, నలుగురిలో పరువు ప్రతిష్ఠలతో బ్రతికే సామాన్యకుటుంబం నాది. అమ్మ వృద్ధురాలు. నన్నూ, అన్నయ్యనూ తన రెండు కళ్ళుగా పెంచుకుంది. మాపై ఎనలేని ఆశలు నింపుకుంది. ప్రాణంపోయినా సరే మానంతో బ్రతకాలనే పుణ్యజీవి నా అన్న. వాళ్ళిద్దరికీ నా చావు శోకం తెచ్చి పెట్టవచ్చు. కాని నా ఈ దశ నలుగురికి తెలిస్తే, వాళ్ళకి శోకంతో పాటు ఆజీవన కళంకంకూడా తెచ్చిన దాన్నవుతాను. అందుకే గుట్టు చప్పుడుగా నిర్గమిస్తున్నాను. నా తుది కోరిక కూడా అదే. నా విషయం ఎవరికీ తెలియనీయకు.

"చాలా సోది చెప్పాను రవీ: మరోరెండు చివరిమాటలు చెప్పి శాశ్వతంగా నీ జీవితరంగం నుంచి నిష్క్రమిస్తాను. నువ్వయినా హాయిగా సుఖించు — చచ్చే ముందు ఇంత ఉత్తర మెందుకనుకోకు; నేనూ మనిషినే. ఒకసారైనా ఈ అక్షరాలపై దృష్టి పడి 'అయ్యో! పాపం నా మనిషిలాగా బ్రతికింది' అనే సానుభూతి వాక్యం నీ నుంచి ఏదైనా వెలువడుతుందేమో ననే ఆశ—అంతే.

'అనురాగంతోనే సెలవుతీసుకుంటున్నాను. ఒకసారి చీదరించుకున్నాక నీ దగ్గరికి ఇక రాలేను. పుట్టేబిడ్డను లోకములో అవహేళన పాలుచేయ డానికి ఒప్పుకోలేను... ఇక ఉకటే గింటే, పరలోకంలోనే మళ్ళీ మన కలయిక. సెలవు.

నీ దానినిగానే వెళ్ళిపోతున్న

నీ 'ఒకనాటి ప్రణయిని'.

ఉత్తరం ముగింపుకు వస్తుంటే, కిశోర్ కళ్ళల్లో అక్షరాలు చెదిరిపోతున్నాయి.. ఎవరివీ అక్షరాలు? ఎవరు వ్రాసిందీ ఉత్తరం ..అయ్యో ఎక్కడా పేరులేదే — వణికి పోతున్న చేతుల్తో మళ్ళీ చూశాడు. ఎవరీ ప్రణయిని?—ఎవరీ ప్రణయిని? ఏవరుతల్లీ నువ్వు—ఎలా తెలుస్తుంది?- ఎవరీ చెల్లి?

అతని నోట మాటరాలేదు. పాపం, పెదవుల తడి ఆరిపోయింది. జాలిపడిన కళ్ళే ఆ పెదవులు తడుపుతున్నాయి. అక్షరాల్లోకి చూస్తూ, ఏదో జ్ఞాపకం వచ్చినట్లు అటకపైన కనిపిస్తున్న పాత పుస్తకాలవైపు పరిగెత్తాయి, అతని కళ్ళు. కాని కాళ్ళు పెల్లగిలడం లేదు. సంవత్సరం క్రింద హఠాత్తుగా చనిపోయిన తన ముద్దుచెల్లెలు మంజు గుర్తువస్తోంది, నిశ్చేతనుడై వెనక్కి వ్రాలిపోయాడు కిశోర్!

రెండు రోజులదాకా ఆ ఉత్తరం మళ్ళీ చూడ్డానికి సాహసించలేదు కిశోర్. ఆ రోజు సాయంత్రం ఆఫీసు నుంచి రాగానే సొరుగులోంచి కాగితం తీసి చూస్తూ కూర్చున్నాడు. మౌనంగా, ఒంటరిగా కూర్చున్న అతని మనస్సు గతంలోకి పరుగులు తీస్తోంది. ఎన్నెన్నో సంఘటనలు పరంపరలుగా స్మృతిపథంలో మెరుస్తున్నాయి. అది ఇన్‌లాండ్ ఉత్తరం దానికి మరో కాగితం పిన్‌చేసి ఉన్నట్లు గమనించాడు కిశోర్. ఇదేమిటి- అని ఆత్రంతోపరికించాడు. ఆనాటి దుఃఖాతిరేకంలో మరో కాగితంతో కలిసి ఉన్నట్టే తెలియలేదు, అతనికి.

ఈ కాగితంలో వ్రాత వేరుగా ఉందే ఇదెవరిది? ఏమీ సక్రమంగా లేదు. ఏదో అసందర్భంగా అడ్డగోలుగా గీకి పెట్టినట్లుంది ? చదవడానికి యత్నించాడు, కిశోర్! మధ్యమధ్య 'రవి, అని చాలసార్లు తెలుగులో, ఇంగ్లీషులో గీకిఉంది.

'పోయిందనుకున్నా మళ్ళీ వచ్చింది నీ ఉత్తరం, శభాస్—ఏ లోకంనుంచి వ్రాశావో మంజూ — మళ్ళీ వ్రాశావా ఇది? అడ్రసు వ్రాయడం ఈసారి మర్చిపోయావేం?—పిచ్చిదానివి'

'మంజూ! కాలేజీలో నీ కంటే నేను ఒకయేడు సీనియర్ కదూ! నేను డిగ్రీకోర్సు అయ్యాక ఉద్యోగంలో చేరిపోయాను కదా?

'ఆ రోజు — నువ్వు పరధ్యానంగా కాలేజీకి పోతున్నావు. నా సైకిల్ వేగంగా పార్కు దగ్గర మలుపు తిరిగింది. కొంచెంలో తప్పిపోయింది. నీ పుస్తకాలన్నీ పడిపోయినై. నేను తీసి ఇచ్చి 'సారీ' అంటూ సైకిలెక్కి పోయాను. మొదటిసారి అది — చాలా సార్లు మళ్ళీ మళ్ళీ అదే వేళకి కలుసుకున్నాం—ఎప్పుడూ ఇలాగే కలుసుకుందామేం—

'ఒకరోజు పార్కులో నీమీద రాసిన కవిత్వం చదివి వినిపించాను... నువ్వేమన్నావు? గుర్తుందా?... అబ్బో నువ్వు రవివే అనుకున్నాను... కవివి కూడాను' అని... అసలు నేను రవికాదు, కవీకాదు. హంతకుణ్ని... మంజూ ఆగంతుకుణ్ని.

'ఒకరోజు మీ అన్నయ్యకు పరిచయం చేశావుకదూ! నా ఫ్రెండ్ అనీ, చాలా మంచివాడు అనీ చెప్పావు'

కిశోర్ చదవడం ఆపాడు. తటుక్కున మెరిసింది ఆ సంఘటన అతని మనోఫలకంమీద. ఆరాత్రి ఇంటిదగ్గర చెల్లెలితో అన్నాడు తాను, "హద్దులు మీరేవరకు పోనీయకు మంజూ! అన్నీ తెలిసినదానివి. నీకు నేనేంచెప్పగలనమ్మా?" మరోసారి రవిని వివాహంచేసుకునే అభిప్రాయం చెల్లెలు సిగ్గిలుతూ తనతోచెప్పింది. తానన్నాడు, "నరేనమ్మా! కాని తొందరపడి నిర్ణయాలు తీసుకునేసంగతి కాదమ్మా ఇది. పెళ్ళంటే నూరేళ్ళపంట" ఇంకో సందర్భంలో, "మంజూ, చూడమ్మా! మీరిద్దరూ పార్కుల్లోనూ, ఇతరత్రానూ కలుసుకోవడం మంచిదికాదమ్మా! ముడిపడేదాకా నలుగురూ చూస్తే బాగుండదు మరి" అని హెచ్చరించాడు తాను. మంజూ అమాయకత్వం, ఉద్విగ్న స్వభావం తనకుబాగా తెలుసు. ఎంతమంచిపిల్ల! ఏమై

పోయింది? ఎందుకిలా ఐంది?...

తరువాత ఒకరోజు మ్యాట్నీకి వెళ్ళి చాలా ఆలస్యంగా వచ్చింది మంజూ. ఎంతో అలసిపోయి అదోలా వచ్చింది. అమ్మ చాలా ఆవేదనతో 'ఒంట్లో బాగాలేదామ్మా?' అంటూ కాఫీఇచ్చింది. 'రవి ఇంటికి వెళ్ళావుకమా!' అని తాను కోప్పడ్డాడు. రాత్రి భోజనం తరువాత అమ్మ తనను మందలిస్తూ, 'ఏమన్నావురా దాన్ని! ఏడ్చిఏడ్చి కళ్ళుఎర్రబడినై. దానికి ఒంట్లో బొత్తిగా బాగులేనట్లుంది' అన్నది. తనకెంతో కష్టమనిపించి, చెల్లెల్ని బుజ్జగించాడుమళ్ళీ. మంజూ నిశ్శబ్దంగా కన్నీళ్ళు తుడుచుకుంది అంతే. మళ్ళీ కిశోర్ తన చెల్లెలిముఖాన చిరునవ్వుచూసి ఎరుగడు.

మరో రెండు నెలల అనంతరం ఆఫీసు పనిమీద తాను ఒకరోజు హైదరాబాదు వెళ్ళి వచ్చాక, తెల్లవారుఝామునగానీ ఇల్లుచేరుకోలేదు ఆరాత్రే ఘోరంజరిగిపోయింది. అన్ననుకూడా పరాయివాడిగానే చూసి, రహస్యమైన వేదన ఏదో తనలోనే మ్రింగి, తనులేని సమయంలో శాశ్వతంగా దూరమైపోయింది. చివరి నిమిషంలో అమ్మకు మాత్రం హీన స్వరంతో, "అమ్మా! నేను పోతున్నాను ఎప్పుడైనా నీకు తగిన కూతుర్ని కాదని అనిపిస్తే నన్ను క్షమించమ్మా!... అన్నయ్య... అన్న కాదు — నన్ను తండ్రిగా పెంచి పెద్దచేసిన తండ్రి — కాళ్ళుమ్రొక్కి సెలవువేడానని చెప్పమ్మా. నా తప్పులన్నీ క్షమించమను —" అంటూ కళ్ళు మూసిందట.

ఈ జ్ఞాపకంతో పొంగివచ్చే దుఃఖతరంగాలు ఆపుకోలేక బిగ్గరగా ఏడ్చాడు కిశోర్... మళ్ళీ కొంత సేపటికి అతని మనస్సు అతీతంలో తేలియాడసాగింది.

ఆ తెల్లవారి—చెల్లెలి ప్రక్కనే ఉన్న తీవ్రమైన నిద్రమాత్రలు చూడగానే తమకి కథంతా అర్థమైంది. అమ్మా, తాను హడలిపోయారు ఆత్మహత్యా? ఎందుకు?

నేటి వరకూ అమ్మా తను అంత అల్లారుముద్దుగా పెంచుకున్న చెల్లెలు, ఆత్మహత్య చేసుకోవలసిన అగత్యం ఏమిటి? ఏమీ అర్థం అయింది కాదు. అది సమాధానం దొరకని ప్రశ్నగానే మిగిలిపోయింది. ఆ మనోవ్యథతోనే అమ్మ మూడునెలలు తిరక్కుండానేమృత్యువు పాలైంది.

హాయిగా ఎగురుతున్న పక్షిని మట్టుపెట్టి రెక్కలు విరిచిన ఆ కిరాతకుడెక్కడున్నాడో! కిశోర్ దుఃఖం తాత్కాలికంగా కోపంగా పరిణమించింది. కొన్ని నిమిషాలు నిశ్శబ్దంగా గడచాయి. మళ్ళీ అతడు తన ఎదుట ఉన్న కాగితం చదవడం మొదలుపెట్టాడు: అంతా పిచ్చి వ్రాతలా ఉంది.

"చాలా థ్యాంక్స్ మంజూ! ఈ ఉత్తరం మళ్ళీ నాకెలా అందింది" ఏలోకం నుంచి పోష్టుచేశావు? చంద్రలోకమా?—రవి....రవి.... "

"మంజూ! ఆనాడునీవు నాయింటికి వచ్చినపుడు 'లీల' ఉందికదూ అంటే ఆవిడ మా ఆఫీసరు ప్రైవేటు సెక్రటరీ. తరువాత ఆవిడకి ప్రమోషన్ వచ్చింది. మా ఆఫీసర్నీ వల్లోవేసుకుంది: నా ప్రణయంఏం లెక్క? నేను గట్టిగా ఒకనాడు నిలదీసి అడిగితే 'పో! ఫూల్ — మళ్ళీ ముఖం చూపించకు' అంది. నా సామిరంగ. భలేమాట.

"హత్యా? ఆత్మహత్యా? హంతకుడెవరు? రవి.·. రవి పరలోకం నోపోష్టు ఆఫీస్,... రిజిస్టర్డ్ పోష్టు" ఇత్యాది-ఇలాగే ఇంకేమేమిటో చిత్తుగా వ్రాసి ఉంది.

ఆ రాత ఏమిటో కిశోర్‌కి అర్థం కాలేదు. ఇది ఒకవేళ రవి వ్రాసి ఉంటే ఇదేం పద్ధతి?

అలసిపోయిన కిశోర్ అలానే కూర్చున్నాడుక్కుర్చీలో. ఈ నూతన అనుభవాలతో అతనిమనస్సు మొద్దుబారిపోయింది. రాధ వచ్చింది కూడా అతను గమనించలేదు. ఆమె వస్తూనే అంది,

"ఏమిటి కిశోర్? ఏదో దీర్ఘాలోచనలో పడ్డావు?"

కిశోర్ ఉలిక్కిపడ్డాడు. చిరునవ్వుతో ఆహ్వానించబోయాడు. కానీ దుఃఖం ఉబికి వస్తోంది. అతనింకేమీ మాట్లాడలేదు.

రాధ దృష్టి హఠాత్తుగా అతని ఒళ్ళో కాగితంమీద పడింది.

"అరె! ఈ ఉత్తరం నీ దగ్గిరికెలా వచ్చింది కిశోర్!" అంది ఆశ్చర్యంగా,

కొంచెం తేరుకున్న కిశోర్ అంతకంటే ఆశ్చర్యంతో అడిగాడు, "అంటే! ఈ ఉత్తరం నువ్విదివరకే చూశావా? నా దగ్గర?"

"కాదు మహాశయా! ఆ మధ్యఎప్పుడో—కొన్నినెలల క్రిందట పార్కుకు వెడితే అక్కడ ఒక బెంచిక్రింద పడిఉందీ కాగితం. కొంచెం చదివేసరికి విషయం ఏదో తీవ్రమైందే అనిపించింది. ఎవరో అభాగ్యురాలి ఆవేదన-అని సానుభూతి కలిగింది. ఎవరు మర్చిపోయారో పాపం అనిచూస్తే ఎక్కడా వ్రాసినవాళ్ళ ఎడ్రసులేదు. యేమైనా కానీ అని అంటించి మా తమ్ముడికిచ్చి పోస్టుచేయించాను ఇంతకీ ఇది నీ దగ్గరికెలా వచ్చింది..." ఇంతవరకూ మాట్లాడుతూపోతున్నరాధ అతని వాలకం గమనించనేలేదు. ఒక్కసారి మాట ఆపేసి ఆర్ద్రంగా "కిషోర్! యేమిటి, ఒంట్లో బాగలేదా? ఎందుకలా ఉన్నావు? యేమైందినీకు .."

పూసగుచ్చినట్లు కిశోర్ కథంతా చెపుతుంటే నిర్ఘాంతపోయి వింటూ కూర్చుంది అనూరాధ... ఆమె హృదయం సానుతాపంతో కల్లోలితమైపోయింది.

కన్నార్పక అతనికేసిచూస్తూ, ఆమె వింటోంది. అంతా చెప్పాక కిశోర్ అన్నాడు, "రాధా! నువ్వింత చనువుగా వస్తుండడం తగదు. ఒకళ్ళకుఒకళ్ళు బాధ్యత వహించేవరకూ ఎవరిహద్దుల్లో వాళ్ళుండటం చాలా అవసరం...రాధే!... స్త్రీచేసే పొరపాటల్లా ఒక్కటే. పురుషుణ్ని బేషరతుగా నమ్మివేయడమే..."

"బాగుంది కిశోర్...నేను అలాంటి పొరపాటుచేసినా నీలాంటి ఉదారాశయుని దగ్గర నాకేం భయం?...నవ్వుతూ అంది రాధ.

"అయ్యో! నువ్వు కాఫీకూడా తాగినట్లులేదే," అంటూ కిశోర్ వద్దంటున్నా వినకుండా ఐదు నిమిషాల్లో కాఫీచేసి తెచ్చింది. కాఫీ త్రాగుతుంటే మళ్ళీ చెప్పిందిరాధ, "విచారపడి చేసేదేముంది కిశోర్? ఊరికే మనస్సుపాడుచేసుకోవద్దు...పోనీ కాసేపు మా ఇంటికి వస్తే..."

× × ×

మర్నాడు సాయంత్రం పార్కులో అదే బల్లమీద ఎదురుచూస్తూ కూచుంది రాధ. కిశోర్ వచ్చాడు, "ఇంతసేపటికా వచ్చేది?..." అన్నదామె, అలిగిన ఎలుగుతో.

"వచ్చానుగా ... అయినా వస్తానని చెప్పలేదుగా!" అన్నాడు కిశోర్ కూర్చుంటూ.

"వస్తుంటావుగదా సామాన్యంగా!" అన్నది రాధ నవ్వుతూ "ఇంతకీ మళ్ళీ..."

"ఎందుకొచ్చానంటావ్... అంతేనా?... కిశోర్! ఒకమాట!"

కొంచెం ప్రక్కకి తిరిగింది రాధ సిగ్గుపడుతున్నట్లుగా, "రేపు ప్రొద్దున ఇంటిపద్ద ఉంటావా?..."

"అదేమిటి? ఎందుకు ఉండను? తెల్లవారగానే రెక్కలు కట్టుకుని ఎగిరిపోతాననుకున్నావా యేమిటి?" అన్నాడు కిశోర్ చిలిపిగా నవ్వుతూ.

"నేనూ...కాదు...రేపూ, మా నాన్నగారు, అన్నయ్య నీతో మాట్లాడాలని వస్తున్నారు కిశోర్!..."

కౌతుకంగా అన్నాడు కిశోర్, "అలాగా! నా కోసమా?... ఓహో! సరే ... జరగవలసిన విధానమేకదా?...గట్టిదానవే మొత్తానికి..."

"వాళ్ళేమన్నా అడిగితే ఏం చెపుతావు కిశోర్? ..."రాధ కుతూహలంగా అతని కళ్ళలోకి చూస్తూ అడిగింది.

ఆ అమాయకత్వానికి నవ్వుకుంటూ కిశోర్ అన్నాడు, "ఏమి చెప్పాలో నువ్వే చెప్పు రాధే!...ఇంతకీ వాళ్ళేమడుగుతారంటావు?"

"పిల్లనచ్చిందా? కట్నమెంత కావాలి?—వగైరా అడుగుతారుగా!"

"ఓహో! అయితే నేనేం చెప్పాలి?"

రాధ మాట్లాడలేదు. ఆవలవైపు చూస్తూ కూర్చుంది.

"సరే నేనే చెప్తాను. పిల్లను చూడదల్చుకోలేదు. నచ్చడం ప్రశ్నే లేదు. ఇకపోతే కట్నాలు, కానుకలు....అన్నింటి క్రిందా?...."

రాధ ఆత్రంగా అతని ముఖములోకిచూసింది 'ఆఎంత?' అన్నట్లు.

అతడు పూర్తి చేశాడు, "అన్నింటి క్రిందా ఒక్క రాధనిస్తే చాలు...," ఆమెముఖం ప్రపుల్లితమైంది. రెండు చేతుల్లో ముఖం దాచుకున్నదామె.

ఇంతలో, "ఎవరు మీరు? —ప్రేమికులా? జీవితాలు జాగ్రత్త" అనే స్వరం వెనుకనుంచి వినవచ్చింది. ఇద్దరూ ఉలిక్కిపడి వెనక్కి చూశారు. పెరిగిన గడ్డం, చెరగిన జుట్టు, పిచ్చిచూపులు—ఎవరో అతడు నీరసంగా నవ్వుతున్నాడు. రాధా కిశోరులు మొహమొహాలు చూస్తూ ఉండిపోయారు. ఆ ఆగంతకుడు అక్కడ యేదో వెతుకుతున్నట్లు కనబడ్డాడు.

"అట్లా చూస్తారేం? నేనూ మనిషినే — శిథిలమైన మనిషిని. మనస్సులేని మనిషిని చూశారా ఎప్పుడైనా?— నన్ను చూడండి!—" మళ్ళీ అతనికళ్ళు నేలమీద వెదకటంలో నిమగ్నమైనాయి. "భలే శిక్ష వేశావు మంజూ; ఎక్కడున్నావు నువ్వు?—"జుట్టు పీక్కుంటూ నవ్వుతున్నాడా వ్యక్తి. "అప్పుడొకసారి పోయింది. . . వ్రాస్తే దొరికింది... మళ్ళీ పోయింది. ఏదీ? మళ్ళీ వ్రాస్తావా నువ్వు. . . వ్రాయి. అడ్రసు వ్రాయక పోతే ఎలా? నేను వస్తానని భయమా? నేనిక్కడ ఉండలేను.... అక్కడికే వస్తా మంజూ!...యేదీ యేదీ? నా ఉత్తరం! . . ." అంటూ ఆకులు ప్రక్కకి నెడ్తున్నాడతను నేలమీద కూలబడి. "ఎవరో కాజేశారు నా సొమ్ము. . ."అని యేడవడం మొదలు పెట్టాడు.

వాళ్ళిద్దరికీ అంతా అర్థమైంది,

ఆనాడు ఆత్మార్పణ వచ్చి స్వార్థంముందు అంజలి ఘటించి వేడుకుంది. స్వార్థం ఆత్మార్పణను అవతలికి గెంటివేసింది. ఇప్పుడు స్వార్థమే ఆత్మార్పణ చెయ్యాలనుకుంటోంది. కాని ఎవరికి? కిశోర్ నిట్టూర్పు విడిచాడు. జ్ఞానోదయం కొంచెం ఆలస్యంగా జరిగింది, జీవితాలు వెనక్కు నడవవు. అగడ్తలున్నా ముందుకే ముందుకు ... ఒక దేనకక అక్కడే ధర్మం, వివేకం — కొందరి దృష్టిలో అదృష్టం అవసరపడతాయి.

"రవీ! ఇదిగో నీ ఉత్తరం " అంటూ అందించాడు కిశోర్ లేచి వెళ్ళి.



ఉత్తరం చూస్తూనే ఆ ఉన్మాదుని కళ్ళు ఆనందంతో మెరిశాయి. ఒక్క గంతువేసి చేతుల్లోంచి లాక్కున్నాడు. "నువ్వెవరు! చంద్రలోకం నుంచి వచ్చావా! మంజూ పంపింది. నాకు తెలుసులే " అంటూ కిలకిల నవ్వుతూ వెళ్ళిపోతున్నాడు. కొంతదూరం పోయి వెనుదిరిగి మళ్ళీ అన్నాడు, "ఆపిల్ల నా చెల్లి అన్యాయం చెయ్యకు, పెళ్ళి చేసుకుని సుఖంగా ఉండండి " ఆ కంఠం క్రమంగా దూరమైపోయింది. తర్వాత మళ్ళీ ఎన్నడూ వాళిద్దరికీ ఆ రూపం కనపడలేదు.

రెండు జతల సజల నేత్రాలు ఆవైపే చూస్తూ ఉండి పోయాయి. ఆపిచ్చివాని ఆశీస్సులో వాళ్ళిద్దరి అనుబంధం శాశ్వతమై పోయింది.

(స్వాతి మాసపత్రిక మే, 1972)

---

# హెల్ప్ వాంటెడ్!

ఓ ప్రభూ! లోకబాంధవా! శాంతిదాయకా!
నీ సాయం కావాలి మాకిప్పుడు —
మానవత్వపు విలువలు మట్టిలో కలిపి—నీవిచ్చిన జన్మకర్థం మరచి
మారణహోమం — దారుణఘోరం జరుగుతున్నది.
శాంతికాముకులం అంటారందరూ — మిగిలింది నామం
శాంతి శూన్యం — విశ్రాంతి అన్నదే అలభ్యం —
ఇదే సమయం నీశక్తి, మహాత్మ్యం చూపాలంటే
అసలు నువ్వు ఉన్నావో లేవో అనే అనుమానం ఒకపుడు.
దేశదేశాలు మనిషి మనిషి కొట్టుకుచస్తున్నాయి
దేముడొక్కడే అంటారు అందరూ — కానీ నీ నా బేధాలున్నట్లే
రాముడు — రహీము అంటూ మతకల్లోలం భస్మీపటలం
శాంతికి నీవే ఆరామం — నీ దగ్గరే కానీ ఇక్కడ దొరకదేమో!
ఆలస్యం అమృతం విషం అన్నది నీకు తెలుసుగా
ఆలస్యం ఎక్కువైతే ఎక్కువమందిని తెచ్చుకోవచ్చునన్న ఆశా?
అదే నీ కోర్కైతే మహాప్రళయం సృష్టించి ఈ సర్వస్వం
నీలో కలుపుకో — కానీ అక్కడ జనాభా పెరిగి నీకు పిచ్చెక్కి
నువ్వేలేవన్న కొందరి నమ్మకం — మా అందరిదీ అవుతుంది.
అలాగైనా మతంమాసి శాంతిసౌఖ్యాలు మనలోనే ఉన్నాయని
మనిషి నమ్మి సుఖజీవనయాత్ర సాగిస్తాడేమో
నువ్వున్నావనే నమ్మే అలవాటుపోలేదు నాకు
అందుకే అర్థిస్తూ ఆశిస్తూ ప్రార్థిస్తున్నాను స్వామీ!
నీ కరుణారసదృక్కులు ధరణిపై వెదజల్లి త్వరగా
శాంతి ప్రశాంతి కల్గించు — గజేంద్రుడిలా వేలవత్సరాలు
ఎదురుతెన్నులు చూడలేని దీనులం—
విన్నావా మా మొర — కనులువిప్పి — లక్ష్మీదేవి
శంఖచక్రగదాదులు లేకపోయినా — నువ్వు త్వరగా వస్తేచాలు
అంతా నీదయ — మా అదృష్టం — త్వరలో కలుద్దాం స్వామీ!

— వేణుగోపాల్ ఈశ్వర

*Kendall Park, NJ*

---

బుధవారం ప్రొద్దుట బంగార్రాజు కళ్లు తుడుచుకుంటూ పేపరు తెరవగానే మొదటి పేజీలో తాటికాయలంత అక్షరాలతో కనిపించింది :

'ఫైర్ ఇన్సూరెన్స్ కంపెనీకి అగ్ని ప్రమాదం.'

## VIDEOTECH INTERNATIONAL

**19 RUTGERS LANE**
**PARSIPPANY, NJ 07054**
**201-882-2829 FAX 201-575-4482**

*COMPUTERIZED*
*DIGITAL VIDEO CONVERSION*
*NTSC TO PAL, PAL TO NTSC*
*OR TO ANY INTERNATIONAL VIDEO FORMAT.*

*YOUR SOURCE TAPE*
*MAY BE IN ANY OF THE FOLLOWING FORMATS*
*VHS, SUPER-VHS,VIDEO 8, SUPER VHS-C.*

*COMMERCIAL DUPLICATION WILL BE UNDERTAKEN.*

*CALL FOR COMPETITIVE PRICES.*

## JYOTHI SILKS & JEWELS

**19 RUTGERS LANE**
**PARSIPPANY, NJ 07054**
**201-882-2829 FAX 201-575-4482**

*IMPORTERS AND DIRECT MARKETEERS OF*
*PURE KANCHIPURAM SILK SAREES,*
*FINE CREPE SILK SAREES &*
*JADES & RICE PEARLS*
*22K GOLD JEWELRY.*

**EVERY SAREE IS ONE OF ITS KIND.**

## ALSO

WE TAKE ORDERS FOR CUSTOM MADE
**22K GOLD JEWELRY**
PURE SILVER ARTICLES, SILVER IDOLS & COINS
AS PER THE MODELS AVAILABLE WITH US OR
AS PER YOUR MODELS.

**SPECIAL PRICES FOR**
RELIGIOUS ORGANIZATIONS AND MARRIAGE PURCHASE.


TELUGU FINE ARTS SOCIETY

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**
(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.
తెలుగు కళా సమితి

## MEMBERSHIP APPLICATION FORM

19____(New/Renewal)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) ________ Last ________ First

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) ________ Last ________ First

________ Maiden Name

CHILDREN/: DATE OF BIRTH ________ ________

________ ________

ADDRESS: ________ No. Street

________ City State/Zip Code

PHONE: ________ Home ________ Office

OCCUPATION: ________ Member's ________ Spouse's

I do not have any objection to publish my name/spouse's name/ children's names/chilrdren's ages/dates of birth/address/phone number/my occupation/spouse's occupation/ in TFAS annual directory. (PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE:____________ DATE:________

MEMBERSHIP: ( ) LIFE $150 ( ) FAMILY $25/YR
( ) SINGLE $20/YR ( ) STUDENT $15/YR

**Please make checks to TELUGU FINE ARTS SOCIETY and mail along with duly completed application form to:**
**TFAS, P.O. BOX 11104, NEW BRUNSWICK, NJ 08906.**

Children of the members automatically becomes members of the TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by THIRD CLASS BULK MAIL. The US Postal Authorities told us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs $0.98 per issue. **The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person.** When the magazine is returned to TFAS, it is charged $0.30 - $0.45 for each such returned issue. **Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES.** Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

**********************************************

**Change in Address:**
**Name:**____________
**Address:**____________

**City/State/Zip Code**____________

## PREMIUM AUTO INC.

865 Georges Road
North Brunswick, NJ 08902
Phone: (908) 220-0812

Special Sale

Oil Change: $9.99
Brakes: $59.95 for two
Drum or Disc Brakes

**Come in for Other Specials**

**M. Anjaneyulu (Mel)**
**Proprietor**



Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

## NEETHA CORALS

IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

* 4 Blocks from Sam & Raj
* 2 Miles from Hindu Temple via Northern Boulevard
* Open 7 days by appointment
* Mail Orders Welcomed

**(718) 779-2947**



తెలుగు వారికి ప్రత్యేకంగా
తెలుగులోనే సంప్రదింపులు

## TASNEEM, M.D.,

PEDIATRICS

Infants, Children and Adolescents

**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**



**IBMకంప్యూటర్లో అందమైన తెలుగులిపి సాఫ్ట్‌వేర్**

ఆరు సంవత్సరములు నిర్విరామంగా పరిశోధన సలిపి తెలుగులో, సర్వాంగసుందరంగా, మనోజ్ఞంగా, మనోహరంగా హైదరాబాదులోని విజన్ లాబ్స్ వారు ఈ సాఫ్ట్‌వేర్‌ను సృష్టించారు. అమెరికాతెలుగువారి అవసరాలను దృష్టిలో ఉంచుకొని, అందరికీ అందుబాటులో ఉండేవిధంగా దీన్ని రూపొందించారు. *English and Telugu scripts could be simultaneously composed. Other languages like Tamil, Malayalam, Bengali, Hindi, Marathi, Kannada, Gujarathi are also available. This gives a tremendous opportunity to teach Telugu to your offspring.*

*Two versions :*

**Vision Personal:** **$149**
**Vision Professional:** **$499**

శ్రీ కిడాంబి రఘునాథ్, *1* ఉడ్ లేక్ డ్రైవ్, పిస్కాటవే, న్యూ జెర్సీ, *08854* లేక
Phone: (908) 463-0876, Fax: (908) 463-1221

విజన్ లాబ్స్, *2* ఫ్లోర్, *4* మోతీలాల్ నెహ్రూ నగర్, బేగంపేట్ మైన్ రోడ్, హైదరాబాదు – *500 016*
Phone: (842) 848084, Fax: (842) 845228
Attn: Vision Labs.

YOUTH FORUM K.V.RAO

## ANSWERS TO TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

1. The ancient Babylonians devised the world's first calendar.
2. Amongst the yester years, the Mayan calendar was perhaps the most sophisticated.
3. The Chinese calendar divides the years into groups of 12 and each year is named after an animal rat, ox, tiger, hare, dragon, snake, horse, sheep, monkey, rooster, dog and pig.
4. The Jewish calendar has 12 months in some years and 13 months in others. Thus the Jewish year has either 353 days or 385 days in a year.
5. The Islamic calendar keeps time with the moon. Each year is 354 or 355 days long. The holidays move backwards through the seasons and each year, a holiday falls 11 days earlier. After 33 years, a cycle is completed.
6. The Hindu calendar was based on a 5 year cycle, where the first 4 years comprised of 360 days of 12 months each, and the fifth year completed the cycle with additional days which made up the solar time. The festivals are determined by the phases of the moon.
7. The Hindu calendar comprised of 12 months, namely : Kartika, Agrahay, Pausha, Magha, Phalguna, Chitra, Vaisakha, Jyestha, Asadha, Sravana, Bhadra and Asvini.
8. The calendar we use today, counts the years after the birth of Jesus Christ. A.D. stand for Anno Domini, which means 'in the year of the Lord. B.C. stands for Before Christ.
9. The earliest Roman calendar consisted of 10 lunar months of 29-30 days, beginning the year with March and ending with December. The left over two lunations were simply ignored. The months were : Maritus, Aprilis, Maius, Lunius, Quinalis, Sextilis, September, October, November and December. Interestingly, the names of the last 4 months show a closeness to the Sanskrit words Sapta, Ashta, Nava, Dasa, meaning seven, eight, nine, and ten respectively.
10. The above mistake was corrected in the new Roman Republican calendar with 2 additional months, namely januarius and Februarius, added on as 11th and 12th month respectively in the year B C 650.
11. The 24 hour day came from the Egyptians and the 7 day week came from the Hebrews.
12. The Roman Republican calendar had only 355 days in its 12 months. As years rolled by the difference between the actual year (365) days and this calendar became more and more. The seasons were no longer in proper relationship with the calendar months and by B C 46 the calendar equinox and astronomical equinox were separated by 3 months and hence the name "year of confusion".
13. Julius Caesar, under the guidance of Greek astronomer Sosigenes, reformed the calendar in B C 46, by adding 90 days (3 months) to make that year 445 days. By this, the civil and astronomical calendars were in line.
14. The lunar calendar was abolished by Julius Caesar and he fixed the year as 365 and 1/4 days based on solar cycle.. However he disregarded the 1/4 day and declared the year as 365 days for 3 years followed by 366 days in 4th year.
15. Biisextile year or leap year with 29 days in February was conceived and started by Julius Caesar as above.
16. The new calendar, also called Julian calendar was first adopted by Romans in B.C.45 and the year was to begin with January 1st, instead of March.
17. In B.C.44, the month of Quintalis was renamed as July in honor of Julius Caesar (month of birth) and in B.C.7, Augustus Caesar changed the name of sextilis to August in his honor.
18. The Julian calendar assumed the length of the year to be equal to 365.25 days, whereas the actual time taken by the Sun for its apparent one round through the Zodiac is 365.2422 days. Thus the calendar year was in excess of the correct length of year by .0078 days; and this amounts to one day 128.2051 years and the error became conspicuous as centuries rolled by and a further reform was needed. Pope Gregory XIII finally revised the Julian calendar with the help of Neopolitan astronomer Aloysius Lilius, Jesuit and Christopher Clavius. The error has accumulated to 10 days and Gregory directed that Thursday, October 4th is to be followed by Friday, October 15th in the year 1582. All Catholic countries accepted this change in course of time.
19. Gregorian calendar was accepted by Britain in 1752 (by that time the error has gone upto 11 days) by decreeing that Wednesday 2nd September will be followed by Thursday 14th September.. In the same year it was accepted to commence January 1st as the first day of a calendar year, instead of the customary march 25th. Russia adopted the Gregorian calendar in 1917, while Turkey did so in 1927.
20. As per the Gregorian calendar, the average length of the year is 365.2425 days (Gregory ordered that no century year will be a leap year, unless it is exactly divided by 400), but the actual year is 364.2422 days. This residuary excess comes to .0003, which means the excess becomes 3 days in 10,000 year or 1 day every 3333 years. Thus , taking 1752, the year when Britain and most accepted the Gregorian calendar, the first excess day comes in year 5084, next one , in year 8416, next in 11,748 and so on. To avoid this, a proposal is to make years 4000, 8000 and so on, as non leap years. By this, if we remove one day in year 4000, we will be actually removing the 'excess' day much before it is going to happen in year 5084 ! The Bhamidipati Rule says that taking away the 'excess' day in the year it is going to happen, i.e., in the years 5084, 8416 and so on , is better, as these years, i.e., 5084, 8416 etc. are leap years themselves and can be made as non-leap years. This way there will be no early removal of the excess day.

The author acknowledges Mr. Bhamidipati and his book, Day-to-Day Calendar From 45 B.C. to 5555 A. D. Copies can be obtained from Bhamidipati, Radhakrishna, 13 Sarojini Street, T. Nagar, Madras 600 017.

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07507

**Phone: (201) 423-4444**
**Fax: (201) 423-4459**

AUTHORIZED AGENT FOR AIR INDIA
DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY & COURTEOUS SERVICE

FULLY COMPUTERIZED

WE SPEAK TELUGU, HINDI, KANNADA & URDU

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
**Satyam Srikonda CTC**
**Shanthi Srikonda CTC**

Hours
Mon, Thurs, Fridays: 10 am - 7 pm
Tue, Wednesdays: 10 am - 6 pm
Saturday: 10 am - 2 pm

PLEASE CALL (201) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS
**Travel Agency**
Representative

Member
ASTA
American Society of Travel Agents